*Issued on 7-11-60*

Volume IV

No. 3

9th March, 1960
(Wednesday)
19th Phalguna 1881 S.E.

# Andhra Pradesh Legislative Assembly Debates

## OFFICIAL REPORT

### Part II — Proceedings other than Questions and Answers

CONTENTS

| | Pages |
|---|---|
| Calling attention to matters of urgent public importance re: Repairs to Sankili Bridge | 210-213 |
| Constitution of the Committee on Public Accounts ... | 213 |
| Constitution of the Committee on Estimates ... | 213-214 |
| Constitution of the Committee of Privileges | 214 |
| Budget for the year 1960-61—Voting of Demands for grants | |
| Demand No. XXXV — Local Administration —Rs. 50,33,400 | |
| Demand No XXXVI — Community Development Projects, National Extension Service and Local Development Works —Rs. 4,49,96,000 | |
| —Discussion not concluded ... | 214-282 |

NOTE: * at the commencement of the speech denotes confirmation not received in time from the Member.

Printed by Ajanta Printers, Secunderabad
for the Director, Government Printing Press, Hyderabad-A. P.

# THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

*[Part II–Proceedings other than Questions and Answers]*

OFFICIAL REPORT

---

*Fiftieth day of the Ninth Session of the Andhra Pradesh Legislative Assembly*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Wednesday, the 9th March, 1960*

The House met at Half Past Eight of the Clock

*[ Mr. Speaker in the Chair ]*

### QUESTIONS AND ANSWERS

( SEE PART I )

### CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

*re : Repairs to Sankili Bridge*

*Mr. Speaker* : Now, there is a motion given notice of by Sri P. N. Appa Rao calling the attention of the hon. Minister for Public Works.

*శ్రీ పి నరసింహప్పారావు (పాలకొండ): అధ్యక్షా, ఒక సంవత్సరం 8 మాసాల క్రింద 7 లక్షలు ఖర్చుపెట్టి కట్టిన సంకిలి బ్రిడ్జి కొట్టుకుపోయింది. ఆ ప్రాంతంలోని 3 లక్షల ప్రజకు ఇబ్బందిగా ఉన్నరు. అక్కడ second river కూడ form అయినది అసలు యిది ఇంజనీరింగ్ పొరపాటు 7 లక్షల రూపాయలు ఏటిలో కొట్టుకుపోయినవి. ఈ పొరపాటు ఎవరిది అని అడిగితే ఇంత వరకు జవాబు చెప్పలేదు. చీఫ్ మినిష్టరుగారు. మేము, ఆ బ్రిడ్జి కట్టిన తరువాత వెళ్ళి చూచాము. దానిమీద వెళ్ళాము కూడ. మేము వెళ్ళిన 8 వ రోజుననే కొట్టుకుపోయింది. రెండవ river form అయినది. అది దాటి వెళ్ళుటకు వీలు లేక చుట్టూతిరిగి 25 మైళ్ళ దూరములో వెళ్ళుచున్నారు 3 లక్షల మంది ఎంతో ఇబ్బందిపడుతున్నారు. ఆ నది గట్టుకు చిన్న కంతపడింది. దానికి రు 1800 లు ఎస్టిమేట్ చేశారు ఇంతవరకు ఆ పని ఏమీ చేయలేదు. క్రిందటి తడవ చెబితే 35 వేలు ఖర్చుపెట్టారు. కాని ఇంతవరకు ఆ గట్టు కట్టలేదు. ఆ కంతనుంచి అలాగే నీరు పారుతోంది అంత బ్రహ్మాండమైన నదిలో బ్రిడ్జికి

8 అడుగుల లోతే పెట్టినారు. ఇంజనీర్లు చేసిన పొరపాటు కప్పుకొనుటకు పాత బ్రిడ్జినే రిపేర్ చేయమని వారు అంటున్నారు. వాచ్ ఖరీదు రు 50 లు అయితే రు 75 లు పెట్టి రిపేర్ చేయమని అంటున్నారు. కాని రు 50 లు యిచ్చి మరియొక వాచ్ కొనుక్కొనవచ్చును కదా! ఇంకొక స్కీము ఉన్నది. 50 లక్షల రూపాయలతో నందివాడ స్కీము ఉన్నది అక్కడికి 5 మైళ్ళ దూరములో ఉన్నది ఇక్కడ మానివేసి అక్కడనే regulator bridge కట్టండి. ఇంకా 50 వేల ఎకరాల నీరు యివ్వవచ్చు. లేక ఇక్కడ high level bridge కట్టేటట్లయితే బాగా లోతుగా పెట్టి కట్టండి. లేకపోతే ఆ బ్రిడ్జి వద్దు, దారి ఇస్తే ఈదుకొనైనా పోతాము అంటున్నారు. ఒరిస్సా బార్డరులో ఉన్నాము. ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఆ బ్రిడ్జి కట్టిన 1 సంవత్సరం 8 మాసాలకే కొట్టుకు పోయినది. దిక్కూ మొక్కూ లేదు. Second river form అయినది కనుక మంత్రిగారు ఒకసారి అక్కడికి వచ్చి పరిస్థితి చూసేవరకు ఏదీ చేయవద్దని, మంత్రిగారు వచ్చి చూడవలెనని కోరుతున్నాను

*నీటిపారుదల విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి. (శ్రీ ఎ సత్యనారాయణరాజు): అధ్యక్షా, గౌరవసభ్యులు జి. లచ్చన్నగారు సంకిలి వంతెనకు వాటిల్లిన నష్టము విషయమై నోటీసు ఇచ్చి వాయిదా తీర్మానము సందర్భముగా, పూర్వపు Communications శాఖ మంత్రిగారు 13-12-1958 తేదీన సభలోచేసిన తీర్మానమును పురస్కరించుకొని శ్రీకాకుళం జిల్లాలో దెబ్బతిన్న సంకెలి వంతెనకు మరమ్మతుచేసి దానిని తిరిగి ఉపయోగంలోకి తెచ్చే సమస్యను పరిశీలించేందుకై ఒక Chief Engineers సంఘాన్ని ప్రభుత్వము నియమించారు. ఆ సంఘము ఇతర విషయాలతోపాటు బాగా దెబ్బతిన్న కైజాన్లను తొలగించి, దెబ్బతిన్న భాగానికి రక్షణచర్యగా ఏప్రెన్లను, షీట్ పైల్స్‌ను ఏర్పాటు చేయాలని సూచించింది. మున్ముందు అలాంటి వరదలవల్ల అది దెబ్బతినకుండా జాగ్రత్త పడేందుకై కొన్ని రక్షణ చర్యలను సూచించింది. ఆ సూచనలను అమలుచేసేందుకై అయ్యే ఖర్చుల అంచనా తయారుచేయబడుతుంది, పని మొత్తానికి సంబంధించిన సమగ్ర అంచనా రహదార్ల Chief Engineer నుంచి రావలసియున్నది. ప్రస్తుత season ను బాగా ఉపయోగించుకొని, ఛీఫ్ ఇంజనీర్ల సంఘము నివేదికలోని సూచనలప్రకారం పునరుద్ధరణ పనిని ప్రారంభించవలసిందిగా రహదార్ల ఛీఫ్ ఇంజనీరు దానికి సంబంధించిన సూపరింటెండింగు ఇంజనీరుకు ఆదేశించారు. పని మొత్తానికి సంబంధించిన సవరించబడిన అంచనాలను సమర్పించే లోగానే ఛీఫ్ ఇంజనీర్ తీసుకొన్న చర్యను ప్రభుత్వము ఆమోదించింది. ప్రస్తుతము ఈ క్రింది ముఖ్యమైనపనులు సాగుతున్నవి.

(1) 9 నుంచి 15 వరకు బాగా దెబ్బతిన్న యూనిట్లను తొలగించడము.

(2) కొంతభాగము మాత్రమే దెబ్బతిన్న క్రైజాన్లను లేవనెత్తడము.

(3) రక్షణచర్యగా ఏప్రెన్లను అమర్చడము

సంకిలి వంతెన ప్రదేశమువద్ద నాగావళి నదికి కొత్తపాయ ఏర్పడటం సంబంధించి, అట్టిపాయ ఏది ఏర్పాటుకాలేదని తెలియవస్తున్నది 1958 అక్టోబరులో వచ్చిన ఉధృతమైన వరదల సమయములో సంకిలి వంతెనకు రెండు ఫర్లాంగులు ఎగువ నాగావళినదికి గురిఅయిన ఇతర గండ్లుమాదిరే బొద్దవలస వరదకట్టకు గండి పడినది. ఆ ప్రదేశములోని వరదనీరు బొద్దవలసనుంచి ఆరు అడుగులకు పైగా ప్రవహించి గట్టును కొట్టివేసింది. అందుకు గండ్లుగడి గట్టు వెనుక 300 అడుగులు దిగువఉన్న పల్లపు మార్గానికి మరలింది. 1959 లోనె గండి పూడ్చడానికి అన్నివిధాల ప్రయత్నం చేయబడింది. కాని దురదృష్ట వశాత్తు, కూలీలు తగినంతగా లభించకపోవడంవల్ల, కావలసిన మట్టి అక్కడ దొరకకపోవడంవల్ల. ఆఖరు వర్షాలు తీవ్రంగా ఉండడంవల్ల గండిని పూర్తిగా మూసివేయడం సాధ్యంకాలేదు. ఆ గండిని పూడ్చివెయుపని మరల వరదల season అయిపోయినతరువాత ప్రారంభించబడింది పని చురుకుగా సాగుతున్న దని తెలుస్తున్నది గండి సక్రమంగా పూడ్చబడుతున్నది 1955లో వచ్చిన విపరీత మైన వరదలవల్ల కొన్ని ఎకరాల భూమిమాత్రము జలమయమైంది. 340 ఎక రాలు ఆయకట్టులో సుమారు 100 ఎకరాలు భూమి మేటవేసినమాట వాస్త వమే. సంకిలి వంతెనవద్ద ఉన్న పడవ మార్గముద్వారా గత నవంబరులో నాలుగైదు వందలమంది ప్రజలు నదిదాటినట్లు తెలుస్తున్నది. నాగావళినది కుడి అంచుకు బొద్దవలస వరదగట్టు అంచుకుమధ్య సంకిలి వంతెనకు రెండు ఫర్లాం గులు దిగువఉన్న బొద్దవలస గ్రామంలో 1958 అక్టోబరులో ఉధృతంగా వచ్చిన వరదలవల్ల సుమారు 62 ఇళ్ళు కూలిపోయినాయి. గ్రామవాసులకు సంకిలి గ్రామ సమీపమున ఎత్తుస్థలాలలో పునరావాసము కల్పించే ప్రతిపాద నను రివిన్యూశాఖవారు పరిశీలనకు తీసుకొన్నారు. ఆ పరిశీలన జరుగుతున్నది, సంకిలి వంతెనకు ప్రక్కన నాగావళినదికి కొత్తపాయ ఏర్పడడంవల్ల విపరీత పరిస్థితి ఏర్పడిందని అనడంగాని, 300 ఎకరాలు సారవంతమైన భూమిగాని బొద్దవలస గ్రామముగాని కొట్టుకొని పోయినట్లు అనడంగాని, ఆ ప్రాంతములో మామూలు రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని అనడంగాని సరియైన విషయంకాదు.

**మిస్టర్ స్పీకర్ :** తరువాత చూస్తారుకదా.

శ్రీ పి. నరసింహారావు: చూస్తామంటే చాలును. కాని వారు ఆ మాట చెప్పలేదు.

శ్రీ ఎ. సత్యనారాయణరాజు: చూడడానికి ఎట్టి అభ్యంతరంలేదు. ఎంత త్వరలో చూడడానికి సాధ్యమౌతుందో అంతత్వరలో చూడడానికి ప్రయత్నం చేస్తాను.

## CONSTITUTION OF THE COMMITTEE ON PUBLIC ACCOUNTS

**The Chief Minister (Sri D. Sanjivayya)*: Sir, I beg to move:

"That the members of this House do proceed to elect in the manner required by sub-rule (2) of rule 165 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, eighteen members from among their number to be members of the Committee on Public Accounts for the financial year 1960-61."

*Mr. Speaker*: Motion moved.

సుందరయ్యగారు 17 తారీఖు వరకు రాలేమని అన్నారు. అందుకని 19 తారీఖున అందరు కలసి nominations చేసుకోడానికి దీనిని 19 తేదీ 3 గంటలకు వాయిదా వేస్తున్నాను.

**Sri D. Sanjivayya*: Sir, I beg to move:

"That this House recommends to the Andhra Pradesh Legislative Council that they do agree to nominate six members from Legislative Council to be on the Committee on Public Accounts, of this House for the financial year 1960-61."

*Mr. Speaker*: Motion moved.

దీనినికూడా 19 వ తేదీ 3 గంటలకు వాయిదా వేస్తున్నాను. అప్పుడు మూడుపార్టీలు కలసి ఏకగ్రీవంగా nominations చేయండి.

## CONSTITUTION OF THE COMMITTEE ON ESTIMATES

**Sri D. Sanjivayya*: Sir I beg to move:

"That the members of this House do proceed to elect in the manner required by sub-rule (1) of rule 185 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, eighteen

members from among their number to be members of the Committee on Estimates for the financial year 1960-61."

*Mr. Speaker* : Motion moved.

*Sri D. Sanjivayya* : Sir, I beg to move :

"That this House recommends to the Andhra Pradesh Legislative Council that they do agree to nominate six members from Legislative Council to be on the Committee on Estimates, of this House for the financial year 1960-61."

*Mr. Speaker* : Motion moved.

దీనిని కూడా 19 తేదీ 3 గంటలకు వాయిదా వేస్తున్నాను

## CONSTITUTION OF THE COMMITTEE OF PRIVILEGES

*Sri D. Sanjivayya* : Sir, I beg to move :

"That the members of this House do proceed to elect in the manner required by sub-rule (1) of rule 172 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, fifteen members from among their number to be members of the Committee of Privileges for the financial year 1960-61."

*Mr. Speaker* : Motion moved.

దీనిని కూడా 19 తారీఖున 3 గంటలకు వాయిదా వేస్తున్నాను. అప్పుడు అందరు కలిసి nominate చేతురుగాని. Now let us take up the discussion on Demands

## BUDGET FOR 1960—61—VOTING OF DEMANDS FOR GRANTS

### *DEMAND No. XXXV—Local Administration - Rs. 50,33,400*

### *DEMAND No. XXXVI—Community Development Projects - National Extension Service and Local Development Works - Rs. 4,49,96,000.*

*శ్రీ బి. రామారెడ్డి (మైదుకూరు): అధ్యక్షమహాశయా, ప్రణాళికశాఖా మాత్యులు ప్రవేశపెట్టిన రు. 4,49,96,000 డిమాండు, అందుకు సంబంధించిన దానిని మనస్ఫూర్తిగా ఆమోదిస్తూ, ఈ విషయములో కొన్ని సూచనలు చేయ

దలచుకున్నాను. ప్రజాస్వామ్యం అభివృద్ధి కావాలంటే ప్రజల అభీష్టాలు కనుగొన్నటువంటి ప్రజానాయకులతో ఏర్పాటుచేయబడిన వ్యవస్థ ఒకటి ఉంటేనే గాని అది జరగదనే విషయం వారు చెప్పినారు. అది నూటికి నూరు పాళ్ళు సమంజసంగా ఉన్నది వారు మనముందు ఉంచినటువంటి రిపోర్టు ఆ వ్యవహారమంతా చూస్తే అది పూర్తి ఆశయపూరితంగా ఉన్నదని తెలుస్తుంది కాని ఆదర్శాలు ఆశయాలు దండిగా ఉన్నంతమాత్రంచేత కార్యం నెరవేరదు. ఆ ఆశయాలు ఆచరణలో ఎంతవరకు ఫలీకృతం అయినాయి అనే విషయం మనం ఆలోచించవలెను మన ప్రజాస్వామ్య వ్యవస్థలో, ఏ విషయంలో కూడా, అధికారాలలో centralisation లేకుండా decentralisation, వికేంద్రీకరణ, చేయడం మంచిదనే ఉద్దేశంచేత మేము ఈ పంచాయితీ సమితులను, జిల్లా పరిషత్తులను ఏర్పాటుచేసి వాటికి అమితమైన అధికారాలు ఇచ్చామని వారు చెప్పారు. కాని ప్రజాస్వామ్యం అనే పదాన్ని నిక్కచ్చిగా దృష్టిలో పెట్టుకొని ఈ జిల్లా పరిషత్తులలోను, పంచాయితీ సమితులలోను ప్రజా నాయకులకు గాని, ప్రజా ప్రతినిధులకు గాని ఇచ్చినటువంటి అధికారాలు ప్రజాస్వామ్యాన్ని ప్రతిబింబింపజేస్తున్నాయా అని మనం ఆలోచించినట్లయితే, అందులో కొన్నిలోపాలు ఉన్నాయనే విషయం వారికి మనవిచేస్తున్నాను.

జిల్లా పరిషత్తులలో అధ్యక్షుడు ఎన్నుకొనబడతాడు. కాని, Standing Committees కు వచ్చేసరికి - అసలు Standing Committes లో అన్ని కార్యాలకు సంబంధించిన విషయాలను విచక్షణాజ్ఞానముతో పరిశీలించి నిర్దుష్టమైన ప్రతిపాదనలు చేయబడతాయి - అటువంటి ప్రధానమైనవాటికి మాత్రం జిల్లా కలెక్టరును అధ్యక్షుడుగా చేసేశారు ప్రజలచే ప్రజా ప్రతినిధిగా ఎన్నుకొనబడే జిల్లా పరిషత్తు అధ్యక్షునికి మాత్రం అందులో అధ్యక్షుడుగా వుండే యోగ్యత లేకపోవడంవలన అతను జిల్లా పరిషత్తుకు ఒక నామ మాత్రపు అధ్యక్షుడుగా మాత్రమే వుంటాడు ఎందుకంటే - అదే చట్టములో Standing Committees చేసే తీర్మానాలు పరిషత్తు ముందు information కొరకు మాత్రమే పెట్టమని వున్నది కాని వాటిలో ఏ విధమైన మార్పులుచేయడానికి General Body కి అధికారం యివ్వలేదు. అందువలన, మరి, Standing Committees కు అధ్యక్షుడుగా జిల్లా కలెక్టరు వుండగా జిల్లా పరిషత్తు అధ్యక్షులు చేయవలసిన పని ఏమిటో నాకు అర్థంకావడంలేదు. అందువలన యిది ప్రజాస్వామ్య మన్నింపించుకుంటుందా అని నా సందేహం. కాబట్టి, Standing Committees చేసే తీర్మానాలను పంచాయితీ సమితి, జిల్లా పరిషత్తుల ముందుపెట్టి, వారు మరల సమీక్షించి, అవసరమైన మార్పులు చేయు అధికారం వీటివెంట వుండవలయునని, అందుకుగాను నిర్దుష్టముగా, రూల్సును మార్చవలసిందిగా నేను సూచిస్తున్నాను.

గ్రామ, జిల్లా స్థాయిలలో నాయకత్వమును పెంపొందించేందుకు గ్రామ నాయక శిక్షణ శిబిరములు స్థాపన చేశాము అన్నారు. వీటి గురించి నేను పదే పదే చెబుతున్నాను. ఈ గ్రామనాయక శిక్షణ శిబిరాల కుద్దేశించిన డబ్బు అంతా వృథా అని నా వుద్దేశం. రైతులకు వ్యవసాయపు పనులు వుండే సమయములో వీటిని ఏర్పాటు చేస్తారు అప్పుడు బి డి. ఓ. గారు అయ్యా మాకు యింత మంది కావాలి అనడం, కాని ఎవరు దొరకకపోవడం, తరువాత దారినపోయే దానయ్యలందరిని పిలుచుకొచ్చి కూర్చోబెట్టి పదురోజులపాటు వారిపని జరుపుకొని పంపిస్తూ వుంటారు దీనివలన ఎంతమంది గ్రామనాయకులు తయారవుతారు ? ఊరికే, యిన్ని శిక్షణశిబిరముల నేర్పాటు చేశాము అని లెక్కలు వేసుకొనడానికే యిది వుపయోగపడుతున్నది తప్ప మరేమీ కాదు. నిజమైన గ్రామ నాయకులను తయారుచేయవలయునన్న, గ్రామగ్రామములలో వ్యక్తిత్వము గల, బుద్ధిమంతులయిన యువకులను తీసుకుని, వారికి సరియైన శిక్షణ యిచ్చి శిబిరములు ఏర్పాటుచేసిన బాగుంటుంది. ఆ విధంగా గాకుండా యిన్ని గ్రామ నాయక శిక్షణశిబిరముల నేర్పాటు చేశాము, యింతమందికి శిక్షణ యిచ్చాము అని తృప్తిపడడమువలన లాభము లేదని మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

ప్రజాస్వామ్యము నిజముగా వర్ధిల్లవలయునన్న నేను ఒక సూచన చేయుచున్నాను. ప్రజాస్వామ్య సూత్రబద్ధముగ, రాటుదేరిన గ్రామనాయకులు ప్రజాప్రతినిధులుగ రావలయునన్న 'రహస్యబాలెట్'పద్ధతి అమలునందున్నపుడే ప్రజలు తమకు యిష్టమైనవారిని ఎన్నుకొనడానికి అవకాశం కలుగుతుంది లేక చేతులు ఎత్తడం, నోటితో చెప్పడం పద్ధతి వున్నంతవరకు బలవంతులు-యింకా చెప్పవలయునన్న-దుండగీడులు, ధనికులు రావడానికి అవకాశం కలుగుతుంది గాని నిజమైన, ప్రజావుద్దేశమును ప్రతిబింబించే ప్రతినిధులు రాలేరని మంత్రి గారికి మనస్ఫూర్తిగా మనవి చేస్తున్నాను. అందువలన 'రహస్యబాలెట్ పద్ధతి'ని అమలు జరుపుటకు ప్రయత్నించవలసిందిగా మంత్రిగారికి మనవి చేస్తున్నాను

ఇక, పంచాయితీసమితులు, జిల్లాపరిషత్తులకు యిచ్చిన అధికారముల విషయ మున్నది. ఎరువుల పంపకం అన్నారు. ఎరువుల పంపకం పంచాయితీ సమితులకు యిచ్చినారో, జిల్లా పరిషత్తులకు యిచ్చినారో, అగ్రికల్చర్ డిపార్టుమెంటుకు యిచ్చారో, కో-ఆపరేటివ్ సొసైటీలకు యిచ్చినారో నిర్దుష్టముగా చెప్పలేదు. ఏ ఒక్కరికో యీ అధికారము నొసగి ఎరువుల పంపకముచేసిన, అవి సక్రమముగా పంపకము కావడానికి అవకాశముంటుంది. యీ విధముగా అందరికీ అధికారము వున్నట్లయితే మొత్తం రసాభాసం అవుతుందని మనవి చేస్తున్నాను. వాటికి సంబంధించిన ఉత్తర్వులు నిర్దుష్టంగా వెంటనే పంపించవలసిందిగా కోరుతున్నాను.

చిన్న నీటిపనరుల (మైనర్ ఇర్రిగేషన్ ప్రాజెక్టులు) నిర్మాణము కూడ వారికి అప్పగించాము అన్నారు. దీనితోబాటు, ఆయా చిన్న నీటివనరుల నిర్మాణమునకు సంబంధించిన ఎస్టిమేట్లు మొదలగునవి వేయుటకు, సకాలములో పనులు పూర్తి చేయుటకు గాని సరియైన సిబ్బంది నియామకముకూడ ఎంతయో అవసరమై యున్నది. లేకపోయినచో సకాలములో వారు తమ బాధ్యతలను పూర్తి చెయలేక రెంటికి చెడిన రేవడివలె తయారయే ప్రమాద మున్నది. కనుక పనులు కుంటుపడకుండుటకుగాను సరియైన సిబ్బందిని వెంటనే ఏర్పాటు చేయవలసిందిగా మరొకసారి కోరుతున్నాను.

ఇక ప్రాథమికవిద్య విషయ మున్నది. ప్రాథమికవిద్య నొసగి భావి భారత పౌరులను తయారుచేస్తా మంటున్నారు అయితే. ప్రాథమిక విద్యను గరపే ఉపాధ్యాయులకు సరియైన ఉపదేశశక్తి ఉన్నదా అనే సందేహమును ఇదివరకునుండి చెబుతున్నాము. తెలుగు బాగా వచ్చిన, చక్కని యోగ్యత కలిగిన ఉపాధ్యాయులకు ముందు చక్కని శిక్షణ నొసగి, వారికి తెలుగులో బోధనాసామర్థ్యమును ఇవ్వవలసియున్నది. ఓనమాలు, ద్రుత మంటేను, కః అంటేను తెలియనివారిని తీసుకువచ్చి అయిదు సంవత్సరములు బాలబాలికల యొక్క దివ్యమైన కాలమునువృథా చేయవద్దని, మంచి ఉపాధ్యాయులను తయారుచేసే ట్రెయినింగ్ శాలలు ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

జిల్లాపరిషత్తులకు రోడ్లను అప్పగించమని చెప్పారు దీనియొక్క అనుభవమును మనము జిల్లాబోర్డులలో అనుభవించాము రోడ్లు జిల్లాబోర్డు అధీనములో అధ్వాన్నస్థితియం దుండుటచే తరువాత హైవేస్‌కు ఇచ్చినాము. జిల్లాబోర్డు రోడ్లకు. హైవేస్ క్రింద నున్న రోడ్లకు ఉన్న భేదం మనం గమనిస్తూనే ఉన్నాం. కాబట్టి రోడ్లు అన్నీ ఒక పద్ధతిలోనికి వచ్చేవరకు వాటిని జిల్లాపరిషత్తులకు అప్పగించకుండా హైవేస్ వారి ద్వారానే జరిపితే బాగుంటుందని, ఆ విషయం మంత్రిగారు ఆలోచించాలని నేను కోరుతున్నాను.

తరువాత అనుకున్న కార్యక్రమాలను అమలుజరుపుటకు బ్లాకుసిబ్బంది చాలుటలేదని ఫిర్యాదులు వస్తున్నట్లుగా మంత్రిగారు చెప్పారు నేనుమాత్రం ఇప్పుడున్న సిబ్బందే ఎక్కువేమో ననుకుంటున్నాను. నిరుద్యోగమును నిర్మూలించడానికి ఈ విధముగా సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నారేమోనని కూడా నేను అనుకుంటున్నాను. ఈనాడు ఆరేడుగురు మంది **Extension Officers** ఉంటున్నారు. వారు చేసేపని ఏమిటో నాకు తెలియడంలేదు. ఎప్పుడు చూసినా హెడ్ క్వార్టర్సులోనే ఉంటారు. అయినప్పుడు ఇంకా సిబ్బంది కావలసిన అవసరమేమిటో నాకు తెలియడంలేదు. మంత్రిగారు ఇంకేమన్నారంటే— "అభివృద్ధి

ఎక్కువగా ఉందికాబట్టి విమర్శలు వస్తున్నవి" అని విమర్శలు రావడమే అభివృద్ధిని సూచించినట్లయితే, ఇప్పుడు ప్రొహిబిషన్‌కు సంబంధించి వస్తున్న విమర్శలనుబట్టి అది success అయినదని భావించడానికి వీలు ఉంటుందా? కనుక వస్తున్న విమర్శలను గురించి బాగా ఆలోచించి వాటికి తగిన సమాధానము కనుక్కొని ప్రజాస్వామ్య పద్ధతిలో వ్యవహారములు నడపవలసి ఉంటుందని మనవిచేస్తున్నాను. ఇందుకు సంబంధించి ఒక చిన్న విషయమును చెబుతాను రోడ్లు గట్టిగా ఉండవలయునంటే మొదట అర్బన్‌రోడ్ ఫార్మ్ కావాలి, అది settle కావాలి మరల గ్రావెల్ వేయాలి; అది settle కావాలి ఆ తరువాత మెటల్ వేస్తే అప్పుడు శాశ్వతంగా ఉంటుంది. ఈనాడు మన బ్లాక్ డెవలప్‌మెంటు కార్యక్రమములలో రోడ్లను ఈ మూడు పద్ధతులు లేకుండా మూడు నెలలలో వేసేస్తున్నారు అది ఆరు మాసాలు గట్టిగా ఉంటుంది ఆ తరువాత గుంటలు పడిపోతుంది అందువలన ఆ రూల్సును కొంత సడలించి మొదట అర్బనింగ్, గ్రావెలింగ్ తరువాత మెటలింగ్ ఈ పద్ధతులతో రోడ్లు వేసేట్లుగా చూడవలసివుంది. ఈ విషయాన్ని ఇంతకుముందు చాలాసార్లు చెప్పడం జరిగింది పూర్వపు ప్రణాళికామంత్రులు ఈ విషయమును ఒప్పుకున్నారు. కనుక నేటికైనా ఈ మూడు దశలవారీగా రోడ్లను నిర్మించే ఏర్పాట్లు చేయవలసిందిగా ప్రణాళికాశాఖా మంత్రిగారికి తెలియజేస్తున్నాను

ప్రజాప్రతినిధులైన జిల్లాపరిషత్తు అధ్యక్షులు Standing Committeeలో అధ్యక్షుడుగా లేకపోవడం చాలా విచారంకరమైన విషయమని తెలుపుతున్నాను. తరువాత, Standing Committees చేసే తీర్మానములు, నిర్ణయములు సమితులు, పరిషత్తుల ముందుకు వచ్చేటట్లు, వారు అందులో మార్పులు చేయుటకు అవకాశం కలిగించాలని నేను సూచిస్తున్నాను. ఇది ప్రజాస్వామ్య విధమును ప్రతిబింబిస్తుందని తెలుపుతున్నాను. మంత్రిగారు యీ విషయమును తప్పక ఆలోచించి ఆ విధముగా చేస్తారని నేను ఆశిస్తూ యింతటిలో సెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ డి. వి సుబ్బారావు (పెద్దాపురం): అధ్యక్షా, ప్రణాళికాశాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును బలపరచలేనందుకు నేను చాల విచారిస్తున్నాను. ఏ దేశమైనా అభివృద్ధిచెందాలంటే ప్రణాళికలు వేసుకోవలసిన అవసరమున్నదనే సత్యం అందరు ఎఱుగుదురు 30 సంవత్సరాలలో రష్యా దేశం బ్రహ్మాండమైన అభివృద్ధి చెందడంచే, సర్వతో ముఖమైన పురోగమనం పొందడంచే ప్రణాళికలే కారణమని అందరు ఎఱుగుదురు.

## (*Smt. T. Lakshmikantamma in the Chair*)

మనం ఆదేశంనుంచి భావమును అప్పుతెచ్చుకున్నాము. కొంతమంది ఒప్పుకోలేకపోయినా యిది కనబడుతూనే ఉన్నది. అప్పుతెచ్చుకున్నా తప్పేమీ

లేదు. ప్రణాళికలు తీసుకోవలసినదే, అభివృద్ధి చెందవలసినదే. కాని, మన దేశంలో ప్రణాళికలు అమలుజరుగుతున్న విధానంచూస్తే చాల హాస్యాస్పదం గాను, విచారకరంగాను ఉంటున్నది. విశేషమైన ఖర్చు అవుతున్నది ఒక రూపాయి ఖర్చయితే నయాపైసవిలువ ప్రతిఫలం పొందలేకుండా ఖర్చంతా దుబారా అవుతున్నది దీనినిగురించి ఒకబలమైన విమర్శ ఉన్నదని మంత్రిగారే ఒప్పుకున్నారు. అయితే, దీనిని నివారించడానికి తగిన చర్యలేమి తీసుకొంటు న్నారో తెలియకుండా ఉన్నది. 1952 వ సంవత్సరంనుంచీ మనదేశంలో ప్రణా ళికలు వేసుకొంటున్నాము. ఇప్పుడు రెండవ ప్రణాళిక అమలులో ఉన్నది. ఆఖరు కాబోతున్నది. కాకినాడ, పెద్దాపురం, సామర్లకోట కమ్యూనిటీ ప్రాజెక్టు పరియాలకు ప్రారంభించినప్పుడు తాటాకుల పందెళ్ళు వేయడానికే 6 వేల రూపాయలు ఖర్చుఅయినది. ఈ పద్ధతిలో ఖర్చయితే చివరకేమవు తుంది? శ్రీరామిరెడ్డిగారు చాల చక్కటి విమర్శచేశారు వారు కాంగ్రెసు సభ్యులు కాబట్టి discipline కోసం బలపరుస్తారనుకోండి. అయినా చక్కగా విమర్శించారు. వారు చెప్పన విషయాలే మేముకూడ చెప్పదలచుకున్నాము బ్లాకు సిబ్బంది సరిపోవడంలేదంటున్నారు. కాని అసలు ఉన్న సిబ్బంది పని చేస్తోందా? Village guides ను వేశారు. వారికి చింతకు సీమచింతను తేడా తెలియదు; వేపాకుకు కర్వేపాకుకు తేడా తెలియదు. నేను విత్తనాలు కావాలని అడిగితే ఇచ్చారు. ఆ విత్తనాలు మొలకెత్తలేదు. మొదటిలోనే చచ్చిపోయాయి వాటిని వేస్తే కలిగే లాభం ఏమిటి? ప్రభుత్వం మంచి stipend తీసుకొని, చదువుకొని ఉద్యోగాలలోచేరి దాళవా విత్తనా అడిగితే నాటేటప్పటికీ చచ్చే విత్తనాలను ఇస్తే ఎట్లా? ఇప్పుడు నాలో నేను ruling party member ను కాను కాబట్టి కమ్యూనిస్టు M.L.A. ను కాబట్టి 'చెడిపోయిన బ్రాహ్మణునకు చచ్చిపోయిన ఆవును దానం ఇచ్చా'రన్న విధంగా నాకు పనికిరాని విత్తనాలు ఇచ్చారేమోనని అనుకున్నాను. కాని సమితి ప్రారంభంనాటికి మా జిల్లా పరిషత్తు ప్రెసిడెంటుగారైన తోట రామస్వామిగారు వచ్చి 'నాకు ఇచ్చిన విత్తనాలు కూడ అట్లాగే చచ్చిపోయాయి' అన్నారు దీనినిబట్టి చెడిపోయిన బ్రాహ్మణునకూ, మంచి బ్రాహ్మణునకూ కూడ ఒక విధమైనవే ఇచ్చారు. దీనిని బట్టి ప్రభుత్వంవారు ఎటువంటి విత్తనా లిస్తున్నారో అర్థమయింది. ఏమీ తెలియనివారిని వేసి డబ్బు దుబారాగా ఖర్చుచేస్తే ఉపయోగం ఏమిటి? విశేషంగా డబ్బు ఖర్చయిపోవడమే కాని జరిగే పని మాత్రం చాల స్వల్పంగా ఉంటున్నది. ఈ విషయం మంత్రిగారు ప్రత్యేకంగా దృష్టిలో పెట్టుకోవాలని నా మనవి.

బక్రా-నంగల్, నాగార్జున సాగర్ వంటి పెద్ద పెద్ద ప్రాజెక్టులు ప్లానులో ఉన్నాయి. సంతోషమే. కాని చిన్న ప్రాజెక్టుల అవసరం కూడ ఉన్నదని ప్రతి

పత సభ్యులు, ఇతరులు, దేశంలోని మేధావులు ఎంత చెప్పినా ప్రభుత్వం శ్రద్ధ వహిస్తున్నట్లు లేదు. మా పెద్దాపురం తాలూకా మెరకప్రాంతము అక్కడ ఏలేరు ఉన్నది. అది తలలో పాపటగా అందంగా కనబడుతుంది. చుట్టుప్రక్కల భూమి పచ్చగా ఉంటుంది. ఏలేరు రిజర్వాయరు కట్టమని మా తాతలనాటి నుంచీ ఆందోళనచేస్తూనే ఉన్నాము. అది మా మనుమలనాటికైనా వస్తుందో, లేదో అర్థంకాకుండా వుంది ఏలేరు రిజర్వాయరు పథకం అన్నారు అక్కడ ఇంజనీరుకు సిబ్బంది పెట్టారు కాని ఇప్పటివరకు ఏమి పని జరిగినట్లు కనబడదు అది చిన్న ప్రాజెక్టు కదా! ఇన్ని దశాబ్దాల ఆలస్యం ఎందుకు? మళ్ళీ, ఈ ప్రాజెక్టు ఘనత, ఉపయోగం ప్రభుత్వం గుర్తించినట్లు అనేక ఉపన్యాసాల ద్వారా తెలియజేస్తున్నారు కాని, ఇంతవరకు అమలులో లేదు.

Seed farms పెడుతున్నారు Planning లో ఇది కూడా ఒక భాగమే కాని, seed farm పెట్టడానికని 17 ఏండ్ల నుంచి హరిజనులు దున్నుకుంటున్న చెరువు నుంచి వారిని వెళ్ళగొట్టారు సాలుకు 2,3 వేల పెనాల్టీ వేసేవారు పోనీ ప్రభుత్వం వారు ఆ చెరువును బాగుచేసి irrigation tank గా చేస్తాము, తప్పుకోండి అంటే బాగానే ఉండును. దానిని బాగుచేయడానికి లక్ష రూపాయలు కావాలంటున్నారు కాని లక్ష రూపాయలు ఆ చెరువుమీద ఖర్చు చేస్తారనే నమ్మకం మాకు లేదు ఖర్చు పెడతారా అంటే ఖర్చు పెట్టము అన్నారు భూములు లేనివారికి భూములిస్తామని ప్రభుత్వం చెబుతూనే ఉన్నది. మరి. ఆ భూమిని హరిజనులు దున్నుకుంటూవుంటే ఎందుకు వెళ్ళగొట్టాలి? Seed farms పెట్టడానికి ఎక్కడా భూమి దొరకనట్లు ఆ హరిజనులను వెళ్ళగొట్టినారు ప్లానింగు పేరుతో ఇట్టి అన్యాయాలు జరుగుతూంటే, ఎన్నిసార్లు ప్రభుత్వదృష్టికి తెచ్చినా సవరించకపోతే ప్లానింగు సరిగా జరుగుతున్నదని అనుకోవడమెట్లా?

ఇక local administration విషయం ఉన్నది. కంబళిలో భోజనం చేస్తూ వెంట్రుకలు లెక్కపెడితే ఎట్లా? కంబళీ అంతా వెంట్రుకలతోటే తయారయింది. Local administration లో చాల లోపాలున్నాయి. నాకు ఇచ్చే time స్వల్పంగా ఉన్నది. అధికార వికేంద్రీకరణ అన్నారు. ఇది చాల గొప్ప సిద్ధాంతమే. ప్రజలకు దేశ పరిపాలనలో భాగస్వామ్యం, బాధ్యత కలుగచేయాలని మహదాశయం ఉన్నది. ఇది మంచిదే. దీనిని గురించి కాంగ్రెసు సభ్యులు రామిరెడ్డిగారు చెప్పారు. మా పార్టీవారు కూడ అనేక సార్లు చెప్పారు. అసలు ఈ బిల్లు pass చేసేటప్పుడే మేము చెప్పాము. మైనరు పంచాయతీలలో చేతులు ఎత్తు పద్ధతిన ఓటింగు జరగాలంటే అందులో అర్థం ఏమైనా ఉన్నదా? ప్రజా నాయకుడు, బీద ప్రజల నాయకుడు అయిన

వారికి ఓట్లు రావాలంటే ధనికులైన భూస్వాముల ముందు చేతులు ఎత్తి చెప్పడం సాధ్యమా! రహస్య ఓటింగు విధానం లేకపోతే votingయొక్క purpose పోతున్నది కేవలం పాక్షికదృష్టితో ధనికులైన భూస్వాములకు, కాంగ్రెసును అంటిపెట్టుకున్న వారికే అవకాశం కలిగించడానికి ఇట్లా చేస్తున్నారు తప్ప దానికి మరొక అర్థం చెప్పడానికి వీలులేదు. స్త్రీ మెంబరును co-opt చేయడం విషయం ఉన్నది పంచాయతీ ఆఫీసరు ఏమి చేస్తాడు! మైనారిటీలో ఉన్న వారికైనాసరే టెంపరరీ ప్రెసిడెంటు తన ఇష్టంవచ్చిన వారిని propose చేయడం, ఆయన అక్కడ కూర్చోవడం, ఎల్లమ్మ అని వ్రాయమంటే పుల్లమ్మ అని వ్రాయడం వారి తాలూకు మనిషి propose అయినట్లు చెప్పడం జరుగుతోంది. మా తాలూకాలోని ఏలేశ్వరంలో టెంపొరరీ ప్రెసిడెంటు పుస్తకముకూడ పట్టుకపోయారు. అడిగితేకూడ ఎవ్వరికీ చూపించలేదు దానిని గురించి 3 ఏండ్లనుంచి litigation జరుగుతోంది సివిల్, క్రిమినల్ వ్యవహారాలతో అది రావణాసురని కాష్టములా ఉన్నది. ఇటువంటి పొరబాట్లు ఎందుకు జరుగుతున్నాయి? అసలు చట్టమే లోపభూయిష్టంగా ఉన్నదన్నమాట పంచాయతీ స్థాయిలో యీ విధంగా జరుగుతోంది. ఇక పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులు వచ్చాయి. ఇది గొప్ప మార్పే. ఒప్పుకొన్నాము. అధికారాలు ప్రజలకు వప్పచెప్పాలని యీ విధంగా చేస్తున్నామన్నారు. నిన్నరాత్రి శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారితో మాట్లాడుతూంటే ఒక point చెప్పారు. Lawyer అయినప్పటికీ ఆ సంగతి మరిచేపోయాను. Appointments Commitee లో ప్రెసిడెంటు, కలెక్టరు, ఇద్దరు మెంబరులు. మూడవ మెంబరును ఎవరు వేయాలి? జిల్లాపరిషత్తు కాదు, కలక్టరు, ప్రెసిడెంటు కలిసి కాదు, ప్రభుత్వం నియమిస్తుందట. ఎందుకు ఇట్లా చేయాలి? ఎక్కడైనా రూలింగుపార్టీకి వ్యతిరేకమైన ప్రెసిడెంటు వస్తే తూకానికి సరిపోయే విధంగా కలక్టరుతో మాట్లాడి కావలసిన వారిని వేసుకోడానికే ఇట్లా చేశారు. ఇంత పెద్ద పరిషత్తుకు ఒక్క మెంబరును వేసుకోడానికి అధికారం లేదా? ప్రత్యేకంగా ప్రభుత్వం వేయవలసిన అవసరమేమిటి? వ్యయకర్తనమని retrenchment పెట్టారు. చాల మంది గుమాస్తాలను తగ్గిస్తున్నారు. అటువంటప్పుడు కలెక్టరు ఉండగా జాయింట్ కలెక్టరు ఎందుకు? ఇప్పటికీ కలెక్టరులకు బోలెడుమంది P.As ఉన్నారు. Treasury Department లో Deputy Collector ఒక P. A., Headquarters లో ఒక P. A , అందరు Deputy Collectors హెచ్చుతగ్గుగా P.As. గానే పనిచేస్తున్నారు. Planning Officer ఒక P.A. పైగా Joint Collector ఎందుకు? ఇది staff ను తగ్గించడమా; హెచ్చించడమా? అధికార వికేంద్రీకరణ చేసి ప్రజలకు బాధ్యతలు వప్పచెప్పేటప్పుడు ఉద్యోగులను ఎక్కువచేయడమనేది ఎట్లా వచ్చింది? ప్రతి డిపార్టు

మెంటుకూ ఒక Financial Advisor ఎందుకు? ఉన్న Finance Department లోనే సరిగా జరిగేటట్లు చేయాలి కాని ప్రతి డిపార్టుమెంటుకూ ఒక Financial Advisor అంటే ఖర్చు ఎక్కువ అవుతుందా, లేదా? ఈ విధంగా ఆశయాలకు శుద్ధ వ్యతిరేకంగా చేయడం జరుగుతోంది

ఇంకొక చిత్రము. ఈ విషయం నేను ప్లానింగు గురించి చెప్పేటప్పుడే చెప్పవలసినది, మరచిపోయాను. Community Project Schools లో శిక్షణ ఎట్లా ఇస్తున్నారో తెలియచేయడానికి submit చేస్తున్నాను. మా మునిసిపాలిటీనుంచి, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గారి నడిగి 100 రూపాయల కంపోస్టు కొన్నాను. అది పొలంలో వేయగానే వరి అంతా మాడిపోయింది. దాంట్లో గాజుపెంకులు తప్ప ఇంకేంలు ఏమీ లేదని మా పాలికాపు చెప్పాడు. ఇది కాఫీ powder లా ఉందీ, క్రుళ్ళిపోయింది, చాలా మంచిది అని శానిటరీ ఇన్‌స్పెక్టరుగారు చెప్పారు. కాని, అది వ్యతిరేకంగా పనిచేసింది మరి వారికి తెలుసునా; తెలియదా? 10 బస్తాలు పండేవి, 15 బస్తాలు పండుతుందేమో నని నేను వేశాను. "కొండనాలుకకు మందువేస్తే ఉన్న నాలుక కూడ ఊడి పోయిన నామెత" గా పండేది కూడ పోయింది. ఈ విధంగా చదివినవారిని ఉద్యోగాలలో వేసి ప్రభుత్వం చేసే అజమాయిషీ ఏమిటి? ప్లానింగులో మజారా ఖర్చు ఉన్నది. స్థానిక పరిపాలనగురించి మన దేశ Vice-President అయిన శ్రీ రాధాకృష్ణగారు "There is so much of localism and there is so much of selfishness that there is so little of local-self Government" అన్నారు. అదే పద్ధతిలో కేవలం పాటీకదృష్టితోనే జరుగుతున్నాయి. ప్రజలకు ఉపయోగం కలుగుతున్నదా లేదా అంటే ఏమీ లేదు. అందువల్ల స్థానిక పరిపాలన డిమాండును గాని, ప్లానింగు డిమాండును గాని ఆమోదించడానికి వీలులేదు. కొన్ని లోపాలున్నాయి. ఆ లోపాలను సవరించుకున్న తరువాతనైతే ఆమోదించడానికి వీలుంటుందని మనవిచేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు చెబుతూ నేను విరమిస్తున్నాను.

*శ్రీ కె. సుబ్బారావు (హిందుపూర్-జనరల్): అధ్యక్షా, మంత్రి శ్రీ రంగా రెడ్డిగారు గ్రామాభ్యుదయానికి సంబంధించి ప్రతిపాదించిన 4 డిమాండులను హృదయపూర్వకంగా ఆమోదిస్తున్నాను. వారు యువకులు, ఉత్సాహవంతులు. మంత్రిపదవికి వచ్చి శ్రద్ధాభక్తులతో పనిచేస్తుండడం చూస్తే, భవిష్యత్తు బాగా ఉంటుందని నేననుకొంటున్నాను. ఈ నాలుగు ముఖ్యమైన డిమాండులు. లోకల్ అడ్మినిస్ట్రేషన్ పైన ఇంతవరకూ చర్చ జరుగుతోంది. పంచాయతీలు స్వయంసమృద్ధంగా, స్వయంపోషకంగా ఉండాలనే దృష్టితో అధికార వికేంద్రీ

కరణ చేస్తున్నారు. కొంత అధికారము, అధికారముతోపాటు ధనము ఇచ్చి పని చేయిస్తున్నారు. పనులు జరుగుతున్నాయి.

లోకల్ ఎడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించి పంచాయతీబిల్లు ప్రవేశపెట్టినపుడే దానిని సవరించవలసిందని చెప్పాము. మరొకసారి వారికి జ్ఞాపకం చేస్తున్నాను ఇంతవరకు శ్రీ రామారెడ్డిగారు కాని, సభలో ఉండే ఇతర సభ్యులు కాని చెప్పినట్లుగా ఎంత ఖర్చు అయినప్పటికి సీక్రెట్ ఓటింగు ద్వారానే గ్రామ పంచాయతీలను ఏర్పాటుచేయాలి అది గ్రామ పురోభివృద్ధికి, ప్రజాస్వామ్య పురోభివృద్ధికి అత్యవసరంగా ఉపయోగపడుతుందని నేను వారికి సలహా ఇస్తున్నాను. పంచాయతీలకు సంబంధించిన డబ్బును ఎవరు నిర్వహించేవారు అనే విషయంకూడ చక్కగా ఆలోచనచేయవలసి ఉంది. ఇతర ప్రభుత్వాలను బట్టి మాస్తే పంచాయతీల డబ్బు యావత్తూకూడ గ్రామంపేరిట గవర్నమెంటు ట్రెజరీలలో పెట్టి, ఉపయోగించవలసినదనే టటువంటి "కలం" చేసి ఏ గ్రామానికి సంబంధించిన డబ్బు ఎక్కడికక్కడ గవర్నమెంటు ట్రెజరీలలో పెట్టి ప్రెసిడెంటులకు రు 50 లు స్వంతఖర్చు చేసే అధికారం ఇచ్చి, మిగతాది చెక్‌బుక్కు ద్వారా ట్రెజరీలలోనుంచి వసూలు చేసుకునే అధికారం ఇస్తే బాగుంటుంది లేకపోతే నాకు తెలిసినంతవరకు ఎందరో పంచాయతీ ప్రెసిడెంటులు ఆ డబ్బును దుర్వినియోగం చేసి దానిని ఎప్పుడో జమకట్టే ప్రయత్నం జరుగుతోంది. దానికై అనేకమైన కష్టాలు అనుభవించినవారున్నారు. కాని అలవాటుపడిన పొరపాటుచేత ఈ డబ్బు విషయమై నిక్కచ్చిగా ఒకవిధమైన అధికారంతో ప్రభుత్వ బొక్కసంలోనే ప్రతి గ్రామం పేరిట ఈ డబ్బును పెట్టి, దానిని చక్కగా పరిపాలన చేసే విషయంవారు ఆలోచన చేయవలసి ఉన్నది. స్త్రీసభ్యులను గురించికూడ చెప్పారు నేను మొన్ననే చెప్పాను. వాటిని రిజర్వేషన్‌క్రింద పెట్టండి. ఒకటి కాకపోతే రెండు పెట్టండి. స్త్రీ ఓటర్లు సగానికి సగం ఉన్నారు కనుక సగానికి సగం ఇచ్చినా సంతోషమే. స్త్రీసభ్యులకు రిజర్వేషన్ పెట్టినట్లయితే ఎక్కడ అవకాశం ఉందో అక్కడ అవకాశాన్ని బట్టి బుద్ధిమంతులు రావడానికి అవకాశం ఉంది. నామినేషన్ పద్ధతి వల్ల ఎవరు ఇష్టమయితే వారిని ఎన్నుకోవడం కాక, ఇందాక ఎవరో చెప్పినట్లు పుల్లమ్మ, ఎల్లమ్మ అని అన్నారే అది నిజంగా జరుగుతుండే విషయం. అధికారులు అధికారవర్గంలో వుండే పంచాయితీ సభ్యులతో ఏకీభవించినపుడు అక్రమాలు చాల జరుగుతున్నాయి. అటువంటి అక్రమాలకు అవకాశం లేకుండా ఉండడానికి reservation of seats అని పెట్టి పరిపాలన చక్కగా చేసే ప్రయత్నం చేయాలి. పంచాయితీల డబ్బును గురించి పైన చెప్పాను. పంచాయితీలకు ఉండే అధికారాలు ప్రెసిడెంటు, పంచాయితీ సమితిలోనికి వస్తున్నాయి. పంచాయితీ సమితులు వికేంద్రీకరణ పద్ధతిలో వచ్చాయి.

పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తులు క్రొత్తగా వచ్చాయి కనుక ఏమీ చెప్పడానికి అవకాశం లేదు. కాని పూర్వం ఉన్న పద్ధతి ప్రకారం కొంత అధికారం సమితి అధ్యక్షులవారికే ఇచ్చి పనిచేసే ప్రయత్నం చేయాలి. ఇప్పుడు ఉండే అనుభవాన్నిబట్టి - 10 సంవత్సరాల అనుభవాన్నిబట్టి - చూస్తే, ఈ దినం ఎవరికి initiative లేదు కలెక్టరు, ప్లానింగు ఆఫీసరు మొదలుకొని, పంచాయితీ సమితి ప్రెసిడెంటు దగ్గర పనిచేసే ఎ. డి. ఓ. వరకు ఎవరికి పనిచేయాలనే ఉత్సాహం, ఉల్లాసం తగ్గిపోయింది దీనికి కారణాలు రెండు మొదటిది, అనధికారులు చెపుతూండడం అనుకోండి ఇట్లా చేస్తున్నారు, అట్లా చేస్తున్నారని. రెండవది, నిజంగా చక్కగా పనిచేస్తూవుండే అధికారులలోకూడ 'ఏమో ఈ అధికారులంతా వచ్చారు కదా, వారు ఏమైనా చేస్తారు, వారు చెప్పిందే మేము చేస్తాము' అనే నిరుత్సాహంతో ఊరికే కూర్చుని ఉండేవారు ఎక్కువమంది ఉన్నారు. పంచాయితీ సమితులకు ఎన్నికై వచ్చిన అధ్యక్షులు కూడా ఎన్నిక కావాలి, అధికారం సంపాదించాలని ప్రయత్నాలుచేసినవారేకాని అధికారంవచ్చిన తరువాత బాధ్యతను ఒరువును తెలుసుకుని పరిపాలనబాగాచేయాలనేవారు ఏ కొలదిమందియో కనబడుతున్నారు. ఈ సందిగ్ధసమయంలో అధికారం వారిదా, వీరిదా అనే పొరపాటులో ఇద్దరూ ఉంటున్నపుడు అందరికి అధికారంఉన్నది, అధికారులు initiative తీసుకుని పనిచేయాలి అని ప్రభుత్వంస్పష్టం చేయాలి. క్రొత్తగా వచ్చిన సమితిసభ్యులు, జిల్లాపరిషత్తు సభ్యులు ఏమి చేయాలనే అనుమానం లేకుండా ఉండాలి. కొంతమంది పంచాయతీసమితి ప్రెసిడెంట్లు బి. ఏ., బి. ఎల్. ప్యాసైనవారే, డైరక్టుగా గవర్నమెంటుకు వ్రాస్తే పని అవుతుందని గవర్నమెంటుకు వ్రాసిన వారున్నారు. అక్కడఉండే విలేజి లెవెల్ వర్కరును ట్రాన్స్‌ఫర్ చేయడం మొదలుకొని బి డీ వో. లను ఉల్లంఘించి ఆర్డర్లు వేయడంవరకు తనదే అధికారం అంటారు అధికారాలు ఎవరెవరు ఎప్పుడెప్పుడు చలాయించవలసినది clear గా లేదు. ఏమైనా కార్యాలను చేయవలసినపుడు బి. డి. వో. చక్కగా తనచేతికి తీసుకుని చేయవలసిఉన్నది ట్రాన్స్‌ఫర్లు మొదలైనవన్నీ ఇష్టంవచ్చినట్లు చేసే రూల్సు సమంజసంగాలేవు కనుక సమంజసమైన రూల్సును ఏర్పాటుచేసి వారికందరికి త్రోవ చూపించాలని కోరుతున్నాను. స్టాండింగ్ కమిటీలు అంటూవున్నాయి. ఏటితో పని ముగించినట్లే అధికారులంతా భావిస్తున్నారు. స్టాండింగ్ కమిటీలనేవి సలహా సంఘాలుగా మాత్రమే ఉండాలి. విద్య తెలిసినవాడు వైద్యానికి, వైద్యం తెలిసినవాడు విద్యకు పోతూవుంటాడు. ఇటువంటి సభ్యులతో కూడిఉన్నపుడు, అనుభవంతో కొన్ని స్టాండింగ్ కమిటీలు పనిచేస్తున్నా, స్టాండింగ్ కమిటీలైన తరువాత పంచాయతీ సమితికి గాని జిల్లా పరిషత్తుకుగాని కొంచెం అధికారం ఉంచి ఏ తీర్మానాన్ని అయినా అవసరమైతే సవరించి వ్యవహరించే ప్రయత్నం చక్కగా

చేసుకుంటే బాగా ఉంటుంది. పూర్వం జిల్లాబోర్డులున్నప్పుడు కూడ పదిమంది కలిసినచోట పదిమంది విజ్ఞానం, సలహాలు ఉపయోగపడతాయనే ఉద్దేశం. కనుక స్టాండింగ్ కమిటీలకే సర్వాధికారాలను ఇవ్వడంలో లోపం ఉందేమో చూడవలసి ఉంది. స్టాండింగ్ కమిటీల వ్యవహారాలలో మూడు మాసాలకొకసారి అయినా పరిశీలనచేసి చక్కగా మార్చి సరిగాచేసే వ్యవహారానికి కొంత దోహదం కలిగించాలని ప్రార్థిస్తున్నాను. కమ్యూనిటీ డెవలప్‌మెంటుకు సంబంధించి సమాజవికాస కేంద్రాలు, జాతీయ వికాస కేంద్రాలు ఉన్నాయి. ఫస్టు స్టేజి, సెకండు స్టేజి అయి ఇపుడు పంచాయతీ సమితుల స్టేజి వచ్చింది. ఫస్టు స్టేజిలో 5 సంవత్సరాలు చక్కగా పనిచేసిన తరువాత సెకండు స్టేజి, సెకండు స్టేజి అయిన తరువాత Extension Officers, కు బి.డి. వోలకు పని అంతగా ఉండదు. పంచాయతి సమితికిచెందిన డబ్బుపై ఏమైనా ప్రాజాపత్యం వహించడమేకాని అంతకంటె ఏమిఉండదు. దీనికి ఇంతమంది ఉండడం అనవసరమేమో అనిపిస్తుంది. నేను ఫిర్కా డెవలప్‌మెంటు స్కీములో శ్రద్ధాభక్తులతో పనిచేశాను. కమ్యూనిటీ డెవలప్‌మెంటు స్కీములో పనిచేశాను ఫస్టు స్టేజి, సెకండు స్టేజి అయినది అన్ని స్టేజిలు మీరి ఇపుడు పంచాయతీ సమితి స్టేజికి వచ్చింది. ఇపుడు ప్రజలలో ఎక్కువగా ఉత్సాహం కలిగించి చేయవలసిన పనిలేదు పదిమంది Extension Officers, పదిమంది విలేజిలెవెలు వర్కర్లు ఉండే అవసరంలేదు. ప్రతిగ్రామానికి ఒక స్కూలు ఇస్తారు; మంచినీళ్ళ బావి ఇస్తారు; రోడ్డు ఇస్తారు— ప్రభుత్వం చేసే పని అంతే ఇవి అన్నీ అయిన తరువాత ప్రజల బుద్ధులను మరమ్మతుచేసే ప్రచారం ఏమి ఉంది? డబ్బు పెట్టి పనిచేయాలంటే ఆ ప్రయత్నం జరుగుతోంది కల్చరల్ ప్రోగ్రాం అని చెప్పి అక్కడనుంచి ఇక్కడనుంచి ఎవరినో తెచ్చి నాట్యం ఆడించే బదులు మంచి హరికథలు చెప్పేవారిని దైవచింత, ధర్మచింత కలిగినవారిని గ్రామాలలో పేరు, ప్రతిష్ఠ, పలుకుబడి కలిగి ప్రజా హృదయాలను కదిలించి కరగించి వారిలో ఉన్నతమైన భావాన్ని రేకెత్తించే ప్రచారకులను ఉపయోగించుకుంటే ఎక్కువ ప్రయోజనం ఉంటుందని నా అనుభవంబట్టి చెబుతున్నాను రు 100 లు ఇచ్చి పదిమంది V L Ws ను పెట్టేబదులు ఇటువంటివారు ఎక్కువ పనిచేయగలుగుతారు. బి.ఏ., ఎం ఏ. చదువులు కావాలని అంటే ఏ చదువులు లేకుండా సంగీతంతోను, సాహిత్యంతోను ప్రజలను కదలించేవారున్నారు. దైవచింత, ధర్మచింత కలిగిన అటువంటివారి ప్రచారం వలననే ప్రజలలో ఒక విధమైన ఉన్నతిభావం వచ్చి "మా గ్రామములను మేము సరిచేసుకొనగలం" మనే అభిప్రాయం వారికి కలిగి, చక్కగా ఉండే ప్రయత్నం జరుగుతుంది. ఇటువంటివారిని-భాగవత ప్రచారకులనండి, హరికథా ప్రచారకులనండి-అప్పాయింట్ చేసే విషయం ప్లానింగ్‌కమిటీవారి ముందుకు వచ్చినపుడు, అటువంటివారిని కొందరిని అప్పాయింట్ చేసే అధికారం కావాలని

అన్నపుడు సోషల్ ఎడ్యుకేషనల్ ఆర్గనైజర్ ఉన్నారుకదా, ఆయన చేయవచ్చును అన్నారు. ఆయన బి. ఏ. ప్యాసై అందులోనే మునిగి వచ్చినవారు. వారిలోనూ కొంతమంది చక్కగా పనిచేసేవా రున్నారు. ఇపుడు గ్రామసేవకులుగా ఆ జిల్లావారినే పంచాయతీసమితి ఎన్నుకోవాలని ఉన్నట్లున్నది. ఈ దినం అనంతపురంజిల్లాకు గుంటూరుజిల్లాలోని పనుకు అనేకమంది వచ్చారు. వారు వచ్చిననాటినుంచి "మా ఊరికి ఎట్లా పోదామా, ఎప్పుడు పోదామా, దానికి మార్గం ఏమిటా" అనే ఆలోచన. జనసంఖ్యనుబట్టి V. L. Ws. ను అపాయింట్ చేసినపుడు గ్రామాలలోని ప్రజలకు తెలిసి, ప్రజలభాషలో చక్కగా ప్రచారం చేసేవారు కావాలి. ఇప్పుడున్నవారు—గుంటూరునుంచి వచ్చినవారు కానీ, ఎవరైనా కానీ—అనుభవం లేని యువకులు; అంతా 25 సంవత్సరములు వయస్సు లోపల ఉండేవారే V. L. Ws. గా వేసే అవకాశం ఉంది.

మొన్న మొన్ననే రాజకీయబాధితులను కొద్దిమందిని వేసేటటువంటి అవకాశము కల్పించుకున్నారు. రాజకీయబాధితులే కాకుండా గ్రామాలలో 25 సంవత్సరములు వయస్సు కాదు, 40 సంవత్సరముల వయస్సు కలిగిన వారిని విలేజి లెవెల్ వర్కర్లుగా వేస్తే, వారు చక్కగా పనిచేసే అవకాశం ఉంటుంది. గ్రామాలలో అనేకమంది పెద్దలు చెప్పిన మాటలకు విలువ ఎక్కువ ఉంటుంది. కాని నూనూగు మీసాలతో నూత్న యవ్వనంతో వచ్చేటటువంటి యువకులయొక్క మాటలను చక్కగా వినేటటువంటి పరిస్థితి లేదు మంత్రిగారికికూడా అనుభవము పల్లెలలో ఉండే పరిస్థితి ఇది. పెద్దలు చెప్పిన మాటలు వినే అవకాశం ఈ పొద్దుకే ఉంది కాని, యువకులను చూస్తే "ఏమి స్వామీ, ఈ పిల్లవాదు వచ్చి ఏమి చేస్తాడు పాపం? అరే నిద్రపోరా, నీ కెందుకురా ఈ పని" అని పంపించేవారు ఉన్నారు కనుక కొంత వయస్సు చెల్లినటువంటి వారిని, స్త్రీలలోను, పురుషులలో కూడ మంచివారిని వేయించి చక్కగా పనిచేయించే ప్రయత్నము చేయవలె. Local Development Works ఉన్నాయి. చక్కగా చరిత్ర పరిశీలన చేస్తే, మహమ్మదీయరాజులు పరిపాలన చేస్తుండేటప్పుడు ఏ ప్రాంతంలో ఏ వస్తువు దొరికితే ఆ వస్తువుతో యిళ్ళు కట్టించేవారేకాని ఎక్కడనో సరుకు దిగుమతిచేసి చేయించలేదు. కమ్యూనిటీ డెవలప్‌మెంటులో చక్కగా పనిచేసేటటువంటి ప్రయత్నం చేసినారు. కాని 57 వేల రూపాయలు షిమోగాకు కట్టెకు పంపించినారు. 59 వేల రూపాయలు సిమెంటుకు ఇతరప్రాంతాలకు పంపించినారు. ఇది లోకలేమి, డెవలప్‌మెంటేమి? లోకల్‌గా ఉండి పనిచేసేటటువంటిది. "మా ఊరిలో వేప చెట్టు ఉందయ్యా" అంటే "స్తంభంవేసి స్కూలు కట్టకూడదు" అంటారు. స్తంభం వేస్తే వేపచెట్టు పది అడుగుల లోపల ఉంటే నూరు సంవత్సరాలు

ఉంటుంది. "వేపచెట్టు వేయనే కూడదు" అని సిద్ధాంతం చేసినారు ఎందుకంటే 12 అడుగులు పోతే పగిలి పోతుంది, చిట్లిపోతుంది అనే భావంతో. కాబట్టి ఏఏ ప్రాంతానికి తగినట్టు – పెనుగొండలో గగనమహల్ కట్టినారు, మహమ్మదీయుల రాజుల కాలంలో. ఒక అడుగు కట్టె లేదు. అంతా ఇసుక, గార, దీనితోనే కట్టేటటువంటి ప్రయత్నం ఉంది అట్లానే డెవలప్‌మెంట్ డిపార్టుమెంటులో సిమెంట్ దిగుమతి చేయించి సిమెంటుతోనే కట్టించవలె అనేది భ్రాంత్తిగా తీసివేసి భవనం అంతా గారతోనే కట్టించవలె గ్రామాలలో ఉండేటటువంటి వారు గారతో కట్టిన ఇండ్లు నూరేళ్ళు ఇన్నూరేళ్ళు వరకు ఉన్నటువంటివి ఉన్నాయి. కనక ఏ గ్రామంలోనైనా కమ్యూనిటీ డెవలప్‌మెంటుకు గాని స్కూలుకిగాని గ్రామస్థులు "మేము కట్టించిఇస్తాము" అని చెప్పినట్లయితే వానిని ఎస్టిమేటు వేయించి "ఎస్టిమేటులో సగం మేము ఇస్తాము సగం మీరు ఇయ్యమని చెప్పేటటువంటిది ఐతే ప్రతి ఊరికి పది buildings ఎక్కువచేసే అవకాశం ఉంది అదిలేకుండా ఇంజనీరురావలె, ఇంజనీరు వచ్చినతరువాత ఒవర్సీర్ రావలె, వాడు ఇట్లాచేయవలె, కట్టె ఎక్కడనుంచో తీసుకరావలె, సిమెంటు తీసుకురావలె, గారతో కట్టేదానికంటె సిమెంటు తీసుకునివచ్చి ఒకటికి నాలుగు వేయమని ఇంజనీరు చెప్పిపోతే ఒకటికి ఎనిమిదివేసి కట్టేటటువంటి ప్రయత్నం జరుగుతున్నది కనుక లోకల్ డెవలప్‌మెంటువర్క్సు అనగా లోకల్‌గా పనిచేసేటటువంటివారికి జీవనోపాధికి ఉపయోగపడే వర్క్సు పెట్టవలెను. కాని ఇన్ని లక్షల రూపాయలు గ్రామాలలో ఖర్చుపెట్టి ఎక్కడో ఉండే కంపెనీలకు డబ్బు పంపించేటటువంటి ప్రయత్నం చేయకుండా లోకల్ డెవలప్‌మెంట్‌వర్క్సు యావత్తు అక్కడ ఉండే కూలినాలి జనానికి కూడ జీవనోపాధి వచ్చేటటువంటి ప్రయత్నంచేసి చక్కని మందిరాలు, అవసరమైన మందిరాలు కట్టించవలె. ఈ సందిగ్ధ సమయంలో ఏమయిపోయింది? అధికారులు వచ్చి ఉంటే "అనధికారులు చేసుకుంటాడులే" అని వారు ఇండ్లలోనో ఆఫీసులోనో కూర్చున్నారు. అనధికారులు, "చూతాంలే, వాడు వచ్చి అడిగినప్పుడు చేస్తాంలే" అనే టటువంటిది దీంట్లో ఉంది. సమితిలో ఆరు మాసాలుగా ఎక్కడిదక్కడ పని స్తంభించిపోయి, ఏమీ పనిచేయకుండా ఉండేది ఉంది కనుక కొంచెం శ్రద్ధాభక్తులతో పై అధికారులు, మంత్రిగారు, దీని లోతుపాతులు విచారించి ప్రజలలో ఉత్సాహమును కల్పించి పనిచేయవలసినదిగా ప్రార్థన చేస్తున్నాను.

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి): అధ్యక్షా, లోకల్ అడ్మినిస్ట్రేషను, ప్లానింగును కలిపి ఈ సంవత్సరమే మనం చర్చచేయడము ప్రారంభించాము. క్రిందటి సంవత్సరంవరకు లోకల్ అడ్మినిస్ట్రేషను వేరు ప్లానింగు వేరుగా చర్చించేవారము. అయితే లోకల్ అడ్మినిస్ట్రేషన్‌లో

ప్లానింగు శాఖకు సంబంధించి లెక్కవేస్తే పంచాయితీలు ఒకటి, మునిసిపాలిటీలు మరొకరికి వెళ్ళినాయి ఈ అంశము మాత్రం రెండింటికి సంబంధించిన ముందుగా మునిసిపాలిటీలను గురించి మనవిచేస్తున్నాను హైదరాబాదు ఆంధ్ర ప్రదేశ్ రాజధానిగా అయి మనమంతా యిక్కడకు వచ్చిన తరువాత హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషనులు జనం వచ్చినంతవరకు సౌకర్యములు జరగ లేదు. హైదరాబాదు, సికిందరాబాదు మునిసిపల్ కార్పొరేషనులు రెండింటిని ఏకీకరణ చేస్తామని ఇదివరకు మంత్రిగారు చెప్పారు ఎందువల్ల ఆలస్యం జరుగు తున్నదో బోధపడలేదు తొందరగా ఏకీకరణ చేయడం అవసరమని అభిప్రాయ పడేవారిలో నేను ఒకడను. తెలంగాణా ప్రాంతంలో ఉన్న డబ్బంతా తీసుకుని వచ్చి ఆ రోజులలో నైజాంగారు హైదరాబాదును సుందర నగరంగా తయారు చేశారు. ఇది middle class city గా మాత్రం లేకుండా పోయింది. ఆంధ్ర ప్రదేశ్ అంతా మధ్యతరగతి వర్గానికి సంబంధించిన నూతన కల్చర్ తో ఉంది గాని అచ్చం ఫ్యూడల్ కల్చర్ తో ఉన్నటువంటిది కాదు. అందువల్ల హైదరాబాదు నగరాన్ని మదరాసులో ఏ విధముగా అయితే ఆహారం వగైరాలు చౌకగా దొరుకుతాయో ఆ స్థాయికి తీసుకుపోవడానికి ప్రయత్నం చేయకపోతే ఆంధ్ర అభివృద్ధి పురోగమనం కాదు అందువల్ల ఈ నగరాన్ని పెంపుచేయడానికి ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధతీసుకోవాలి కార్పొరేషన్సువారికి కావలసిన సహాకారము ఇవ్వాలి ఆ విధముగా చేస్తారని ఆశిస్తున్నాను. మునిసిపల్ డ్రెయినేజ్ స్కీములకు ప్రభుత్వం priority యివ్వడంలో కొన్ని పట్టణాలకు ఇస్తున్నారు. దానిని గురించి complain చేయనక్కరలేదు. కొన్నిటికైనా ఇస్తున్నారని సంతోషం లేకపోలేదు. కాని మన ప్లానుల ప్రధానం rural plan. జిల్లా పరిషత్తులలో మునిసిపాలిటీల అభివృద్ధి మాత్రం ఏమీ లేకుండా ఉంది. దానికి ప్లాన్ లో కావలసిన పరిణామం గురించి రాష్ట్రవ్యాప్తంగా ఒక ప్లానింగు కమిటీ సమగ్రంగా చర్చచేసే అవకాశం కల్పించడం అవసరం. లోకల్ డెవలప్ మెంట్ అనే స్కీము గ్రామప్రాంతాలకు ఎట్లా అయితే అనువర్తించామో అట్లాగే మ్యునిసిపాలిటీలలో slum areas ను అక్కడ backward areas అన్నాం ఇక్కడ slum areas అంటున్నాం. అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందని చెబుతున్నాను. ఇళ్లకు ఇచ్చే సౌకర్యములున్నాయి. ఇది ప్లానింగు క్రిందకు వస్తుందో లేదో ఎవరికీ అర్థం కానటువంటి పరిస్థితిఉంది. కొన్ని ఊళ్ళలో అమాంతంగా ఇండ్లు కట్టేస్తారు. ఎట్లా వచ్చిందంటె, వచ్చిందంటారు. ఒకస్కీము, ఒక పద్ధతి లేకపోవడంవల్ల డెవలప్ మెంటు చాల నష్టం అవుతుంది. Housing scheme తో పాటు ఇంకొకటికూడా ఆలోచించవలసిన అవసరము ఉంది. పట్టణాలు పెరుగుదల అయే సందర్భంలో క్రిందటి తడవకూడ మనవిచేశాను. పట్టణాలు పెంపుదల అవుతూఉండగా కొంచెం ముందుగానే ఆ పట్టణాలకు

చుట్టుప్రక్కలనున్న భూములను notify చేసి ఉంచకపోతే తరువాత ధరవరల విషయం చిక్కువస్తుంది. ఎవరిఇష్టం వచ్చినట్లు వారు కట్టుకోవడం జరుగుతుంది. అందుచేత town planning కావాలి అన్నాను. Town planning ఉంది కదా అని మంత్రిగారు అనవచ్చు ఇది town planning కాదు ఏదో hotch-potch గా జరుగుతున్నది. ఇల్లు కట్టుకునేవాడికి ప్లానురాదు. అందుచేత ఇల్లు అభివృద్ధి కావడంలేదు. దానికి సంబంధించిన చిక్కులన్నీ పరిష్కారంచేసే విధం ఆలోచించకపోతే అభివృద్ధికాదు. ఒక్కొక్కసారి నాకు ఆలోచనవస్తుంది. ఇరవై ముప్పై సంవత్సరాల క్రితం ఆంధ్రదేశంలో ఉండే పట్టణాలలో ఇవ్వాళ వచ్చిన పెంపుదల చూస్తే మనం ఊహించలేనంత ఉంది. దానిని మనం అందుకోలేకపోతున్నాం దానికితగ్గ మనోభావం లేదేమో ననిపిస్తున్నది. దానికి తగ్గ విశాలమైన మనోభావంతో administration అందుకోకపోతే పెంపుదల మాత్రం జరుగదు, కుంటుపడిపోతుందని నా బాధ ఉదాహరణకు తల్లిగర్భంలో ఉన్నబిడ్డ చిన్నది కావచ్చు, పెద్దదికావచ్చు. పెద్దబిడ్డ 11 పౌనుల బరువుగలబిడ్డ తల్లి గర్భంలో ఉండగా ప్రసవవేదనపొందే మాదిరగా ఆంధ్రప్రదేశ్ ప్రసవ వేదన పొందుతున్నదేమో ననిపిస్తుంది. కాని మంత్రసానులు కొంపముంచుతా రేమోనని భయంగా ఉంది. అభివృద్ధి చాల జరుగుతున్నది, కాని, తల్లిని రక్షించ వలసిన అవసరం ఉంది. బిడ్డను ముందుగా రక్షించవలసిన అవసరముంది. బిడ్డ పోయినా తల్లిని రక్షించాలని ఆలోచించినట్లయితే మంత్రసాని గండంలేకుండా పోతుంది. కాని తల్లి గండం తప్పనట్లుంది.

అందువల్ల ఈ పరిస్థితులలో మార్పు తీసుకురావలసిన అవసరం వుంది ఎడ్మినిస్ట్రేషన్‌లో, ఎగ్జిక్యూషన్‌లో కావలసిన చొరవ లేకుండా పోతున్నదనీ, మనం పాతపద్ధతినే పోతున్నామని మనవిచేస్తున్నాను.

బస్తీల అభివృద్ధికి ఋణాలు ఇస్తామని చెప్పారు. చిన్న గ్రామాల అభివృద్ధికి ఋణాలు ఇచ్చేటప్పుడు నెపోటిజం చూపించవద్దని, వాటికి కూడ ఒక master plan తయారుచేసుకోవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను. మొత్తం ఆంధ్రప్రదేశ్ అంతటకు ఒకే master plan వుండినట్లయితే ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం ఆ plan ప్రకారం అభివృద్ధి చేసుకోవచ్చునని మనవిచేస్తున్నాను.

ఇక గ్రామసీమలకు సంబంధించి కొన్ని విషయాలను మనవిచేస్తాను, మనము డిసెంట్రలైజేషన్ ప్రారంభించాము. ఉన్న అవకతవకలను తొలగించి ప్లానింగును అమలుజరవాలని కోరుతున్నాము. దానిని అమలుజరపటానికి మనమందరం శాయశక్తులా ప్రయత్నించాలని కోరుతున్నాము. ఈ ప్లానింగును చూస్తుంటే పాత సామెత గుర్తుకు వస్తున్నది. ఒక వ్యక్తి ఒక దేవతను

ప్రార్థిస్తే ఆ దేవత ప్రత్యక్షమై ఒక్కటే మాట చెప్పింది, 'నాకు పని చెప్పకపోతే నిన్ను మింగుతాను' అని. ఏమిపని చెప్పాలో అతనికి అర్థం కాలేదు. ఇండ్లు కట్టమన్నాడు. భవనాలు కట్టమన్నాడు రాజ్యాలు కావాలన్నాడు. ఎన్నో కోరాడు. అన్నీ చేసింది. ఇక ఏమి చెప్పాలో అర్థం కాలేదు మింగుతుందని భయం వేసింది. అప్పుడు కుక్కతోక తెచ్చి సాఫ్ చేయమన్నాడు. ఆ వంకర ఎప్పటికీ పోలేదు. దేవతకు విసుగెత్తి 'నాకు పని చెప్పనక్కరలేదు. నేను వెళ్ళిపోతాను' అని చెప్పి వెళ్ళిపోయింది. అదేవిధంగా వుంది మన ప్లానింగు విధానం. ప్లానింగులో ప్రజలకు ఎన్నో ఆశలు చూపాము. 'నాదేశానికి సేవ చేసుకొనే అవకాశం నాకు వచ్చింది' అనే ఆత్మవిశ్వాసం వారిలో కల్గించాము. కాని దానిని నడపటానికి వున్న డిపార్టుమెంటు, మెషనరి ప్లానింగుకు సంబంధించిందికాదు. ఇందాక మనవిచేసిన ఆ మంత్రసానే మరల ఇక్కడకు వస్తున్నదని మనవిచేస్తున్నాను ఇప్పుడు వస్తున్న బ్లాక్ డెవలప్‌మెంటుకంటే ప్రకాశం గారు ఏర్పాటుచేసిన ఫిర్కా డెవలప్‌మెంటు సరైనదేమో ననిపిస్తున్నది. ఈ బ్లాక్ డెవలప్‌మెంటు ఉద్యోగులపై ఉద్యోగులను పెంచేయటం తప్పితే, **unemployment** కొంతవరకు తగ్గించినట్లే వున్నది తప్పితే అసలు ప్లానింగును పెంచుతున్నామా అని అనుమానం వేస్తున్నది 5 సంవత్సరాలలో ఏర్పాటు చేసే బ్లాకులకు అవసరమైన డబ్బుకు ఎస్టిమేట్స్ తయారు చేశాము. వీటిని **B. D. O.** చూస్తాడు. ఆ **B D. O** పైన పంచాయతిసమితి వుంటుంది. దానికి **B. D. O** వుండే స్థానంలో ఇప్పుడు **elected member** ను పెట్టారు. **Power** వారికి ఇచ్చామని చెబుతున్నాము. ఈవిధానం చూస్తుంటే **decentralization** అనేది **elect** చేసేవరకే కన్పిస్తున్నది కాని, **actual working** లో ఏమీ లేదని తెలుస్తున్నది. ఉదాహరణకు రాజుపాలెం బ్లాకుసంగతి చెబుతాను. ఆ బ్లాకులో ఇదివరకు ఉన్న **B. D. O.** ఏ సంవత్సరానికి ఏది అమలు జరపాలో దానిప్రకారం 3 సంవత్సరాలకు ఒకేసారి ఖర్చు చేశాడు. అతడు ఉత్సాహంతో పనిచేసి ఉండవచ్చు. కాని ఆ తరువాత ఎన్నికలు జరిగాక ఎన్నికైన వ్యక్తికి అధికారము వచ్చేటప్పటికి, పనిచేసినవారు ఆ వ్యక్తిని (ప్రెసిడెంట్)ను అడుగుతారు. ఆయన ఉన్న సమయంలో పనిజరగలేదు కనుక ఆయన డబ్బు ఇవ్వలేదు. దానివల్ల మిగిలిన పనులు ఆగిపోయాయి. కోళ్ళ పెంపకంకొరకు **hatching centres** పెట్టారు. వీటిలోనికి 34 వేలు ఖర్చుచేసి **hatching** మిషనులు తెప్పించారు. కాని వాటిని జిల్లాకలెక్టరు ఆర్డర్‌కు వ్యతిరేకంగా, బ్లాక్ డెవలప్ మెంట్ తీర్మానానికి వ్యతిరేకంగా ప్లానింగ్ ఆఫీసర్ 600 రూపాయలకు అమ్మేశాడు. 3 వేలు ఖర్చుచేసి అమెరికన్ **aid** నుండి తీసుకువస్తే ఇప్పుడు **centres** లేకపోవడం జరిగింది. మొన్న మేము ఢిల్లీ వెళ్ళినప్పుడు శ్రీ ఎస్. కె. డే. గారు అడిగారు "ఎంత **production** జరిగింది?" అని.

3 నెలల decentralization లో అధికోత్పత్తి ఎట్లాజరుగుతుందని నేను అడిగాను. "I want it" అని ఆయన అన్నారు. "Then there is a Production in the front. That is G. O. front" అన్నాను ఈనాడు కావలసినన్ని G. O. లు వస్తున్నాయి. ఈనాటి decentralization లో జిల్లాపరిషత్ ప్రెసిడెంట్ కు ఇన్షేటివ్ పోయింది. అట్లాగే Planning Officer లో B. D. O. లో పోయింది. ఎవరి ఇష్టంవచ్చినట్లు వారు కూర్చోటానికి అవకాశం వస్తున్నది. అందువల్ల గవర్నమెంటు centralized పద్ధతిని అవలంబిస్తున్నదని మనవిచేస్తున్నాను జిల్లాపరిషత్‌లకు అధికారాలు ఇచ్చినతరువాత Planning Work ఎక్కువ అవుతున్నది కనుక జాయింట్ కలెక్టరును వేశామని చెప్పారు అదొక ఆశ్చర్యకరమైన విషయం పనులు ఆలస్యం కాకుండా ఉండటానికి అతనిని వేశామని చెబుతున్నారు. Decentralization లో జిల్లాపరిషత్‌లకు 5 వేల వరకు అధికారం ఇచ్చారు. అయితే ఇంకా department చేయవలసిన works ఎన్ని ఉంటాయని అడుగుతున్నాను. Decentralize చేయాలనేదే ప్రభుత్వ ఉద్దేశం కావచ్చు. కాని మిషనరి పాత మిషనరి ఉండటంవల్ల ఆ గుర్రం నడవనీయటంలేదు. ప్రభుత్వం రౌతుగా ఉండి ఆ గుర్రం తంతుందేమోననే భయంతో కళ్ళెం బిగించి పట్టుకొంది. అందుచేత Planning లో ఉన్న system నంతా మార్చవలసిన అవసరం ఉంది. మనమీనాడు అయోమయ స్థితిలో ఉన్నాము. మొన్న నాగార్జునసాగర్ వద్ద శ్రీ రంగా రెడ్డిగారు చాల ఉత్సాహంగా మాట్లాడారు. "ఇదివరకు నాకు అనుమానం ఉంది. ఇంజనీరింగ్ ఎఫర్ట్‌లో లోపాలు లేవని నేను చెప్పటంలేదు. లోపాలు ఉన్నా ఈ work ను మనం చేయగలమనే ఆత్మవిశ్వాసం తీసుకువచ్చింది" అని అభిప్రాయం వారి speech లో కన్పించింది. మనరాష్ట్రంలో ఉన్న అభివృద్ధి కార్యక్రమాలను మనం చేసుకోవాలి. అందుకే నేను మరోమాటు Standing Committee ప్రెసిడెంట్‌గా జిల్లాకలెక్టరును తీసివేయటం చాలా అవసరమని మళ్ళీ చెబుతున్నాను. ఆ విధంగా చేయకపోతే జిల్లాపరిషత్ ప్రెసిడెంట్ కేవలం కాగితాలు చూచుకోవటం, జీప్స్‌లో తిరగటం తప్పితే ఇంకేమీ ఉండవు. Executive అతని చేతుల్లోకి మార్చాలని Third Five Year Plan ను రు. 60 కోట్లకు తగ్గించవద్దని మనవిచేస్తున్నాను.

*శ్రీ ఎన్. కె. లింగం (నందికొట్కూరు-రిజర్వుడు) : అధ్యక్షా, ప్లానింగు మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ డిమాండును నేను బలపరుస్తున్నాను. కాని ఈ డిమాండుకు సంబంధించినవి కొన్ని ముఖ్యమైన సూచనలను వారి దృష్టికి తెస్తున్నాను. ఈ ప్లాను ఈనాడు దేశమంతటా వ్యాపించింది. గాంధీగారు చెప్పిన విధముగ మన రాష్ట్రములో రామరాజ్యము చేయాలి. అధికారాలు

అన్ని పల్లెప్రజలకు అప్పజెప్పాలని చెప్పియున్నారు. అదేవిధముగ ఈనాడు ఆ సిద్ధాంతాలమీద మన రాష్ట్రములో ఒక ప్రణాళికను రూపొందించుకున్నాము. కాని మంత్రిగారి దృష్టికి ఒక్క విషయమునుగురించి తేదలచుకున్నాను మనకు ఈనాడు పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులు ఏర్పడినవి కాని హరిజనులు ఆశించిన విధముగ ఈ ప్రణాళికను తయారుచేయకపోవడమువల్ల మా ఆశలు నిరాశలైనవి ఎందుకంటే ఈ చట్టమును శాసనసభలో ప్రవేశపెట్టినప్పుడు హరిజనులకు గిరిజనులకు ఈ సమితులలోను, పరిషత్తులలోను ఉండే రిజర్వుడు స్థానములు పోతాయేమోనన్న భయముచేత ఆచట్టమును ఆనాడు ప్యాసుచేసేటప్పుడు మేము వ్యతిరేకించలేకపోయినాము. కేంద్రప్రభుత్వమువారు ఇప్పటికి పదిసంవత్సరములుగా కొన్ని రిజర్వుడు స్థానములు హరిజనులకు, గిరిజనులకు ఎసెంబ్లీలోను, పార్లమెంటులోను కొన్ని స్థానములు ప్రత్యేకించారు. ఈ సభలలో కేటాయించిన విధముగ పంచాయితీ సమితులలోను, జిల్లా పరిషత్తుల లోనుకూడ హరిజనులకు, గిరిజనులకు రిజర్వుడు స్థానములు కేంద్రప్రభుత్వము వారు కేటాయించకపోవడమువల్ల మాకు చాలా బాధకరముగ నున్నది పూర్వము జిల్లాబోర్డులు ఉన్నప్పుడు మూడు రిజర్వుడు స్థానములు ఇచ్చారు. ఈ రోజున వాటిని ఎనిమిది స్థానములకు పెంచారు. ఆనాడు నిజమైన కాంగ్రెసు భక్తులు అయిన పిడతల రంగారెడ్డిగారు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులుగా ఉండడమువల్ల ఎన్నడును రాలేనటువంటి మెంబర్లు 8 మందికూడ హరిజనులే వచ్చారు. ఇందులో ముగ్గురు హరిజనస్త్రీలుకూడ ఉన్నారు వారు ఆదర్శప్రాయముగ జైలుకు వెళ్ళినవారు. కాంగ్రెసు సిద్ధాంతాలను అమలు జరిపే అలాంటివారు మన రాష్ట్రములో ఎక్కువమంది లేరని నేను చెబుతున్నాను. కాని ఈనాడు జిల్లాపరిషత్తులలోను, పంచాయితీ సమితులలోను హరిజనుల జనాభానుబట్టి అయినా తగినన్ని రిజర్వుడు స్థానములను ఇవ్వలేదని మనవిచేస్తున్నాను. ఇప్పటికైనాసరే, ఈ చట్టమును హరిజనుల జనాభాకు తగిన స్థానములు కేటాయించటానికి వీలుగా సవరింపజేయాలని కోరుతున్నాను. తరువాత Members ను co-opt చేసిన విషయముకూడ మీ దృష్టికి తెస్తున్నాను. మా నందికొట్కూరు తాలూకాలో అనేకమంది M A. ప్యాసు అయినవారు B. A. ప్యాసు అయినవారు, వకీలుపని చేసేవారు, మేధావులుగా ఉన్నవారు మా హరిజనులలో ఎంతో మంది ఉన్నారు. అందులో చాలామంది దేశసేవలో మునిగితేలుతున్నటువంటి హరిజనులు, గిరిజనులుకూడ ఉన్నారు. అలాంటి వారినైనను co-opt చేయకపోవడము చాలా విచారకరముగ నున్నది ఆ విధముగ చేయకుండా ఎవరినో, దేశసేవ అంటే తెలియనివారు, కనీసము కుర్చీలలో కూర్చునే అర్హత, తాహతు లేనటువంటివారిని co-opt చేసియున్నారు. పైగా co-opt చేసిన వారిలో ఇద్దరు క్రైస్తవ మతమునకు

చెందినవారు. నా సోదరసభ్యుడయిన సుబ్బారావుగారుకూడ చెప్పారు. కుర్చీలలో కూర్చొనటానికి తాహతులేనటువంటివారిని నా తాలూకాలో నా నియోజకవర్గములోనివారిని co-opt చేశారు ఇలాంటిది జరిగినదంటే, దీనికి కారణము power politics అని మాత్రము చెప్పగలను. ఆ నాడు power politics కు అతీతులైన నిజమైన కాంగ్రెసువాది, దేశసేవాతత్పరుడు అధికారములో ఉండడము వల్ల యిలాంటి అన్యాయములు జరగలేదు. కాని యీనాడు జరిగినవి. ఇది హరిజనులకు ఎంతో విచారకరమైన విషయముగ కనబడుతున్నది. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వము ఏది చేయదలచుకున్నా చేయగలదు, చేయవచ్చు కాబట్టి ఈ cooption ను రద్దుచేసి మా హరిజనుల జనాభానుబట్టి ఎన్ని రిజర్వుడు స్థానములు రాగలవో అన్ని స్థానములు కూడ రావటానికి వీలుగా ఈ చట్టమును వెంటనే సవరణ చేయించవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. ఇదివరకు ప్రభుత్వ యాజమాన్యముక్రింద ఎక్కువగ Secondary Schools లేవు. కాని ఇప్పుడు జిల్లా పరిషత్తు అధ్వర్యముక్రిందికి చాలా వచ్చినవి. అందులో చదువుకొనేవారు చాలా మంది పేదవారు. Special fees ను కూడ కట్టుకోలేనంతటి పేదవారు. Special fees కట్టలేక విద్యాభ్యాసము మానుకోవలసిన పరిస్థితి అనేక మందికి ఏర్పడినది. ఈ మధ్య మా జిల్లా పరిషత్తులో హరిజన గిరిజనాభిమానము ఉన్న పెద్దలందరు చేరి హరిజన, గిరిజన విద్యార్థు లందరికీ ఈ special fees ను తీసివేసినట్లుగా ఒక తీర్మానమును చేసియున్నాము. అందుకోసము 8, 10 వేల రూపాయలు కేటాయించబడినవి. ఈ తీర్మానము తెచ్చి ప్యాసు చేసినందులకు జిల్లా పరిషత్తు అధ్యక్షుల వారిని అభినందిస్తున్నాను. ఇదిగాక Elementary Schools లో చదివే బాల బాలికలు ఎక్కడినుంచో చుట్టుప్రక్కల గ్రామాలనుంచి వచ్చి చదువుకుంటున్నారు. మధ్యాహ్నము వేళయందు వారికి భోజనవసతులు లేవు వారికి అలాంటి వసతులు కూడ కల్పించారు. ఇంతేకాకుండా మా జిల్లా పరిషత్తులో special fees తీసివేశాము కాబట్టి రాష్ట్రములో ఉన్న జిల్లా పరిషత్తుల యాజమాన్యము క్రింద ఉన్నత పాఠశాలలలో చదువుకుంటున్నవారికి ఈ special fees తీసివేయమని ఇతర అన్ని జిల్లా పరిషత్తులకు కూడ ఉత్తరువు చేయమని మంత్రిగారిని కోరుతున్నాను.

తరువాత loans విషయమును గురించి ఒక్క విషయము చెప్పవలసి యున్నది. Loans కొరకు దరఖాస్తులు చేసినవారికి శాంక్షనుచేసిన loans లో నూటికి 30 శాతము మాత్రమే చేరుతున్నది. Loans అనేవి Co-operative Department వారు యిస్తున్నారు, Harijan Welfare Department వారు, రెవిన్యూ డిపార్టుమెంటువారు, బావుల సబ్సిడీ, తక్కావి వగైరా

అప్పులు ఇస్తున్నారు. దరఖాస్తుదార్లకు మిగిలిన 70% loan ఎందువల్ల చేరడము లేదో విచారించటానికి మంత్రిగారు శ్రద్ధతీసుకోవాలని అంటున్నాను.

తరువాత ఆరోగ్యశాఖను గురించి ఒక్క విషయము మంత్రిగారిదృష్టికి తెస్తున్నాను. మా జిల్లాలో కర్నూలునుంచి శ్రీశైలమునకు పోయే ట్రంకు రోడ్డు ఉన్నది ఆరోడ్డుపైన తారువేశారు. ఆరోడ్డు పొడుగునా ప్రతి అయిదు ఆరుమైళ్ళకు ఒక హాస్పిటలును ఏర్పాటు చేశారు. కాని అందులో పనివారు లేరు. రైళ్ళను, పట్టణములను, టోపీలు పెట్టుకున్న దొరలను, మంచి జాకెట్లు తొడుగుకుని, మంచి చీరెలు ధరించిన స్త్రీలను ఈ నాటి నాగరికతలో ఉన్న జనాలను ఇంతవరకు చూడటానికి వీలు కాని పరిస్థితిలో ఉన్న కొండజాతివారు అక్కడ శ్రీశైలము ప్రాంతములో ఉన్నారు ఆ గిరిజనులకుగాని, హరిజనులకు గాని అందుబాటులో తగినంత దగ్గరగా హాస్పిటల్సు లేవు ఒక వేళ పెట్టినను అక్కడికి బాగుగ డాక్టరుపరిక్ష వ్యాసుఅయిన వారు పట్టణములలో పెరిగిన వారు పోరు ఈ రోజులలో హాస్పిటల్సు ఏర్పాటుచేసిన చోట్లలో ప్రభుత్వము వారు కాలేజీలలో చదువుకుని వచ్చిన 18, 20 సంవత్సరముల వయస్సుగల స్త్రీలను, పురుషులను అక్కడికి వేస్తున్నారు కాని వారు అంతదూరము రావడములేదు ఎందుకురారు అని ఒకస్త్రీని అడిగాను. నాకు జవాబు చెప్పడములో మాకు అక్కడికి బస్సు పోదు. నడచి పోవాలంటే మాకు కష్టము, జీపుపోదు. మధ్యమధ్య వాగులు నదులు ఉంటే దాటిపోవటానికి వీలులేదు, అందువల్ల రాజాలము అని చెప్పింది ఏమైనను పోగలిగినవారే పోతున్నారు. పోగలిగిన చోట్లకే వారు పోతున్నారు కాని పల్లె ప్రాంతాలకు మాత్రము రావడము లేదు అలాంటి పరిస్థితులలో ఆ హాస్పిటల్సు సంగతి ఏమికావాలి? ఒక ఉదాహరణ చెబుతాను. నన్నవేశమునుంచి ఆత్మకూరువరకు ఒక బరవాసి పోతుంది. అది సుమారు ముప్పై పల్లెలను వేరు చేస్తుంది సంవత్సరములో ఆరుమాసాల వరకు అటువారు ఇటు, ఇటువారు అటు పోవటానికి వీలుండదు. ఒకానొక వేళయందు ఎవరైనా గర్భిణీ స్త్రీ కనటానికి నెప్పులుపడుతూ ఉన్న సమయములో ఆమెను మంచముమీద యివతలకు చేరవేయవలసి ఉంటుంది. ఆమెను ఇవతలకు తెచ్చేలోగా, ఆమె బిడ్డను కంటుంది. ఆ పరిస్థితిలో ఆమెయొక్క ఆరోగ్యమును కాపాడేవారు ఎవరు? ప్రభుత్వము అలాంటి చోట్లలో తగిన సౌకర్యాలు చేయవలసియున్నది. కాబట్టి ప్రభుత్వమువారు యీలాంటి ఇబ్బందులు పల్లెసీమలలో ఉంటూ ఉన్నవి గనుక, ప్లానింగు డిపార్టుమెంటు ద్వారా ముందుగా పేదవారికే transport సౌకర్యాలు అనండి, విద్యా సౌకర్యాలు అనండి, వైద్య సౌకర్యాలు అనండి, రోడ్ల సౌకర్యాలు అనండి ఇలాంటి సౌకర్యాలు చేయించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. నూటికి

నూరు పాళ్ళు ప్రజానీకానికి అందుబాటులో ఉండేటట్లు ఏర్పాటుచేయవలసిందిగా కోరుతున్నాను ఈ ప్లానింగు డిపార్టుమెంటు ఏర్పాటుచేయబడి ఇప్పటికి పది సంవత్సరములు కావచ్చింది అయితే ఇంతవరకు జరిగిన అభివృద్ధి కార్యములు ఏమిటి? ఎన్ని గ్రామాలలో ఎన్ని బావులు త్రవ్వించారు? ఇంకా ఎన్ని త్రవ్వించవలసినవి ఉన్నవి? ఎన్ని latrines కట్టించారు? ఈ ప్రణాళిక క్రింద జాబితా ఎంతవరకు తయారుచేశారు? అని ఒక Development Officer ను అడిగాను. తరువాత ఒక గ్రామమును తీసుకుని ఆ గ్రామంలో ఉన్న జనాభా ఎంత? ఆ గ్రామానికి ఎన్ని సార్లు పోయివచ్చారు? ఆ గ్రామములో ఏమేమి పనులు చేశారు? ఇంకా చేయవలసినవి ఏమి ఉన్నవి? అని ఇలాంటి వివరాలు అడిగితే, అందులో ఒక్కటి కూడ చెప్పలేని స్థితిలో ఉన్నారు. అలాంటి Development Officers జీతాలు తీసుకుంటూ యీ రోజున కూడ ఉన్నారంటే, ఇందులో ఆశ్చర్యమేమీ లేదు ముఖ్యమంత్రిగారు అనుభవశాలురు. 250 మంది జనాభా కలిగిన ఒక చిన్న గ్రామములో జన్మించారు గాంధీగారి సిద్ధాంతాలను అమూల్యంగా తు, చ. తప్పకుండా అమలుజరిపించేవారు. వారు ఈ డిపార్టుమెంటును చేతిలో పెట్టుకుని ఉన్నారు గనుక, ఈ డిపార్టుమెంటు ద్వారా జరిగే కార్యక్రమాలను ఒక కమిటీ సహాయముతోనో, లేకపోతే స్వరాజ్యముకొరకు jail కు పోయినవారు, అలాంటి political sufferers తోనో ఒక కమిటీని వేసి వారిద్వారా యీ కార్యక్రమాలు జరిపించినట్లయితే, మన దేశములో పేదవారి దారిద్ర్యము అయినా పోగొట్టటానికి వీలు అవుతుందేమోనని ఆశిస్తున్నాను. ఆ కమిటీలో వేసేవారిని ఆర్థిక స్వాతంత్ర్యము కోసము, మానసిక స్వాతంత్ర్యముకోసము పోరాడినవారిని వేయడము మంచిది. ముఖ్యమంత్రిగారు ఈ సూచనను ఆమోదిస్తారని ఆశిస్తూ, నాకు ఈ అవకాశం యిచ్చినందులకు అధ్యక్షులవారికి నా ధన్యవాదములు అర్పిస్తున్నాను

*శ్రీ కె. పున్నయ్య (చీపురుపల్లి-రిజర్వుడ్): అధ్యక్షా, మంత్రిగారు అన్ని వివరాలతో సుదీర్ఘమైన note యిచ్చినందుకు నా అభినందనలు తెలియజేస్తున్నాను. Plan ప్రకారం అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించాలనే దానిలో ఎవరికీ వ్యతిరేకమైన అభిప్రాయం లేదు. ఆవిధంగా జరగవలసినదే. దినదినము ఈ కార్యక్రమములు అభివృద్ధిచెందుతూ ఉన్నాయి. ఈ కార్యక్రమాలను యథోచితంగా అభివృద్ధి పరచాలనే ఉద్దేశ్యంతో జిల్లాపరిషత్‌లను, పంచాయితీలను ప్రభుత్వంవారు ఏర్పాటు చేయడం చాల సమంజసంగా ఉన్నది. వాటిద్వారా ప్రజలలో చైతన్యం బాగా వికసితం అయినది. ఈ కార్యక్రమాలలో ప్రత్యేక శ్రద్ధ కూడ చూపుతూ ఉన్నారు. జిల్లా పరిషత్‌లు సమితుల కార్యక్రమాలగురించి రెండు విషయాలు చెప్పదలచుకున్నాను. సమితులు

ఏర్పాటు అయినాయి. ప్రత్యేకమైన నిధిని ఏర్పాటుచేసి గ్రామ పురోభివృద్ధికి కార్యక్రమాలన్నీ సమితులే నిర్వహిస్తూ ఉన్నాయి. Non-block areas కొన్ని ఉన్నాయి Non-block areas ప్రక్కన ఉన్న సమితులలో కార్యక్రమాలు ఏవిధంగా అభివృద్ధి చెందుతున్నాయో, అంత ఉత్సాహంతో కార్యక్రమాలను నిర్వహించాలనే అభిప్రాయం non-block areas లో వాళ్ళకు కూడ ఉన్నది. వాటిని నిర్వహించవలసిన బాధ్యత జిల్లా పరిషత్తు వారిపై ఉన్నదని చట్టం చెపుతూ ఉన్నది జిల్లాపరిషత్తువారికి non-block area లో కార్యక్రమాలు నిర్వహించేందుకు తగిన సౌకర్యాలను ప్రభుత్వం చేకూర్చుతూ ఉన్నదా అని పరిశీలించినట్లయితే మాకు ఉన్న అనుభవాన్నిబట్టి అంతటిస్థోమతను ప్రభుత్వం జిల్లా పరిషత్తుకు కలిగిస్తున్నట్లు కనబడదు Minor Irrigation works, agricultural activities మొదలైన కార్యక్రమాలను సమితివారు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాలన్నీ non-block area లో కూడ నిర్వహించబడాలి వాటన్నిటిని జిల్లా పరిషత్తువారు చేయాలి. స్థానికంగా అక్కడ అవసరమైన కార్యక్రమాలు ఏమిటో ఆ areas కు సంబంధించిన representatives జిల్లా పరిషత్ చైర్మనుగారికి సెక్రటరీగారికి చెబితే ఆర్థికస్థోమతును బట్టి ఆలోచిస్తాము, L D. Works కార్యక్రమం మాత్రం కొనసాగించబడుతుందని జవాబుచెబుతున్నారు దీనివల్ల వారియొక్క ఉత్సాహం సన్నగిల్లిపోతున్నది Non-block areasలో ఎన్నుకోబడిన ప్రతినిధులు, అక్కడిప్రజలు చూపుతున్న ఉత్సాహానికి, శ్రద్ధకు తగినట్లుగా జిల్లాపరిషత్ కార్యక్రమాలను అమలు జరపలేకపోతున్నదనే విషయాన్ని ప్రభుత్వంవారు గమనించాలి క్రమపద్ధతి ననుసరించి ఆ area లలో కూడ సమితులు ఏర్పాటు జరుగుతాయి అంటే, ప్రతి జిల్లాలో non-block areas లో కూడ సమితులు ఏర్పడడానికి 4 సంవత్సరాలో, 5 సంవత్సరాలో పడుతుంది ఆ areas నుంచికూడ representatives జిల్లాపరిషత్‌కు వస్తున్నారు. వారు తెలియజేసిన కార్యక్రమాలను ఎప్పుడో అమలుచేస్తాము అని చెపుతున్నారు. School buildings, road construction, Agricultural Production విషయము, విద్య, Communications మొదలైన కార్యక్రమాల విషయమై ప్రభుత్వంవారు ఏమి చేయదలచుకున్నారు? జిల్లాపరిషత్‌ల యొక్క finances విషయంలో ప్రభుత్వంవారు శ్రద్ధ చూపుతున్నందుకు సంతోషపడుతున్నాను. statement లో వివిధమైన కార్యక్రమాల కొరకు కొన్ని లక్షల రూపాయలు ఇస్తున్నట్లు, అదే మాదిరిగా equalization fund అని జిల్లాపరిషత్, సమితుల కార్యక్రమాల కొరకు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. చాల సంతోషం. Finances విషయములో ప్రభుత్వంవారు చాలశ్రద్ధ తీసుకుంటున్నారు. అది చాల సమంజసమైన ధోరణే. కాని ఆ ప్రాంతాలలో కార్యక్రమాలు చేయుటకు ఇది ఎంత

వరకు సరిపోతుందో కూడ ప్రభుత్వంవారు ఆలోచనచేయాలి. ఇటీవల శ్రీకాకుళం జిల్లాపరిషత్‌కు ఒక సూచన వచ్చింది "మాకు ఒక క్లార్క్‌నో లేక ఇద్దరు ముగ్గురు ప్రభుత్వానికి సంబంధించిన సిబ్బందిని ఏర్పాటు చేయండి. వారు Preliminary Enquiry జరిపించి, ఆ విషయాలన్నీ జిల్లాపరిషత్ వారికి తెలియ జేస్తూఉంటారు" అని Non-block areas లో ఉన్న representatives చెప్పారు. ఆ విధంగా ఒకరిద్దరు క్లర్క్‌ను గాని లేక B. D. O. rank లో ఒక officer ను గాని వేసేందుకు అవకాశం ఉన్నదో, లేదో ప్రభుత్వంవారు యోచనచేయాలి. ఆ విధంగా ఏర్పాటుచేసి preliminary enquiries పూర్తిచేసి అక్కడ కొంత పని జరిపించేందుకు పూనుకోవాలని ప్రభుత్వంవారిని కోరుతున్నాను Equalization fund విషయమై ప్రభుత్వంవారు ఒక అభిప్రాయాన్ని తెలియజేశారు.

It is also eslimated to cost R. 65 lakhs per annum and full amount has been provided in the next year's budget. Out of this amount of Rs. 65 lakhs, Rs. 35 lakhs are proposed to be ear-marked for drinking water supply scheme in rural areas.

ఇది చాల సమంజసమైన కార్యక్రమము ముఖ్యంగా వెనకబడిన పంచాయితీలకు ఆర్థిక స్థోమతును కలగజేయడం మాత్రమే కాకుండా అక్కడ drinking water wells త్రవ్వించడం వంటి కార్యక్రమాలను నిర్వహించేటందుకు యిది ఉపయోగపడుతుంది ఇది నిజంగా చాల సంతోషించదగ్గ విషయము. ఇటు వంటి కార్యక్రమాలను యితోధికంగా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఇదివరకు జిల్లాబోర్డువారు అక్కడ ఉన్న పరిస్థితులను బట్టి 20 మైళ్ళు, 15 మైళ్ళ రోడ్లను వేసేవారు. ఇప్పుడు సమితి కార్యక్రమాలు చూసినా, జిల్లా పరిషత్ కార్యక్రమాలను చూసినా 20 మైళ్ళ రోడ్లుగాని 15 మైళ్ల రోడ్లుగాని నిర్మించేటందుకు పూనుకుంటున్నట్లు కనబడడంలేదు. ఆవిధమైన ఏర్పాటు ఉన్నదో లేదో, ప్రభుత్వంవారు ఖచ్చితంగా చెప్పాలి. Village road scheme గురించి ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారు. ప్రతి గ్రామానికి 2 మైళ్లురోడ్లు ఉంటే చాలదు. 20 మైళ్ళ పొడవుగల పెద్దపెద్ద రోడ్లను ఎందుకు నిర్మించకూడదు ? ఇదివరకు Highways department వారు గాని, జిల్లాబోర్డువారుగాని ఆ కార్యక్రమం నిర్వహిస్తూ ఉండేవారు. ఇప్పుడు ఆ కార్యక్రమం ఎందుకు చేయబడడంలేదో నాకు అర్థంకావడం లేదు. Highways వారిని అడిగితే ఇటువంటి కార్యక్రమాన్ని సమితులుగాని, జిల్లాపరిషత్ వారుగాని చేయాలి. ఇవన్నీ వారే నిర్మించాలి అని చెబుతున్నారు. అంత పెద్దరోడ్లను జిల్లా పరిషత్ వారు ఏర్పాటుచేసే అవకాశం లేదని వారు చెబుతున్నారు. ప్రభుత్వంవారు ఈ విషయాన్ని స్పష్టం చేయాలి.

జిల్లా పరిషత్ సిబ్బంది యొక్క వ్యవహారాలుచూస్తే coordination ఎక్కడా కనబడకుండా ఉన్నది శ్రీకాకుళం జిల్లాలో Special D E O. గారు ఉన్నారు. Secretary గారు ఉన్నారు. వారిలో coordination లేక పోవడంవల్ల జీతాలు లేకుండా teachers suffer అవుతున్నారు Secretary గారు తనకే అధికారం ఉన్నదని వారు చెబుతున్నారు. నేను special D.E O గా ఉన్నాను Cheque లు issue చేసే అధికారం నాకు లేకపోతే ఎలా ? అని వారు ఏదో చిన్న protest తెలియజేస్తున్నట్లుగా కనబడుతున్నది

ఈవిషయమై డిపార్టుమెంటువారికి తెలియజేసి ఉన్నాము. దానిమీద ఇంత వరకు స్పష్టీకరణ రాలేదు రేపు 12 వ తేదీన ఈ Chairmen యొక్క సమావేశము జరుగనున్నది మంత్రిగారుకూడ వెళ్ళబోతున్నారు ఈ విషయమై ప్రత్యేకంగా ఆలోచించి administrative difficulties ను సాధ్యమైనంత వరకు solve చేసేందుకు పూనుకోవాలని కోరుతున్నాను

చైర్మన్ wholetime worker గా పనిచేస్తున్నారు వారు తిరుగుటకు ఒక జీప్ యిచ్చారు. కాని వారు Wholetime worker గా పనిచేస్తున్నప్పుడు honorarium ఎందుకు యివ్వకూడదు? మంత్రులకు honorarium ఉన్నప్పుడు జిల్లా పరిషత్తు అధ్యక్షునకు ఎందుకు ఉండకూడదో ఆలోచించాలి వారు 24 గంటలు పనిచేయవలసిన అవసరం ఉన్నది అదే ఆఫీసులో కూర్చొని files చూడాలి కార్యక్రమాలు నిర్వహించాలి, దేశంఅంతా తిరిగిరావాలి Daily batta ఏర్పాటు చేసినంతమాత్రాన సరిపోదు. Honorarium కూడ యిచ్చేందుకు ఆలోచించాలి. ఒక advocate అధ్యక్షుడుగా ఎన్నిక అయితే, ఆయన పనులన్నీ విడిచిపెట్టి ఇలాంటి బాధ్యతలు నిర్వహించాలంటే ఆయన ఆర్థిక స్తోమతకూడ చూడాలి. ఈ సందర్భాలన్నీ ఆలోచించి honorarium నిర్ణయించవలసిన అవసరం ఉన్నదని మనవిచేయుచున్నాను.

స్టేండింగ్ కమిటీస్ గురించి· ఒక్కొక్క స్టేండింగ్ కమిటీకి 7 గురు సభ్యులు ఉండాలని ఏర్పాటు చేసుకొన్నాము. ఒక్కొక్క సమితిలో 60 మంది వరకు సభ్యులు ఉంటారు. అయిదు స్టేండింగ్ కమిటీస్ ఉంటే 35 మంది సభ్యులకు అవకాశం ఉంటుంది. మిగతా సభ్యులను eliminate చేయవలసిన పరిస్థితి ఏర్పడుతోంది. రెండుమూడు స్టేండింగ్ కమిటీస్ కలిపి ఒకటిగా పెడుతున్నారు. ఇట్టి స్టేండింగ్ కమిటీస్‌ను విస్తరింపజేసి ప్రతిఒక్క సభ్యునికి స్థానం ఉండేటట్లు చూడాలి. ఈ విషయమై ప్రభుత్వానికి తెలియజేసినప్పుడు ప్రస్తుతానికి విస్తరింపచేయవలసిన అవసరంలేదు. కాబట్టి ఉన్నదానితో సంతృప్తిపడమని చెబుతున్నారు. ముఖ్యంగా ఎడ్యుకేషన్, సోషల్ వెల్ఫేర్ ఇటువంటివి మూడు నాలుగు కలిపి ఒక స్టేండింగ్ కమిటీని ఏర్పాటుచేశారు. ఈ Social Wel-

fare కు సంబంధించిన కమిటీలో women representative ఉన్నారో లేదో ఆలోచించుటలేదు, హరిజన్ ప్రతినిధి ఉన్నారో, లేదో ఆలోచించుటలేదు. ఒక్క మెంబరు ఉంటే సరిపోతుందా? అక్కడ స్థానికంగా ఉన్న హరిజన ఎం.ఎల్.ఎ కు ఆ స్టెండింగ్ కమిటీలో స్థానము లేనప్పుడు ఈ హరిజన వెల్ఫేర్ విషయమై ఏ విధంగా ఆలోచించడానికి వీలు అవుతుంది? రాష్ట్రంలో ఉన్న జిల్లా హరిజన వెల్ఫేర్ కమిటీస్‌ను ప్రభుత్వం రద్దుచేయబోతున్నది. రద్దుచేసినప్పుడు వారి విషయాలు ఎవరు చర్చిస్తారు? ఈ సోషల్ వెల్ఫేర్‌కు సంబంధించిన Standing Committees చర్చించాలి కదా? అటువంటప్పుడు వారికి సంబంధించిన representatives ఉన్నారా లేదా అనేది గమనించాలి వీలుంటే ఈ స్టేండింగ్ కమిటీస్‌ను విస్తరింపజేయుట అవసరం ఇటువంటి administration వ్యవహారాలు చాల ఉన్నవి విమర్శలు చాలవస్తున్నవి. Wastage విషయమై చూస్తే N E S Schemes పట్ల అధికంగా దుబారా జరుగుతోందనే ఆరోపణ ఉన్నది ఈ విషయమై కనీసం Estimates Committee వారైనా విచారణ చేసి ఒక అభిప్రాయాన్ని తెలియజేయాలని మనవిచేస్తున్నాను.

మూడవ ప్రణాళిక విషయమై ఎవరో ఎక్కడో కొంత మంది కూర్చునో లేక చిన్న సబ్-కమిటీస్ కూర్చొనో, అభిప్రాయాలు తెలియజేసినంత మాత్రాన సరిపోదు. మన రాష్ట్రానికి సరిపోయే ఒక బ్రహ్మాండమైన ప్రణాళిక విషయం మనము చర్చించాలి ఒక చిత్తు ప్రణాళిక తయారుచేసి అసెంబ్లీ సభ్యుల ఎదుట పెట్టి, మన ఆర్థికస్తోమత ఏమిటో, అవసరాలు ఏమిటో, అన్నింటి మీద సమగ్రంగా చర్చ జరిపి వారి ఆమోదముతో మూడవ ప్రణాళిక తయారుచేయవలెనని కోరుతూ విరమిస్తున్నాను.

***श्री एस्. कासीराम :** मिस्टर स्पीकर सर। यहां दो चार दिन से इस डेवलपमेन्ट के बजेट पर काफी चर्चा हो रही है। मै आदिलाबाद जिले के बारे में कहूगा जो बहुत ब्याकवर्ड है। उसमें एक उटनूर ताल्लुका घने जगलो और पहाड़ो से भरा हुआ है। इस तरह से आसिफाबाद भी घने जंगलो का इलाका है। उटनूर ताल्लुके में २७ लाख रुपये की गुंजाइश का मल्टी परपज एन. ई. एस. ब्लाक कायम किया गया। लेकिन वहां जितना रुपया जिस तरह से खर्च किया जाना था नही किया गया। उटनूर ताल्लुके के जंगलो और पहाड़ी इलाके के आदिवासियो की सामाजिक और आर्थिक परिस्थिति बहुत ही गिरी हुई है। उनकी उन्नति के लिये पहाड़ो में सडकें बनाना ज़रूरी है क्यो कि सांस्कृतिक और आर्थिक उन्नति में सडकें बहुत महत्व रखती हैं। इसलिये मै कहूंगा कि सरकार वहां सड़के बनाने की ओर विशेष ध्यान दे। मैं यह भी कहूंगा कि वहा आदिवासियों की आर्थिक परिस्थिति साहुकारो के अनुचित व्यवहार के कारण बहुत ही गिरी हुई है। इसलिये आदिवासियो के जीवन स्तर को उठाने के लिये प्रयत्न करना जरूरी है। आदिवासियो की कृषि की उन्नति के लिये वहाँ एक बुलडोजर यूनिट कायम करना चाहिये क्योंकि पहाड़ी इलाका

होने के कारण वहाँ भूमि आसानी से सपट नहीं होती। ऊँच नीच के कारण पैदावार में काफी कमी होती है। उटनूर तालुका में अन्दरून महसूरा इलाका भी है। वहाँ बड़े बड़े तालाब भी है जिनसे काफी तरी काश्त हो सकती है। और जंगल की भी हिफाजत रह सकती है। उटनूर तालुके को फारेस्ट विलेज बनाया जाय तो फारेस्ट विलेज के बसने वाले लोग उस जंगल की हिफाजत करना उनका फर्ज होता है तालुक उटनूर में २६ तालाब है। उन तालाबों को अच्छा बना दिया जाये तो तालुके उटनूर की उन्नति हो सकती है।

मै ज़्यादा नहीं बोलना चाहता। मुझे जो अपने विचार हाउस के सामने रखने का अवसर दिया गया है मै उसके लिये स्पीकर साहब का शुक्रिया अदा करता हूँ।

***श्री रंगनाथ राव :** स्पीकर सर। मै खास तौर पर लोकल एडमिनिस्ट्रेशन के सिलसिले में कुछ सूचनाएँ आपके द्वारा मिनिस्टर साहब के सामने रखना चाहता हूँ। आप जानते है कि आंध्र प्रदेश की पापुलेशन का 1/6 भाग सिटीज और टाउंस मे रहता है। यहाँ एक दो दिन से जो चर्चा हो रही है उसमें रूरल एरिया पर ही ज़्यादा जोर दिया गया है। हमारे प्रदेश में तकरीबन ५०, ६० लाख लोग शहरो ही में रहते है। इस नुक्ते नजर से आप देखिये कि हमारे प्लान्स में फस्ट फाइव इयर प्लान मे या सेकन्ड फाइव इयर प्लान में शहरों पर कहा तक ध्यान दिया गया है। मै समझता हूँ कि हैदराबाद और सिकन्द्राबाद के शहरो को छोडकर बाकी शहरों पर और विशेष कर तेलंगाना के शहरो पर कोई तवज्जोह नही दी गई है और उनको बिलकुल नगलेक्ट किया गया है। आप देखिये कि शहरों में पवलिक को जो एमिनिटीज मिलना चाहिये वह कितने शहरो मे है। प्रोटेक्टेड वाटर और ड्रेनेज का इन्तेजाम कितने शहरो में है। और कितने शहरो में सेनिटेशन का अच्छा इन्तेजाम है। आप समझ सकते है कि ड्रेनेज न रहे तो कितनी तकलीफ होती है। सड़के अगर डस्ट प्रूफ या कम से कम मिटल रोड्स न हो तो उसकी वजह से कितनी बीमारिया फैलती है और कितना टी. बी. फैलता है। लेकिन इस पर ध्यान नही दिया जाता। पहले भी दो तीन साल से लोग इस ओर ध्यान दिला रहे है। और कई सूचनाएँ दी जाती है। मैं यह सुझाव रखना चाहता हूं कि शहरों की उन्नति के लिये आपके पास एक ब्लूप्रिन्ट होना चाहिये जिसमे आप यह तय करले कि कहां कहां ड्रेनेज की जरूरत है, कहां प्रोटेक्टेड वाटर सप्लाई की ज़रूरत है। और कहां सडके बननी हैं। और इसी ब्लूप्रिन्ट के लेहाज से फाइव इयर प्लान भी बन सकता है। आज हम गवर्नमेंट की पालिसी को देखते है तो ऐसा मालूम होता है कि गवर्नमेंट को जिस ढंग से सोचना और काम करना चाहिये उस तरह से वह काम नहीं कर रही है। हम देखते है कि इस साल प्रोटेक्टेड वाटर सप्लाई के लिये बजेट में ८४ लाख रुपये रखे गये है। लेकिन इसको खर्च करने में गवर्नमेंट की पालिसी ठीक नही रहती। इसको खर्च करने में पार्टिजान एटिच्युड (Partisan attitude) काम करता है। यह ८४ लाख रुपये वहां खर्च नहीं करते जहां ज्यादा ज़रूरत है। बल्कि वहां की पार्टी को देखा जाता है। जहा अपोजीशन की म्युनिस्पालिटीज है और जहां की म्युनिस्पालिटीज पार्टि-इन-पावर के खिलाफ़ है उनको यह रकम देने में नज़रअन्दाज किया जाता है।

आप इस बारे में निर्मल को देखिये। आदिलाबाद को देखिये। जो फस्ट फाइव इयर प्लान बना और सेकंड फाइव इयर प्लान बना उसमें निर्मल और आदिलाबाद को इंक्लूड (include) किया गया था। आदिलाबाद को रीमाडलिंग मे भी इनक्लूड किया गया। लेकिन जहा अपोजीशन पार्टीज की म्युनिस्पालिटीज है उनको निगलेक्ट किया जाता है। ऐसा न होने के लिये एक ब्लूप्रिन्ट होना चाहिये। ताकि पहले से ही यह तय करलिया जाये कि कहा कहा क्या क्या काम होना है। और उसके अनुसार काम हो इसलिये मै यह कहूगा कि ब्लूप्रिन्ट की सख्त ज़रूरत है।

दूसरीबात यह है कि तेलगाना एरिया में आठ आठ साल से एलेक्शग नहीं हुए है। एलेक्शन्स की वजह से काम करने वालो में और सोशल वकस मे एक स्प्रिट आती है और एक न्यूब्लड पैदा होता है। और इसकी वजह से काम अच्छा होता है। और एक तेजी पैदा होती है। लेकिन एलेक्शन न होने की वजह से वह बात नही है। लेजिस्लेटिव कौन्सल के एलेकशन्स से पहले इस पाइट पर खास तौर पर जोर दिया गया था। क्योंकि यहां लोकल बाडीज म्युनिस्पालिटोज और टाउन कमेटीज से बहुत से लोग नामिनेटेड है। ऐसा नहीं होना चाहिये। और पूरे एलेक्टेड रिप्रेजेनटेटिव्ज होना चाहिये क्योंकि इसका असर लेजिसलेटिव कौनसल पर होता है। उस समय जो कनसर्न मिनिस्टर थे उन्हो ने वादा किया था और एशीरेन्स दिया था कि जल्द से जल्द म्युनिस्पालिटीज और टाउन कमेटीज के एलेकशन्स करवायेगे। मगर बावजूद इसके कि दो तीन साल हो रहे हैं इसपर अमल नही करवाया गया है। ठीक ढग से काम चलाने के लिये और काम करने वालो में न्यु ब्लड और स्प्रिट पैदा करने के लिये इसपर विशेष ध्यान दने की जरूरत है। इस नुकने नज़र से मै कहूँगा कि मई, जून से पहले यह एलेकशन्स होजाने चाहिये।

एक और बात यह है कि हर साल आध्र प्रदेश बनने मे पहले हैदराबाद गवर्नमेंट की तरफ़ से म्युनिस्पालिटीज और कारपोरेशन्स के काम और एकाउंट की रिपोर्ट एसेंबली के सामने पेश कीजाती थी। मै गत वष भी यह सूचना दिया था। म्युनिस्पालिटीज क्या काम करती है, क्या स्कीम्स लेती है, लेजिस्लेटिव एसेंबली और कनसल के मेम्बर्स को उसका इनफरमेशन रहना चाहिये। किन्तु अब तक इस संबंध मे कोई रिपोट नही आई। इसके बावजूद जहाँ तक मुझे इनफरमेशन है मै आपके सामने अपने विचार रखना चाहता हूं। आपको मालूम है हैदराबाद कारपो-रेशन का बजेट एक करोड़ रुपये का है या उस से कुछ ज़्यादा ही है। इस लेहाज से वहाँ का एडमिनिस्ट्रेशन वहाँ का कारोबार और उसके एक्ट को हमें ठीक तौर पर समझना चाहिये। आज देखिये कि हमारी लोकल बाडीज म्युनिस्पालिटीज और कारपोरेशन एक्ट की रोशनी मे किस ढंग से चल रहे है। वहाँ एक एक्जीक्युटिव बाडी रहने पर भी पार्टी इन पावर उसमें काफी तौर पर इन्टरफ़ियरेन्स ला रही है। एक्ट में तो ऐसा नही है। अगर वह ऐसा नहीं करना चाहते तो उन्हें चाहिये कि वह एक्ट मे अमेंडमेन्ट लाये। उस एक्ट को वैसा ही रखते हुए इन्टरफ़ियरेन्स किया जाता है जो ठीक नही है। हैदराबाद कारपोरेशन के बजेट में मेम्बर्स के अलाउंस और सिटिंग फ़ीस के लिये तीस चालीस हज़ार रुपये रखे गये है। मगर वहाँ ७० ८० हज़ार रुपया प्राविजन न रहने पर भी खर्च किया जाता है। एक्ट के लेहाज

से अलाउंस और स्टेनडिंग कमेटीज वगैरा के लिये तीस चालीस हज़ार रुपये काफ़ी है। यहाँ लेजिस्लेटिव असम्बली में ३०२ मेम्बर्स रहने पर और उसकी इतनी ज़्यादा कमेटीज रहने के बावजूद उनके अलाउंस टी. ए. डी. ए. वगैरा के लिये ३ लाख २० हज़ार की गुंजाइश है। वहां मामूली ६० लोग रहने पर ७० हज़ार रुपये खर्च किये जाते हैः यह कानून के ख़िलाफ है वैसा नहीं होना चाहिये। मै यह कहूंगा कि वहां बिलकुल गलत तौर पर स्टेनडिंग कमेटीज़ बनाते है। केवल मेम्बर्स के लिये कमेटीज बनाई जाती है और कमेटीज बनाने में एक्ट को भी नज़रअन्दाज कर दिया जाता है। इस तरह से वहा का कारोबार चलरहा है। मेंबर्स के लिये कमेटियां बनाने की ज़रूरत नहीं है। बल्कि जहां जरूरत है और जहां अवसर है वैसी सूरत में ही कमेटियां बनानी चाहुये और इस नुकत नजर से सोचना चाहिये। जो काम गलत तौर पर चल रहा है उसकी रोक थाम जरूरी है। अगर इस का प्रबन्ध किया जाये तो मुनासिब है। हुकूमत को इन बातो पर विचार करना चाहिये।

*శ్రీ పి వి. రాజేశ్వరరావు (సిద్దిపేట)· అధ్యక్షా, నేడు మనం చర్చిస్తున్న Demand చాలా ముఖ్యమైనది. దీనిపైననే మన రాష్ట్ర భవిష్యత్తు, దేశ భవిష్యత్తు ఆధారపడినవి. ప్రణాళికను జయప్రదం చేసుకుని పౌరుల ఆదాయాన్ని, సౌకర్యాలను పెంచుకోవలసిన అవసరం చాలా ఉన్నది ప్రభుత్వంలో ఇది ఒక గొప్ప శాఖ. మనం మొదటి పంచవర్ష ప్రణాళికను చూశాము. ఆ పంచవర్ష ప్రణాళికలో public initiative చాల తక్కువ ఉన్నదని యిప్పుడు democratic decentralisation చేసి public లో ఉత్సాహం రావాలని పంచాయితీ సమితులను జిల్లా పరిషత్‌లను ప్రభుత్వం ఏర్పాటుచేసినది దీనివల్ల ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు ఉత్సాహం కలిగింది గాని ప్రభుత్వోద్యోగస్థులలో నిరుత్సాహం వచ్చినదని చెప్పక తప్పదు. మేము ప్రముఖపాత్ర వహించవలసిన కార్యక్రమాలన్నిటిలో ప్రజా ప్రతినిధులే ప్రముఖపాత్ర వహిస్తున్నారనే నిరుత్సాహం కొంత మందిలో ఉన్నది. కాలం మారుతున్నది. మనమంతా దేశ సేవకులము. ప్రభుత్వోద్యోగులమే కాకుండా దేశ సేవలో మనం కూడ ప్రముఖ పాత్ర వహించవలసి ఉన్నదనే సద్భావం కొంత మందికి ఉన్నది ఎంతవరకయితే ఉద్యోగులలో ఆ out-look మారదో అంతవరకు పంచాయితీ సమితులు గాని, జిల్లా పరిషత్తులు గాని సక్రమంగా కార్యాలను నిర్వహించాలంటే చాల కష్టం జిల్లా పరిషత్ సమావేశాలు జరిగేటప్పుడు జిల్లా పరిషత్ అధ్యక్షుడు అధ్యక్షత వహిస్తాడు. Standing Committees కు Collector అధ్యక్షత వహిస్తాడు. జిల్లా పరిషత్ సమావేశాలు జరిగేటప్పుడు కలెక్టరు inferior అని భావించడం Standing Committee సమావేశాలు జరిగేటప్పుడు జిల్లా పరిషత్ అధ్యక్షుడు కొంత inferiority feel చేయడం ఈ విధంగా జరుగుతూ ఉన్నది. జిల్లా పరిషత్ వ్యవహారాలలో గాని, పంచాయితీ సమితి వ్యవహారాలలో గాని Collector గొప్పపాత్ర వహించవలసి ఉన్నది. అతనిలో యిటు

వంటి మలినమైన అభిప్రాయాలు ఉంటే ఎంత మంచిగా వ్యవహారాలు జరగవలెనో అంత మంచిగా వ్యవహారాలు జరగవు. Collector జిల్లా పరిపాలనలో పెద్ద. ప్రభుత్వానికి, ప్రజా ప్రతినిధులకు మధ్య కలెక్టరు liaison గా ఉంటాడు. ఏ spirit తో అయితే Act తయారుచేసినారో ఆ spirit లో ఆయన మెలగనట్లయితే ఈ కార్యక్రమాలకు భంగంవాటిల్లే పరిస్థితి వస్తుంది.

కనుక అధికారులు, అనధికారులు యీ ప్రణాళికా జయప్రదమునకు, కార్యక్రమముల అమలులోను ప్రముఖపాత్రను వహిస్తున్నట్లుగా బాధ్యతను తీసుకొనుట చాలా అవసరమని తెలుపుతున్నాను. ఆ విధముగా వారు బాధ్యతను గైకొని ప్రణాళిక జయప్రదమునకు కృషిసలుప వలసివున్నది. అయితే యీ నాడు వుద్యోగులలో ఆ బాధ్యత ఎంతవరకు వున్నదనే అనుమానం కలుగుతున్నది. వారిలో ఆ చైతన్యము తీసుకురావలసిన బాధ్యత ప్రభుత్వంపై నున్నది.

జిల్లా పరిషత్తులున్నవి. Local Development Works జిల్లాపరిషత్తులకు అప్పగిస్తున్నామని చెప్పారు. చాలా సంతోషం. విద్యకు సంబంధించిన కొన్ని అధికారములు అప్పగించినారు. ఈ నాడు యింజనీరింగు స్టాఫు యొక్క సహకారం ఎంతయినా కావలసివున్నది. మన targets పూర్తికావలయునన్న వీరి సహకారము చాల అవసరము. కనుక యింజనీరింగు స్టాఫ్‌కు సంబంధించి జిల్లా పరిషత్తులకు సంపూర్ణ అధికారముల నివ్వవలసియున్నది.

విద్యకు సంబంధించి schools పరిషత్తుల అధీనము చేశాము అంటున్నారు. కాని, అక్కడి టీచర్సు అందరి జీతాలకు సరిపోయేంత funds యివ్వడంలేదు. అదేవిధంగా ఎంతమంది టీచర్సును సమితులకు అప్పగించారో, పరిషత్తులకు అప్పగించారో తెలియడంలేదు. పరిస్థితి యీ విధముగా వుంటే వారు యీ కార్యక్రమమును సక్రమముగా ఎలా నిర్వహించగలరు ? అదేవిధముగా non-block areas లోని schools ను జిల్లా పరిషత్తులకు యిచ్చారు. మంచిదే. కాని funds సరిగా యివ్వరు. ఒక్కొక్క ప్రైమరీస్కూలు హెడ్‌మాస్టర్ హెడ్ క్వార్టర్సుకుపోయి జీతం తెచ్చుకొనవలయునన్న చాలా యిబ్బందిగా ఉంటుంది. వారీవిధంగా జిల్లా హెడ్‌క్వార్టర్సుకు పోవాలంటే డబ్బు ఖర్చుఅవుతుంది. అంతేగాక, అక్కడకు వెళ్ళి వచ్చేలోపల ఆయన లేకపోవడంవలన స్కూలులో విద్యార్థులకు కొంతవిద్య పోతుంది. ఆ విధంగా గాకుండా, D. T. Os యిచ్చేట్లుగా, మునుపటి పద్ధతినే వుంచిన బాగుంటుంది. జిల్లాబోర్డు ప్రెశిడెంటు, బిల్లు pass చేస్తేనేమి, D. T. O. pass చేస్తేనేమి, యినస్పెక్టర్ ఆఫ్ స్కూల్సు pass చేస్తేనేమి, కార్యక్రమాలు సక్రమంగా జరిగేట్లు చూడవలయును దీని వలన ఒకవైపు పంచాయితీ సమితులపై, జిల్లా పరిషత్తులపై టీచర్సుకు ఒక విధమైన అసూయాభావం కలుగుతున్నది. ఇది public చేతిలోకి వచ్చింది;

సమయానికి మాకు జీతాలు దొరకడంలేదు అనేభావం వారిలో కలుగుతున్నది. తరువాత, ఎన్నిస్కూల్సు, ఎంతమంది టీచర్సు వున్నారో దానినిబట్టి బడ్జెటును తయారు చేయవలసియున్నది. ఆ విధముగా గాక తక్కువ మొత్తాలు అంద చేయడంవలన ఎంతో బాధకలుగుతున్నది.

మనది వ్యవసాయదేశం. నూటికి 90 మంది వ్యవసాయంమీద ఆధారపడి ఉన్నారు. వ్యవసాయమును కూడా వీరికి అప్పజెప్పమన్నారు. బ్లాకులలోనుండే Extension Officers కు వ్యవసాయరంగమును గురించి వ్యవసాయదారుల కంటె ఎక్కువగా తెలిసినట్లు కనిపించుటలేదు. మేము ఉద్యోగులమని వారు అనుకుంటారు ఏ సమయానికి ఏ ఎరువు వేయాలి, ఏ రోగంవస్తే ఏ మందు వాడాలి అనే విషయాలు ఎవరైనా అడిగితే వారు చెప్పలేని స్థితిలో నున్నారు. వారికి సరియైన ట్రెయినింగ్ లేదు అందువలన రైతులకు వ్యవసాయమునకు సంబంధించి శాస్త్రీయమైన సలహాలు అందుటలేదు.

మంత్రిగారు అందజేసిన నోట్‌లో యిన్ని ఎకరాలలో జపాన్‌సేద్యం చేశామని తెలిపారు. ఇది V. L. Ws. గాని లేక Extension Officers యొక్క కృషివలనగాని జరుగలేదని చెబుతున్నాను. అధికోత్పత్తి చేయవలయుననే నూతనోత్సాహము రైతులలో బయలుదేరినది. ఒకరిని చూచి మరొకరు ఉత్సాహంతో పండించినారు. ఏ సమయంలో ఏ పంట వేయాలి, ఏ ఎరువు ఎప్పుడు వాడాలి; తెల్లరోగం, మొదలైన రోగములు వచ్చినప్పుడు ఏ మందులు వాడవలయుననే విషయములు యీ ఆఫీసర్లు చెప్పలేకపోయినారు. అంతేగాక, బ్లాకు హెడ్ క్వార్టర్సుకు పోయినా ఏవిధమైన మందులు దొరకవు. నిజానికి అధికోత్పత్తిని సాధించవలయునని ప్రజలలోనే ఉత్సాహము వచ్చినది. ఈ అగ్రికల్చర్ డిపార్టుమెంటును పూర్తిగా మరమ్మతు చేయవలసియున్నది. అంతేగాక గ్రామాలలో పనిచేస్తున్న V. L. Ws. లో ఒకభావము కలుగుతున్నది. ఏ డిపార్టుమెంటులో పనిచేసే ఉద్యోగికైనా కొంత ధీమా ఉన్నది; నాకు మాత్రము అది లేదు అనే భావము వారిలో నున్నది. ఈవిధముగా వారు ఆలోచించుతున్నప్పుడు ప్రజలకు వారేవిధముగా సహకారము నివ్వగలరు ? ప్రణాళిక ఎలా జయప్రదం అవుతుంది ? ప్రజలలో ఒకడిగా, ప్రణాళికా దిగ్విజయ కార్యక్రమములలో ప్రముఖపాత్ర వహిస్తున్న వ్యక్తిగా అతను వ్యవహరించవలసి యున్నది. కాని, ఆచరణలో ఆ విధంగా జరుగుటలేదు. వారిలో ఆ బాధ్యతను తీసుకొచ్చిననాడు ప్రజలలో కూడ చైతన్యము కలుగుతుందని మనవిచేస్తున్నాను.

District Board నిర్వహించే విధులన్నీ జిల్లాపరిషత్తులకు అప్పగించాము అన్నారు. చాలా సంతోషం. కాని, District Board Act అలాగే పెట్టుకుని మేము విధులన్నీ అప్పగించేశాము అనడంవలన లాభం ఏమిటి ? హైదరాబాద్

డిస్ట్రిక్టు బోర్డు ఆక్టులో ఏవిధంగా చేతులు కట్టివేయడానికి వీలువుంటుందో ఆ విధంగా కట్టివేశారు. ఆక్టు ఆవిధముగా ఉన్నప్పుడు కార్యక్రమాలు ఎలా అమలు జరపాలి? ఆవిధమైన ప్రతిబంధకాలు తీసివేస్తేనే గాని చక్కగా పని జరగడానికి అవకాశంలేదు. అదేవిధంగా హైదరాబాద్ మునిసిపల్ ఆక్టు ఉంది. దాని ప్రకారం ఏదైనా తీర్మానం pass చేస్తే అది సెక్రటరీ, లోకల్ అడ్మిని స్ట్రేషను మంజూరు చేస్తేనేగాని అమలుజరగదు. కొన్నింటికి కలెక్టరు approval కూడా కావాలి. చక్కగా పనులు చేయవలయునన్న యీ ఆక్టు చాలామట్టుకు అడ్డము వస్తున్నది. అందువలన ఈ ఆక్టులను రద్దుపరచి పంచాయతీ సమితులకు, జిల్లాపరిషత్తులకు, నాన్ బ్లాకు ఏరియాస్‌లో మునిసిపాలిటీలకు విస్తృతమైన అధికారములు యీయవలసియున్నది. అలాగే ఆయా మునిసిపాలిటీలకు కొంత డబ్బు నొసగి వాటర్ సప్లయి స్కీమును కూడ జయప్రదము చేయుటకు ప్రయత్నించవలసి యున్నది.

బ్లాకులలో కో-ఆపరేటివ్ సంఘాలు పెడుతున్నారు. వ్యవసాయము మొదలగువాటికి సంబంధించి కొన్ని అప్పులు యిస్తున్నారు. ఇవి కొంత ఇండస్ట్రీస్ డిపార్టుమెండి, మరకొంత ఖాదీబోర్డు నుండి వస్తున్నవి. ఈ ఖాదీబోర్డు ఒక అయోమయంగా వుంది. దీనికి funds ఎక్కడనుండి వస్తాయో, పర్యవేక్షణ ఎవరిదో తెలియదు. ఒకసారి మంత్రిగారు యీ ప్రభుత్వంకు సంబంధం లేదు, కేంద్రం చూస్తుంది అంటారు. ఒక్కొక్క సొసైటీ నాలుగు చోట్లనుండి లోన్సు తీసుకుంటుంది. లోన్సు యివ్వవద్దని నేను చెప్పడంలేదు. ఇచ్చినవి సద్వినియోగ మవుతున్నవా, లేదా అనేది చూడాలి, ఈ loans అన్నీ ఒకే చోటి నుండి వచ్చే ఏర్పాటు చేయాలి.

ఈ ఖాదీబోర్డుపై ప్రభుత్వమునకు తప్పక పర్యవేక్షణాధికారముండాలి. సక్రమముగా పనులు జరుగునట్లు చూడవలయునని మనవిచేస్తున్నాను.

ఇక co-option విషయం ఉన్నది. Co-operatives లో ఒక మెంబరును co-opt చేస్తారు. కో-ఆపరేటివ్ వ్యవస్థలో అతనికి ఎంత ప్రావీణ్యమున్నది; అతను share-holder గా ఉన్నాడా; లేక డైరక్టరా అనేది చూచుట లేదు. Co-operative principles కు వ్యతిరేకంగా ఉన్నవారిని ఇందులోకి co-opt చేసుకోవడం జరుగుతోంది. కనీసం ఏ co-operative society లోనైనా భాగస్వామిగా ఉన్నవానినైనా co-opt చేసుకొంటే బాగుంటుంది.

Seed farms విషయమున్నది. Agricultural Department వారు యీ seed farms ను start చేస్తారు. వాటివల్ల ఖర్చు ఎక్కువ; పండే పంట తక్కువ. తెలవని వారిచేతికి యీ seed farms ఇవ్వడంవల్ల సరైన విత్తనాలు

దొరకకపోవడం, fertilisers అన్నీ దుర్వినియోగం కావడం జరుగుతోంది. ప్రభుత్వం వీటికి ఖర్చుచేసే ధనం రైతులకే ఇచ్చి మంచి విత్తనాలు తెమ్మంటే వీటివల్ల జరిగేపనికంటె ఎక్కువ పని జరుగుతుంది. మంచి results వస్తాయి. కాని ప్రభుత్వం యీ విధంగా చేయడానికి సిద్ధంగాలేదు. సిబ్బంది ఉన్నది, ఆ సిబ్బందిని ఏమిచేయాలంటారు. దీనిని చక్కబెట్టుకొనే పరిస్థితిలోలేరు. ఎక్కువ పంట పండించాలంటే వ్యవసాయదారునికి సమయంమీద సరైన విత్తనాలు, సరైన fertilisers దొరకవలసి వుంటుంది. ప్రభుత్వం ఎంత ప్రయత్నంచేసినా మంచి విత్తనాలు, ఎరువులు లేకపోతే production దెబ్బతింటుందని మనవి చేస్తూ నేను విరమిస్తున్నాను.

*శ్రీ టి జి. తిమ్మయ్యచెట్టి (కోసిగి) : అధ్యక్షా, ప్లానింగు మంత్రిగారు ప్రతిపాదించిన డిమాండును సమర్థిస్తూ నేను యీ దిగువ సూచన నిస్తున్నాను. ప్రజా ప్రతినిధులకు పరిపాలన అంటకట్టాలనే ఉద్దేశంతో యీ Planning Schemes చాల elastic గా ఉండేటట్లు తయారుచేశారు. దేశాన్ని ఆర్థికం గాను, సామాజికంగాను వృద్ధి చేయాలనే గొప్ప ఉద్దేశాలతో, ఆశయాలతో యీ ప్లానింగు బయలుదేరింది. అయితే ఆచరణలో కొన్ని లోపాలున్నాయి. ఆలోపాలకు సవరించాలని మంత్రిగారికి సవినయంగా కోరుతున్నాను. కర్నూలు జిల్లాలో రెవిన్యూ శాఖనుంచి వచ్చి B D. O. గా ఉన్నవారు వారికి ప్రెశి డెంటులకు relations సరిగా లేకనో మరెందువల్లనోకాని వెనక్కు వెళ్ళిపోవ డానికి Applications పెట్టుకొంటున్నారు. వారు రెవిన్యూ డిపార్టుమెంటు వారైనా మరే డిపార్టుమెంటు వారైనా కాని ప్రభుత్వంయొక్క ఉద్దేశాలను అమలు చేయడానికి ప్రయత్నించాలి. వారు పాతపద్ధతిలో అధికారాన్ని చెలా యించకూడదు ప్రభుత్వంయొక్క సదుద్దేశాలకు అనుగుణంగా పనిచేయాలి. వారు సరిగా పర్యటనలుచేస్తూ ప్రభుత్వోద్దేశాలను అమలులో పెట్టడానికి కృషి చేయుటలో వారు ప్రజలలో ఒకరుగా మెలగాలి. నేను ఆఫీసరును అనుకోకుండా ప్రజలలో కలిసి బాగా పనిచేయాలని నేను వారిని కోరుతున్నాను. ఇప్పుడు కర్నూలు జిల్లానుంచి చాలమంది B. D. O. లు తిరిగి వెళ్లిపోదలచారు, leave apply చేశారు. కాబట్టి నేనీవిషయం చెబుతున్నాను.

ఇప్పుడు మిత్రులు చెప్పినట్లుగా ప్రజలకు నాలుగు రకాలైన అప్పులు ఇస్తున్నారు. రెవిన్యూ డిపార్టుమెంటువారు వాటిని collect చేస్తున్నారు. రెవిన్యూ డిపార్టుమెంటువారు, వ్యవసాయ శాఖవారు, ఖాదీ శాఖవారు పరి శ్రమల శాఖవారు రకరకాలైన అప్పులు ఇస్తున్నారు. ఒక్కొక్కరికి ఎన్ని విధాలైన అప్పులు అందినాయి; వాపసు వచ్చాయా లేదా తెలుసుకోడానికి రెవిన్యూ శాఖవారు చాల కష్టపడుతున్నారు. అప్పు తిరిగి ప్రభుత్వానికి రావా

లనే ఉద్దేశంతో ఇస్తున్నారు కాని grant గా ఇవ్వడంలేదు. అప్పులు ఇచ్చేది తిరిగి వసూలుచేసేది ఒక body అయితేనే బాగుంటుంది. తిరిగి వసూలు చేసుకోడానికి వీలుగా వుంటుంది. లేకపోతే లెక్కలుకూడ సరిగా తెలియవు. రెవిన్యూ శాఖవారి నడిగితే ఆ డిపార్టుమెంటునుంచి ఆ list రాలేదు, యీ డిపార్టుమెంటునుంచి యీ వివరాలు రాలేదు అని చెబుతూ వుంటారు. కొంత మంది రెవిన్యూ అధికారులు మాకు land revenue arrears తప్ప, ఇంక దేనిమీదా అధికారం లేదని చెబుతున్నారు. ఒక వ్యక్తికి ఒకే ఆస్తిమీద చాల రకాలుగా అప్పులు ఇవ్వడంజరుగుతోంది, ఇందువల్లనే వసూలు చేయడంలో కష్టం వస్తున్నది. ఈ కష్టాలు లేకుండా ఒక ఏజెన్సీ ద్వారానే అన్ని రకాల అప్పులు ఇప్పించి, అదే ఏజన్సీద్వారా వసూలు చేయించినట్లయితే చాల బాగుంటుందని నేను సలహా ఇస్తున్నాను.

Fertilisers పంచాయతీ సమితులద్వారా పంపకం చేయిస్తే బాగుం టుందని నేను మనవి చేస్తున్నాను. గ్రామాలలో ప్రస్తుతం అగ్రికల్చరల్ ఫార ములు ఉన్నాయి. ఈ farms ideal గా పనిచేస్తే రైతులుచూచి, నేర్చుకో డానికి సహాయపడతాయి. ఇప్పుడు కొందరు మిత్రులు చెప్పినట్లుగా, పశువులకు రోగం వచ్చినా, పంటలకు తెగుళ్లు వచ్చినా Village Level Workers నిస్సహాయులుగా ఉంటున్నారు. వారికి training period చాల తక్కువ. S.S.L.C. చదివి V L.W. గారావడం జరుగుతోంది. వారికి ఏమి చేయాలో తెలియకుండా ఉన్నది. Refresher Courses పెట్టి training ఇచ్చేటట్లయితే changed circumstances అర్థం చేసుకొని బాగుగా పనిచేయగలుగుతారను కొంటున్నాను.

Roads విషయం ఉన్నది. Non-block areasలో V.R.D. Schemes, Roads under Village Schemes, L.D. Works, I.G. Grants అనే పేరులతో రకరకాలుగా roads ను sanction చేయడం జరుగుతోంది. Backward areas సగం పేరు ఇవ్వాలని, మిగతా సగం బ్లాకుద్వారా ఇవ్వా లని ఉన్నది. Backward area అంటేనే చాల బీదప్రదేశముకదా! కొత్తగా పంచాయతీలు ఏర్పడిన ప్రాంతాలలోకూడ అర్థభాగం ఇచ్చుకోడం సాధ్యపడదు. వేరువేరు ఏజెన్సీలద్వారా రోడ్ల నిర్మాణకార్యక్రమం జరగాలంటే సక్రమంగా జరగదు కాబట్టి అన్ని గ్రాంటులు కలిపి ఒకటే agency ద్వారా యీ పనులు సాగించాలి. Highways Engineering Staff కు ఈ కార్యక్రమం వప్ప చెప్పితే వారు అవసరమైన పేరుధనం తీసుకోడానికి సక్రమంగా పని చేయించ డానికి వీలుంటుంది.

ఆలూరు తాలూకాప్రాంతంలో black cotton soil ఉండడంవల్ల మంచినీటి సరఫరా లేనేలేదు. అక్కడ ఉప్పునీరే వస్తుంది. 4-5 మైళ్ళ దూరం

నుంచి కడవలతో నీళ్ళు తెచ్చుకోడానికి ప్రజలు చాల బాధలు పడుతున్నారు. T. B. P. ప్రాంతంలో కాలవలద్వారా చాల గ్రామాలకు నీటి సదుపాయం కలుగజేయవచ్చును. ఆలూరునుంచి ఆదోనివరకు గ్రామాలలో నీటికి చాల ఇబ్బందిగా ఉన్నది. కొన్ని లక్షల రూపాయలైనా ఖర్చుచేసి నీటి సౌకర్యాలు కలుగచేయవలసిన అవసర మున్నది.

చురుకుగా, ఎక్కువ గ్రామాలకు విద్యుచ్ఛక్తి ఇప్పించవలసిన అవసరం ఉన్నది.

ఒక్కొక్క పంచాయతీసమితిలో S. E. O. (Man) S. E. O. (Woman) S. E. O. (Co-operation) అని రకరకాలుగా చాలమంది ఉంటున్నారు. Deputy Inspector of Schools కూడా ఉంటారు. Agricultural Demonstrator ఉంటారు. కో-ఆపరేటివ్ సంస్థవారుకూడ వస్తారు. అందువల్ల కొంతమంది S. E. Os. ను తగ్గించి, డిపార్టుమెంటు ద్వారా పనిచేయిస్తే బాగుంటుంది. S. E. O. Posts లో కొన్ని superfluous posts ఉన్నాయి, వా రెవ్వరు తీసుకునే జీతానికి సరిపడు పనిచేయడం లేదు. పరిశ్రమల విషయంలో పేరుకు రిజిష్ట్రేషను అవుతుంది కాని, పని సాగకుండ ఉంటున్నది అందువల్ల వీ రందరిలో కొంత మందిని తగ్గించి, ఇంకొక పనికి ఉపయోగించి వ్యవసాయానికి సంబంధించిన వారిని ఎక్కువమందిని నియమిస్తే పని బాగా సాగుతుం దనుకుంటున్నాను.

నీరా సొసైటీలు ఏ రకంగా పనిచేస్తున్నా యో మనకు తెలుసు. అందరికీ తెలుసు. ప్రభుత్వానికీ తెలుసు. ప్రొహిబిషన్‌వల్ల ప్రభుత్వానికి కొన్ని కోట్ల రూపాయలు నష్టం అవుతున్నది. నష్టం అవుతున్నా, అది మన ఆశయాలను కూడా ఏవిధంగానూ సమకూర్చడం లేదు. నీరా సొసైటీలను ఆక్షన్ వేస్తే, ఆక్షన్‌లో వచ్చే డబ్బును ప్లానింగుకు వాడితే చాలాబాగా ఉంటుంది. ఇప్పటి దురలవాట్లు తగ్గే అవకాశం ఉంటుంది. ఆ విధంగా వచ్చే ఆదాయాన్ని పంచాయతీ సమితులకు అప్పగించాలని నేను కోరుతున్నాను. ఆదోని మునిసిపాలిటీలో చాలా పండ్లుగా నీటికి ఇబ్బంది ఉండేది. పోయిన సంవత్సరం ప్రభుత్వం 37 లక్షల రూపాయలను శాన్‌క్షన్ చేసినది. నీటికై ఏర్పాటు చేసినది. అది చాలా సంతోషం. కాని ఇంకా పని కాలేదు. పోయిన సంవత్సరం లారీలలో నీరు తెప్పించుకుని త్రాగినాము. ఈ సంవత్సరం కూడా లారీలలో తెప్పించుకునే పరిస్థితి ఉంది. మునిసిపాలిటీకి కావలసిన డబ్బును సమకూర్చి నీటి సదుపాయము కలుగజేయాలని కోరుతున్నాను. మునిసిపల్ ఎడ్మినిష్ట్రేషన్ విషయమై కలెక్టర్లు వ్రాసిన రిపోర్టులు చాలా సందర్భాలలో నిష్పక్షపాతంగా ఉంటాయి. కౌన్సిలర్లు, చేర్మెన్ పక్షపాతంగా వ్యవహరించినా, కలెక్టరు రిపోర్టు నిష్పక్ష

పాతంగా ఉంటుంది. వారి రిపోర్టు చూస్తే, నూటికి 75 మునిసిపాలిటీలు సక్రమంగా పనిచేయడం లేదని రోడ్ల విషయంలో కాని, మురుగు కాలవల విషయంలో కాని చాలా అధ్వాన్నంగా ఉన్నాయని తెలుస్తుంది. ఇవి సక్రమమైన మార్గంలో పనిచేయడానికి తగిన తనిఖీలు పెట్టి, మునిసిపాలిటీలు సక్రమంగా పనిచేసేటట్లు ఏర్పాట్లు చేయాలని నేను కోరుతున్నాను.

*శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు (చొప్పదండి): అధ్యక్షా, లోకల్ డెవలప్‌మెంటు, ప్రణాళికా శాఖలకు దాదాపు $4\frac{1}{2}$ కోట్ల రూపాయలు కావాలని మంత్రిగారు ఈ బడ్జెటు డిమాండులో కోరుచున్నారు. ఈ పద్దుపై మంత్రిగారు తమ ప్రారంభోపన్యాసంలో చెప్పినట్లు, ఈ శాఖ ఏదో ఒక్క శాఖ అని కాక దాదాపు మన ప్రభుత్వం తరపున గ్రామాభివృద్ధికొరకు నిర్వహించవలసిన అన్ని శాఖలకు సంబంధించి ప్రభావం కలిగిన, ఉత్తమమైన బాధ్యత కలిగిన శాఖ ఇది. ఈ విషయం అందరు సభ్యుల ఉపన్యాసాన్నిబట్టి కూడా స్పష్టమవు తున్నది. ఈ శాఖ విషయమై చర్చించునపుడు, ఏవో ఒకటి రెండు కార్యక్రమాలు తీసుకుని అందులో జరిగే లోపాలను గురించి చాలామంది చెప్పారు. ఆ రకంగా కూడా చెప్పవలసిన విషయాలు చాలా ఉన్నాయి. గ్రామాభివృద్ధి కొరకు ప్రజలలో సాంఘిక చైతన్యం అభివృద్ధిచేయడానికి అభివృద్ధికార్యక్రమాలన్నింటిలోను ప్రజలు పాల్గొనేటట్లు చేయాలని అనేకసార్లు కమ్యూనిటీ డెవలప్‌మెంటు స్కీము ప్రారంభమైన నాటినుంచి ఈనాటివరకు ప్రచారం జరుగుతోంది. ఇంకా స్పష్టంగా ప్రజలకు అర్థమయేటట్లు చేయడానికి కమిటీలు వేశారు. బల్వంతరాయి మెహతా కమిటీ ఇందులో ముఖ్యమైన భాగంగా ఉంది. జాతీయ విస్తరణ కేంద్రాలలో పనిచేస్తున్న బి. డి. వో.ల నుంచి V.L.Ws వరకు ఉండే ఉద్యోగులు చెప్పినా ఇక్కడ సభ్యుల ఉపన్యాసాలు చూచినా ఇదే సారాంశంగా కనిపిస్తోంది. వాస్తవం మంత్రిగారుకూడా గ్రహించే ఉంటారు. గ్రామలెవెలులో వుండే డెవలప్‌మెంటు శాఖకు చెందిన విలేజిలెవెలు వర్కర్లు, Extention Officers, గ్రామాభివృద్ధికొరకు ప్రధానంగా వివిధరూపాలలోకృషి చేసే సంస్థలు సహకరించి, చేదోడు వాదోడుగా పని చేసినప్పుడే గ్రామాభివృద్ధి చేసుకోవాలనే ఉత్సాహం కలుగుతుంది. అంచనాలప్రకారం ఇపుడుజరుగుతున్నదని మనస్ఫూర్తిగా చెప్పేపరిస్థితి ఇప్పటికి రాలేదు. దీనికి రెండు, మూడు కారణాలున్నాయి. ప్రజలలో చైతన్యం లేకపోవడం ఒక కారణంగా అనుకోవచ్చును. లేదా, గ్రామాలలో వుండే రాజకీయ పార్టీలు, సాంఘిక సంస్థలు సహకరించడం లేదని కాని, సహాయ నిరాకరణకు ప్రయత్నాలు చేస్తున్నారని కాని అనుకోవచ్చును. కాని ఆ విధంగా చేస్తున్నారా అనేది స్పష్టంగా తెలుసుకోవాలి. అధ్యక్షా, తమకు తెలుసు. కొన్ని సంవత్సరాలనుండి చూస్తూనే ఉన్నాము.

గ్రామాలలో ఈ పార్టీ, ఆ పార్టీ అనే భేదం లేకుండా అన్ని పార్టీలవారు ప్రతి పక్ష పార్టీలతోసహా గ్రామాభివృద్ధికొరకు అవసరమైనంతవరకు చేతనైనంత వరకు అన్ని కార్యక్రమాలలోను పాల్గొని జయప్రదం చేయాలని చెప్పడం జరుగుతోంది. అందులో మంత్రిగారికి గాని ఎవరికి గాని ఎలాంటి అనుమానం ఉండదని అనుకుంటున్నాను. రాజకీయ పార్టీలు ఏమి చెబుతున్నా, ప్రజానీకంలో ఉత్సాహం రావడంలేదంటే కారణం ఏమిటి? గ్రామాలలోని ప్రజలు కార్యకర్తలను ఎందుకు ప్రశ్నలువేస్తున్నారు. బావులు త్రవ్వకోడానికి ఇచ్చిన ఋణం విషయం కాని, హరిజనులకు వెనుకబడ్డ తరగతులవారికి ఇచ్చిన సౌకర్యాల విషయం కాని వారు చాలా ప్రశ్నలు వేస్తున్నారు ఈ సబ్సిడీల విషయమై ప్రశ్న వేస్తే ఇదివరలో సమాచారం వచ్చింది, శిరివెళ్ళ తాలూకాలో బావులు త్రవ్వకోడానికి సబ్సడీలు ఇచ్చినది ఎవరికి అని చూస్తే, ఎల్లయ్య, మల్లయ్య అని హరిజనుల పేరుల మాదిరిగా కనిపించినప్పటికి, పరిశీలనచేయగా చాలా గ్రామాలలోని భూస్వాములే తమ పాలేర్లు, జీతగాళ్ళ పేరులుపెట్టి తీసుకున్నట్లు తేలినది. ఆ డబ్బు తమ స్వంత బావులకొరకో, లేక తమ ఇతర అవసరాలకో ఉపయోగించుకొంటారు. డిపార్టుమెంటు ద్వారానే ఈ డబ్బును తీసుకున్నారు. ప్రతిసారి ఈ విషయమై విమర్శలు చేస్తూనే ఉన్నాము. విమర్శలు జరిగినా ఫలితం ఏమీలేకుండా పోతున్నది. మేము ఈ పద్ధతిలో వ్యవహారంచేస్తే నమీ ప్రతిబంధకం లేదు. ఆటంకం లేదు అనే విశ్వాసం పెత్తనదారులకు, ఉద్యోగులకు రావడంవల్లనే దుర్వినియోగం జరుగుతోంది. కాబట్టే జనానికి విశ్వాసం రావడంలేదు. జనానికి విశ్వాసం రావాలంటే ప్రభుత్వం ప్రత్యక్షంగా కార్యక్రమాలు తీసుకుని గ్రామీణ పేద ప్రజానీకాన్ని అభివృద్ధిచేయడానికి కంకణంకట్టుకుని కూర్చున్నారు; దానిని వ్యతిరేకించి మోసంచేసేవారిని ధనవంతులు, స్వార్థపరులు ఏమైనాచేస్తే వారిపై కఠినమైన చర్య తీసుకుంటుంది అనే భావం ప్రజలలో కలుగజేయాలి. అటువంటి ఘటనలు కనుపడగానే వెంటనే ప్రభుత్వం విచారణచేసి ఖచ్చితంగా అరికట్టే వ్యవహారంచేస్తున్నారు అనే విశ్వాసం ప్రజలలో కలిగిననాడే వారిలో ఉత్సాహాన్ని పురికొల్పగలము. ఇటువంటి ఘటనలు ఒకటి రెండు జరిగినగాని ప్రజలకు విశ్వాసం రాదు. అనేక ఘటనలు జరిగినపుడు ప్రభుత్వ దృష్టికి వచ్చాయి. ప్రతివిషయం అసెంబ్లీ లెవెలులోనే రావాలంటే రాదు. వచ్చినా, ఏ రెండుమూడు సంవత్సరాల తరువాతనో వచ్చి పోస్టుమార్టం క్రింద పనిచేస్తుందే తప్ప ప్రజలకు ఉత్సాహం కలిగించడానికి మాత్రం ఉపయోగపడడం లేదు. ప్రజానీకానికి సంబంధించిన మహోత్కృష్ట కార్యక్రమాన్ని బొక్కలు పొడిచి జయప్రదం కాకుండా చేయడానికి ఎవరెవరు ప్రయత్నించినా అట్టివారిపై తక్షణమే విచారణ జరిపి చర్యతీసుకుంటే, పేద ప్రజలపట్ల పక్షపాతదృష్టితోనే అయినప్పటికి, వారిలో విశ్వాసం కలుగుతుంది.

అటువంటి విశ్వాసం నేడు ప్రణాళికలు అమలుకావడానికి అవసరమని మేము చెప్పడమే కాదు, అనేకసార్లు అనేక కమిటీ రిపోర్టులలో ఆ విషయం స్పష్టం అయింది. అటువంటి విశ్వాసం, ఉత్సాహం ఉన్ననాడే ప్రణాళికలు సులభంగా అమలు జరుగుతాయి. ప్రైమరీ స్కూలు కావాలని అప్లికేషన్ పెట్టుకుంటే contribution యివ్వండి అంటారు. అప్లికేషను పెట్టిననాటినుంచి సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. Contribution కోసమై ధనం సేకరించినపుడు అనేక పేచీలు—ధనం ప్రభుత్వానికి ముట్టిందా లేదా అని, రెండువేలు వసూలు చేస్తే ప్రభుత్వానికి అందులో కొంత తక్కువ ఇచ్చి, మిగిలింది కాజేశారని అనేకమైన పేచీలు. కరీమ్‌నగర్ తాలూకాలో నా నియోజకవర్గంలో డెవలప్‌మెంటు స్కూల్సు 8, 10 వరకు ఉన్నాయి. Contributions ఇచ్చి కట్టిన ఆ స్కూల్సు కూలిపోయాయి. కూలిపోయిన స్కూల్సు గురించి cracks యిచ్చి ఏక్షణాన కూలిపోతాయో అనే స్కూల్సు గురించి ఏ రూల్సు ప్రకారం ఏ చట్టంప్రకారం వ్యవహరించాలనే సమస్యకూడా వస్తున్నది. అంతా dismantle చేస్తే నే కాని మరల ఉపయోగపడే పరిస్థితిలో లేవు. వీటిని గురించి కల్లూరి సుబ్బారావుగారు కూడా మాట్లాడారు. ప్రజా సహకారం కావాలని అన్నారు. 6, 7 వేల రూపాయల ఎస్టిమేట్లు వ్రాయించి రెండుగదులు కట్టించే ఖచ్చితమైన గీటురాయి పద్ధతి technical గా చేసినట్లు కాకుండా 15, 20 సంవత్సరాలు పని చేసే బిల్డింగులను 1000, 1500 రూపాయలకు కట్టించుకోడం కష్టసాధ్యం కాదు. కర్రలతోను, పెంకులతోను ఇండ్లు కట్టించుకోవచ్చును. కాని బ్లాకులో ఉండే సూపర్‌వైజరును అడిగితే అవకాశంలేదు అంటారు పైన విచారిస్తే టెక్నికల్ ఒపీనియను వ్యతిరేకంగా ఉంది అంటారు. 6 వేల రూపాయల ఎస్టిమేటుకు 3 వేలు కావాలని అంటారు. మూడువేలు ఇచ్చేదానికంటె రెండు వేలతో తామే కట్టించుకోవచ్చునని వారికి అనిపిస్తుంది. మనం చిన్నతనంలో చదువుకున్న స్కూల్సు 6 వేల రూపాయల బిల్డింగులు కావు. డెవలప్‌మెంటు కార్యక్రమాలను స్థానిక పరిస్థితులకు అనుగుణ్యంగా సవరించుకున్నట్లయితే— ఆ రకమైన flexibility ప్లాన్‌లో తీసుకువచ్చి జిల్లాపరిషత్తులకు బాధ్యత ఇచ్చినట్లయితే కొద్దిడబ్బుతో ఎక్కువ ప్రయోజనాలు సాధించవచ్చును.

అలాంటి అవకాశాలు సాధించాలంటే బాధ్యతతో ప్రభుత్వం విచారించి తగిన flexibility కి అవకాశాలు కలిగించాలి. లేకపోతే ఏడువేల రూపాయలతో contract పద్ధతిపైన ఎవరో కడుతూఉంటారు. ఏడువేల రూపాయలు పెట్టి కట్టినప్పటికీ buildings నిలవడంలేదు, cracks వస్తున్నాయి. డెవలప్‌మెంటు అయినదని పేరేకాని ఫార్మల్ డెవలప్‌మెంటే కాని 'కంటెంటు' లో, దాని వస్తువులో ఏ మాత్రం ప్రజలను ఉత్సాహపరచడం గాని, వారిని చైతన్య

వంతులుగా చేయడం కాని, అనేక రకాల సౌకర్యములకు దోహదకారిగా ఉండేటట్లు ఏ డెవలప్‌మెంటునైతే కాంక్షిస్తున్నామో దానిక్రింద real benefit రావడంలేదు. ఈ సందర్భములో పండిత జవహర్లాలు నెహ్రూగారు బిల్డింగు కార్యక్రమాలను గురించి ప్రభుత్వము వారందరికి చాలసార్లు వ్రాసిన ఉత్తరములు నిన్న పార్లమెంటులో టేబిలుమీద పెట్టబడినవి. అభివృద్ధి కార్యక్రమాలలో నీటిపారుదల, విద్య మొదలగు శాఖలలో ఈ నాడు ఎక్కువగా ఖర్చయ్యేది బిల్డింగ్సుపైన, బిల్డింగ్సు కార్యక్రమాలలో ఎక్కువగా టెక్నికల్ ఎక్సుపర్ట్సును దృష్టిలో పెట్టుకొని పెద్దపెద్ద బిల్డింగ్సు కడదాం అనే పద్ధతిలో పోతే మనడబ్బు చాలా దుబారా అయిపోతుంది కాబట్టి బిల్డింగ్సు కార్యక్రమాలు తగ్గించి పొదుపుచేసి చాల తక్కువ పద్ధతిలో గ్రామీణ ప్రజలకు అనువుగా ఉండే పద్ధతిలో నలభై లేక యాభై సంవత్సరాలు నిలిస్తే చాలు. వేయి సంవత్సరాలు నిలువ నక్కరలేదు. 30 సంవత్సరాలు నిలిస్తే చాలు 25 సంవత్సరాలు నిలిస్తే చాలు. 25 ఏళ్లలో దేశం అభివృద్ధికివచ్చి నేషనల్ ఇన్‌కం రెండింతలు అయితే, అప్పుడు మళ్ళా కొత్త బిల్డింగ్సు కట్టుకుందాం ; పెద్దగావచ్చే నష్టము యేమీ లేదు. కాబట్టి ప్రధానమంత్రిగారు బిల్డింగు కార్యక్రమాలపైన ఇచ్చిన సలహాను దృష్టిలో పెట్టుకుని మంత్రులందరూ ఒక కమిటీగా కూర్చుని అభివృద్ధి కార్యక్రమాలలో బిల్డింగ్సుకి సంబంధించిన కార్యక్రమములలో జరిగే దుబారాను తగ్గించే విషయం ఆలోచనచేసి దానిని ఆచరణలో పెట్టి మిగిలిన డబ్బును క్రిందిస్థాయిలో ఉత్సాహం తీసుకురావడానికి ప్రయత్నము చేయాలని యీ సందర్భములో మంత్రిగారికి మనవిచేస్తున్నాను. అభివృద్ధి కార్యక్రమాల సందర్భంలో loans యిస్తున్నారు అసెంబ్లీలో ఉండి ఉపన్యాసములు విని రిపోర్టులను చూచికూడా ఏ శాఖనుండి ఎంతెంత డబ్బు ఏ రైతాంగంకు ఇస్తున్నారో, రైతులనుండి ఎంత డబ్బు సంపాదించవచ్చునో వివరాలుకూడా జ్ఞాపకంలేకుండా ఉంది. అయితే జ్ఞాపకంకూడా లేనివిధముగా అభివృద్ధి కార్యక్రమాలు సాగుతున్నవి అని చెప్పుకోడానికి వీలుండవచ్చు. కాని అభివృద్ధి కార్యక్రమాలకు ఇచ్చేడబ్బు ఒకటే channel ద్వారా ఇస్తే ఏవరికి ఇచ్చామో, ఎన్నిసార్లు ఇచ్చామో స్పష్టంగా కనబడుతుంది. ఇచ్చిన డబ్బు సక్రమంగా వినియోగం అవుతున్నదో, దుర్వినియోగం అవుతున్నదో అర్థం అవుతుంది. వ్యవసాయశాఖనుండి ఒకరు అప్పు తీసుకుంటారు. వారే సహకారశాఖనుండి కూడా తీసుకుంటారు. పశుసంరక్షణశాఖనుంచి కూడా తీసుకోవచ్చు. Targets గురించి శాసనసభలో అడుగుతారు కాబట్టి, మంత్రులు రిపోర్టు చూపించాలి కాబట్టి "డబ్బు మిగులకూడదు, ఎక్కువ డబ్బు ఖర్చుబెట్టాలి" అంటారు కాబట్టి "పోవయ్యా, తీసుకో" అని డబ్బు ఖర్చుపెట్టడం జరుగుతున్నది. ఎక్కువ డబ్బు ఖర్చుపెట్టాలి కాని అది సద్వినియోగం కావాలి. దుబారా ఉండకూడదు. ఇచ్చే

డబ్బు జనవరి, ఫిబ్రవరి నెలలలో ఇచ్చి, మార్చి నెలాఖరులోగా ఖర్చుపెట్టవలె నంటే కొంత lapse అవుతుంది. ఖర్చుపెట్టినది కూడా సరిగా ఖర్చుకాదు. ఉదాహరణకు నా నియోజకవర్గంలో 10, 15 చెరువులు మరమ్మత్తులకు జనవరిలో ఇచ్చారు. మార్చిలోగా ఖర్చుకావాలి. కాకపోతే lapse అవుతుంది. పూర్తిగా ఖర్చుకావాలంటే మరల శాంక్షను కావాలి. ఇంకొక ఉదాహరణ చెబుతున్నాను. వేములవాడ గ్రామంలో హైస్కూలు కొరకు డబ్బు ఫిబ్రవరిలో ఇచ్చారు. మార్చిలోగా పని పూర్తయేటట్లు లేదు. అది lapse కావడము మరల కంట్రాక్టరు మారడము ఈ లోగా ఆ స్కూలు అట్లాగే ఉండిపోవడము జరుగుతున్నది. అందుచేత అభివృద్ధి కార్యక్రమాలలో phased programme వేసుకోవాలి. ప్లానింగు అయిదు సంవత్సరాలు చేయడమే కాదు. ప్రతి సంవత్సరానికి ఎంత డబ్బు release చేయాలి, ఏవిధముగా చేస్తే ఉపయోగకరంగా ఉంటుంది అని probable period ను దృష్టిలో పెట్టుకుని డబ్బు release చేయాలి. పంచవర్ష ప్రణాళిక ఢిల్లీలో అనుకున్నది ఇక్కడ అనుకుని కూర్చోవడము కాదు. ప్రతి అంశంపైన, ప్రతి సమస్యపైన ప్రజల సహకారము వచ్చేవిధముగా ప్లానులు concretize చేసి దానిని ఆచరణలో పెట్టాలి ఇక స్థానిక పరిపాలన గురించి ఒక్కముక్క మనవిచేయవలసి ఉంది. పంచాయితీ ఎన్నికలు చాలగ్రామాలలో ఈ మధ్య జరిగిపోయినవి. ఇంకా చాల గ్రామాలలో ఎన్నికలు జరుగవలసిన అవసరం ఉంది. చాల పంచాయితీలలో 8 సంవత్సరాలవరకు ఎన్నికలు కాకపోతే ఏమయిపోతుంది? "పంచాయితీలలో మేమే ఉంటున్నాం. తరువాత ఎన్నికలు వస్తే చూస్తాం. వస్తేవస్తాయి లేకుంటే లేదు. మాకు అవసరం వచ్చినప్పుడు ఎన్నికలు పెట్టుకుంటాం" అనే ధోరణి వచ్చి ప్రజాస్వామ్యం అనేదానికి అర్థం లేకుండా గ్రామంలోని పెత్తందారులు తమకు ఇష్టంవచ్చినట్లు చేయగా ప్రజలకు పంచాయితీలమీద విశ్వాసం నడలే ప్రమాదం ఉంది. అందుచేత పంచాయితీబోర్డుల ఎన్నికలు వెంటనే జరిపించవలసిన అవసరముంది. ఇక తెలంగాణా ప్రాంతములలో మ్యునిసిపాలిటీలలో ఎన్నికలు జరుగకుండా ఎనిమిది, తొమ్మిది సంవత్సరాలు గడచినవి. ఎన్నికలను జాప్యం చేయడంవల్ల స్థానిక స్వపరిపాలనకు అర్థంలేకుండా పోతుంది. అందుచేత మ్యునిసిపలు ఎన్నికలను ప్రభుత్వమువారు తొందరగా జరిపించుటకు నిర్ణయం తీసుకుని అమలు చేయాలి. మిగిలిపోయిన పంచాయితీలకు, మ్యునిసిపాలిటీలకు ఎన్నికలు జరిపించి local administration అభివృద్ధి చేయడానికి ఒక ప్రాథమిక step గా తీసుకుంటారని ఆశిస్తూ ముగిస్తున్నాను.

*శ్రీ డి. హనుమంతరావు (జగత్యాల్): అధ్యక్షా, నేను ఈ డిమాండును బలపరుస్తూ కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను. గత సంవత్సరం పంచా

యతీ కమిటీలు, బ్లాకు సమితులు, జిల్లాపరిషత్తులు ఏర్పడిన సందర్భములో నూతనమైన మార్పులు వచ్చినవి. వాటిలో అనుభవము ఉత్సాహకరముగా కలిగినప్పటికీ వాటి నిర్మాణములో ప్లానింగును, ప్రజాస్వామ్యమును సమన్వయం చేసిన సందర్భంలో ఎంతవరకు సమర్థవంతముగా, సక్రమంగా నిర్వహించుకో గలిగినామో విమర్శించుకోడమే కాకుండా కొంత సక్రమంగా పరిశీలించుకోవలసిన అవసరం ఉంది. సమితులు, జిల్లాపరిషత్తులు ఏర్పడిన సందర్భములో వాటి constitution గురించిగాని వాటికివ్వబడిన అధికారాల గురించిగాని తీవ్రమైన వాదోపవాదాలు జరిగినవి. అందులో కొన్ని మార్పులు జరిగి తుదకు ఆ Act ను pass చేశాము. కాని ఇప్పుడు అమలులో చూస్తే ఏ ఉద్దేశంకొరకు ఆ agency ని create చేసినామో అది సక్రమంగా అమలు జరుగుతుందా అనే సందేహము కలుగుతుంది. అందుకని తొందరగా ఉద్యోగులతోను అనధికారులతోను ఒక Experts Committee ని రాష్ట్రస్థాయిలో వేయడంకాని జిల్లాలో జిల్లాపరిషత్ అధ్యక్షునితోను, జిల్లాకలెక్టరు, ప్లానింగ్ ఆఫీసరుతోను కమిటీలను వేయడంకాని, చేసి జిల్లాపరిషత్తులు, పంచాయతీ సమితుల చట్టమునకు సంబంధించిన rules and regulations ఆచరణలో పెట్టే సందర్భంలో ఏ bottlenecks ఉన్నవో, సాఫీగా పని జరగడానికి ఏ అడ్డంకులు ఉన్నవో పరిశీలన చేయించి వారి సలహాలను తొందరగా పొందవలయునని మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

ఈ ఏజన్సీల నిర్మాణం సందర్భంలో తీవ్రమైన ఒక క్రిటిసిజం వున్నది. Total Plan ను మనం దృష్టిలో పెట్టుకొని democratic functions లో plans అమలుజరిపే విధానంపై కొన్ని విమర్శలు వస్తున్నవి. Total Plan కు democratic plan కు తేడా వున్నది. Total Plan ను democratic పద్ధతిలో అమలుపరుస్తే ఈవిమర్శకు స్థానం వుండదని మనవిచేస్తున్నాను. డెమోక్రసీలో విశ్వాసం వున్నవారు లేనివారుకూడ ఈనాడు డిసెంట్రలైజేషన్, డెలిగేషన్, డివల్యూషన్ అనే మూడు పదాలను టోటలిటేరియన్ పద్ధతిని అవలంబించటానికి ఆకర్షవంతంగా ఉపయోగించుకొంటున్నారు. కాని డిసెంట్రలైజేషన్ అనేది, డెలిగేషన్ అనేది, డివల్యూషన్ అనేది డెమోక్రటిక్ కు సంబంధించినదికాని టోటలిటేరియన్ పద్ధతిలో plan ను అమలు పర్చటానికి వీలుపడవు. వాటిని దృష్టిలో పెట్టుకుంటే ఏవిధంగానూ అమలుపరచజాలను. మన డెమోక్రటిక్ ప్లాన్‌ను ఆలోచించేటప్పుడు మనం ఈ మూడు పదాలకు వున్న తారతమ్యాన్ని మర్చిపోవటంవల్లనే విమర్శలకు ఆస్కారం కలిగించిన వారం అవుతున్నాము. అందుచేత మనం ఏపద్ధతిలో ఈ three tier systemను అమలుపరుస్తున్నామో చూచుకోవాలి. డెవల్యూషన్ అంటే power ను

handover చేసే పద్ధతి. డెలిగేషన్‌లో మనం కొన్ని functions వుంచుకొని కొన్నింటిని ఇవ్వటం. దీనిలో సంపూర్ణంగా powers అన్నీ ఇవ్వటానికి ఆస్కారం వుండదు. డిసెంట్రలైజేషన్‌లో ఒక బాడీని ఏర్పాటుచేసి అక్కడ ప్రజలు ప్రాతినిధ్యం వహించేటట్లుగా చిన్న చిన్న కమిటీలను ఏర్పాటుచేసి, వాటికి కొన్ని functions ఇవ్వటం. ఈ మూడు పదాలకు ఈ అర్థాలు వున్నా ఈ three tier system ను కలిపి మనం అమలు జరపాలని ప్రయత్నించాము. కాని మనం అనుకొన్న ప్రకారంగా ఈ system ను అమలు పరచామా? మనం అనుకొన్న ప్రకారంగా ఎజన్సీలు function చేస్తాయా? లేవా అనే వాటిని చూచి సలహాలు ఇవ్వటానికి ప్రత్యేకమైన ఒక సంఘాన్ని వేయటం చాలా అవసరమని మనవిచేస్తున్నాము. మొత్తం భారతదేశంలో తొలిసారిగా మన ప్రభుత్వమే ఏర్పాటుచేసినందుకు నేను ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. వీటి functions లో కొన్ని ఇబ్బందులు కల్గుతున్నట్లుగా వున్నది. Standing Committees లో కాని జనరల్ బాడీలో కాని, కలెక్టరు యొక్క functionsలో కాని, Chairman యొక్క functions లో కాని మనం సవరించవలసినవి కొన్ని వున్నాయి. వాటిని మార్పుచేయకపోతే ఈ ఏజన్సీలు సరిగా function చేయలేవని నా నమ్మకం. అందువల్ల వాటిని త్వరగా సవరించాలని నేను మంత్రిగారికి మనవిచేస్తున్నాను. Plan programme యొక్క నిర్వహణలో జరుగుతున్న wastage గురించి కొన్ని విమర్శలు వస్తున్నవి. ఈ నాడు Plan programme లో ప్రతిరంగంలో, ప్రతి department లో ఒక ప్రక్క excess కావటం మరియొకప్రక్క లాప్స్ కావటం, మరోప్రక్క wastage ఎక్కువగా జరగటం చూస్తున్నాము అటువంటివి లేకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వముపై వుందని నేను మనవిచేస్తున్నాను

Planning and Development Department లో ఎక్కువ విమర్శలు వున్నవి. దానికి కారణం అక్కడ అనుకొన్నంత మార్పులు కలగకపోవటమే నని నేను అనుకొంటున్నాను. కనుక ఈ change in outlook లో ఉభయ పక్షాలలో అధికారులలో, అనధికారులలో, ప్రజలలో, ఎడ్మినిస్ట్రేషన్‌లో కొంత మార్పుజరిపించాలని కోరుతున్నాను. ప్రజలలో మార్పుతీసుకొనిరావటానికి ఒక విధానం వుంది. అది మనం తీసుకురానంతవరకూ వారిలో ఎలాంటిమార్పురాదు. Plan నిర్మాణంలో మనం క్రిందస్థాయినుండి, గ్రామ స్థాయినుండి ఎంతవరకు ఆలోచించలేమో అంతవరకు అది సంభవం కాదు. మనం చెప్పటంలో People's Plan అనటమే కాని అలా Plan నిర్మాణం క్రిందస్థాయినుండి జరగటంలేదని మనం మొదటిరెండు పంచవర్ష ప్రణాళికలవల్ల, అనుభవంవల్ల తెలుసుకొన్నాము. ఎంతవరకు క్రిందస్థాయినుండి Plan programme నిర్మాణం కాదో అంతవరకు ప్రజలలో ఎలాంటి మార్పు రాదని నేను ఈ ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

ఇక Local Self Government కు సంబంధించిన విషయం ఒకటి చెప్పి ముగిస్తాను. తెలంగాణాలో పంచాయితీలకు ఇంతవరకు కొన్ని టౌన్ మునిసిపాలిటీలకు, సిటీ మునిసిపాలిటీలకు కూడ ఎన్నికలు జరగలేదు. దాదాపు 8 సంవత్సరాలు దాటినా వాటికి ఎన్నికలు ఇంతవరకు ఎందుకు జరపలేదో తెలియటంలేదు. దానికి తగిన కారణం ప్రభుత్వం చూపించటంలేదు. కేవలం తేదీ పొడిగించటం తప్ప ఎన్నికలు జరపటంలేదు. దానివల్ల ప్రజలలో అనేక అపోహాలు కల్గుతున్నాయి. కనుక ఆ గ్రామ పంచాయితీలకు, మిగిలిన మునిసి పాలిటీలకు త్వరగా ఎన్నికలు జరిపించాలని కోరుతూ ఇంతటితో సెలవు తీసికొంటున్నాను.

*శ్రీ బి. సుబ్బారావు (బూరుగుపూడి-రిజర్వుడు): అధ్యక్షా, ప్లానింగుక్రింద Local Administration కు సంబంధించిన ప్రభుత్వానికి నేను కొన్ని సూచనలను చేయదలచుకున్నాను. గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న హరిజనులలో నూటికి 70 మంది వ్యవసాయకూలీలుగా జీవిస్తున్నారు. వారికి సర్వసాధారణముగ సంవత్సరములో వర్షాకాలములో రైతుల పనులు తప్ప, మిగతా కాలములో వారికి ఏలాంటి పనులు లేకపోవడమువల్ల, వారు తిండికి మలమల మాడుతూ ఉంటారు. అలాంటి పరిస్థితులలో నేను ప్రభుత్వానికి ఒక్క సూచన చేయదలచుకున్నాను. గ్రామాలలో ఉన్న హరిజనులకు co-operative basis మీద ఎక్కువగ industries పెట్టించి, వారికి తగినంత subsidy యిచ్చి, అందులో వారికి పనిపాటలు కల్పించవలసిందిగా కోరుతున్నాను. ఇంతేకాకుండా హరిజనులలో చాలామంది విద్య నేర్చుకుంటున్నమాట నిజమే కాని, చాలామంది IV Form, V Form, School final తప్పినవారు ఎక్కువగ ఉంటున్నారు. అలాంటివారు ప్రభుత్వములో ఉద్యోగానికి అర్హులుకారు. అలాంటి వారికి పనులు దొరకకుండా ఏదోవిధముగ కాలక్షేపము చేస్తూ ఉండే పరిస్థితి ఉన్నది. వారికి ప్రతితాలూకా కేంద్రములోను ఒక vocational school పెట్టించి తగినంత subsidy యిచ్చి, వారికి తగినపనులు కల్పించవలసిందిగా కోరుతున్నాను.

ప్లానింగులో హరిజనులకు సంబంధించిన విషయము మరొకటి చెప్ప దలచుకున్నాను. అందరిమాదిరిగా half contribution ఇస్తేనేకాని పనులు చేయటానికి వీలుకాదనే సమస్య హరిజనులకు కూడ వర్తింపజేస్తే, వారు భరించలేరు, అందువల్ల హరిజనుల విషయములో కొంత ఉదారభావము ప్రభుత్వము చూపించడము అవసరము. హరిజనుల విషయములో ఈ half contribution అనే రూలు వర్తింపజేయకుండా రద్దుచేసి గాని లేకపోతే అందులో బొత్తిగా వీలులేని పరిస్థితులలో నాల్గవ వంతో, అయిదవ వంతో

తీసుకుని పనులు జరిపించే పద్ధతినగాని **National Extension Schemes** అమలు పరచవలసిందిగా కోరుతున్నాను. తరువాత ప్లానింగు క్రింద నే **Rural Housing Schemes** కొన్ని ఉన్నవి. అరణ్యజాతులవారికి **pilot schemes** క్రింద **Houses** ను కట్టిస్తున్నారు. దానికి ఒక్కొక్క ఇంటికి వెయ్యేసి రూపాయల చొప్పున అప్పు ఇస్తామని ఆ స్కీములో ఉన్నది. అదేవిధముగ హరిజనులకుకూడ ఇస్తే తక్కిన జాతులవారి మాదిరిగా తీర్చుకోలేరు. అందువల్ల హరిజనుల విషయములో అందులో 75% అయినా **subsidy** గా ఇచ్చి, తక్కిన 25% అప్పుగా ఇస్తే కొంతవరకు వాళ్ళు తీర్చుకోటానికి వీలుగా ఉంటుంది. అలాంటి పద్ధతి అమలు జరపడము మంచిదని సలహా ఇస్తున్నాను.

తరువాత హరిజనులకు ఇళ్ళస్థలాల విషయములో **land acquisition** వ్యవహారము ఒకటి ఉన్నది. ఈ వ్యవహారము ఇప్పుడు పంచాయతీ సమితులకు అప్పజెప్పారు. ఇది సమితులకు అప్పజెప్పేటట్లయితే, యిందులో చాలా సాధకబాధకాలు ఉన్నవి. ఈనాడు **power politics** గ్రామాలలో కూడా హెచ్చు పెరిగిపోయినవి. హరిజనులకు యిళ్ళ స్థలముకోసము గ్రామములో ఏ భూస్వామిదైనా భూమి ఉంటే దానికోసము వాళ్ళు దరఖాస్తు చేస్తే, ఆ భూస్వామి పంచాయతీబోర్డు ప్రెసిడెంటుద్వారా పంచాయతి సమితి ప్రెసిడెంటును **influence** చేసి, దానిని త్రోసిపుచ్చటానికి ప్రయత్నము చేయటానికి వీలు ఉంటుంది. ఎందుకంటే ఆ పంచాయతిబోర్డు ప్రెసిడెంటు సహాయముతోనే ఆయన సమితి ప్రెసిడెంటుపదవికి వచ్చి ఉంటారు. అందువల్ల పంచాయతి బోర్డు ప్రెసిడెంటు మాటకు జవదాటడు. కాబట్టి ఈ విషయము పంచాయతి సమితి తేలికగా పరిష్కారము చేసి ఆ హరిజనులకు ఆ స్థలము వస్తుందన్నమాట కల్ల. కాబట్టి ఈ విధానమువల్ల ప్రయోజనము లేదు. ఇంతే కాకుండా గ్రామాలలో ఉన్న **politics** హరిజనులకు భూములు యిచ్చే విషయములో తప్పక అడ్డువస్తాయి. కాబట్టి ఈ వ్యవహారము సమితులకు అప్పజెప్పే బదులు ఇదివరకు మాదిరిగా దీనిని **Social Welfare Department** చేతులలో ఉంచితేనే మంచిది. ఇంకను వీలుగా ఉంటే ఇది జిల్లాస్థాయిలో జరిపించడము మంచిది. కాబట్టి ఈ **Land acquisition** వ్యవహారము పంచాయతీ సమితులు చేయగలదు అని అనుకోవడము చాలా పొరబాటు. మంత్రిగారు ఈ విషయమును గురించి పూర్తిగా గ్రహించి, ఈ విషయమును జిల్లా స్థాయిలో నడిపించే విధానమును అమలు జరపటానికి తగు చర్య తీసుకుంటారని ఆశిస్తున్నాను. నా నియోజకవర్గమునకు సంబంధించినవి ఒకటి రెండు విషయములు మంత్రి గారి దృష్టికి తేదలచుకున్నాను. రాజమండ్రి తాలూకాలో చాగల్నాడు **Water Supply Scheme** అని ఒకటి ఎప్పటినుంచో ప్రకాశం పంతులుగారి

హాయామునుంచి pendingగా ఉన్నది. కాని అది యింతవరకు అమలులోనికి రాలేదు. ఆ స్కీము అమలుపరిస్తే 14 గ్రామాలకు మంచినీరు సప్లయి కాగల స్కీము అందువల్లనే ఆ గ్రామాలకు Chagalnad villages అని పేరు వచ్చింది. ఆ గ్రామాలలో నూతులు లేవు, చెరువులు లేవు ప్రతి సంవత్సరము పశువులకు గాని, మనుష్యులకు గాని త్రాగటానికి మంచినీరు లేక చాలా యిబ్బంది పడుతున్నారు. నీరుకోసము ఆ గ్రామాలవారు పడే బాధ అంత ఇంత అని చెప్పనలవి కాదు ఈ స్కీము విషయము ప్రతి బడ్జెటు సమావేశము లోను మంత్రిగారి దృష్టికి తెస్తూనే ఉన్నాను ఈ స్కీమును గురించి ప్రశ్నల సందర్భములో మంత్రిగారిని అడిగితే, American Bore Wells ను గురించి పరిశీలన జరుగుతున్నది అది fail అయితే, ఈ స్కీమును గురించి తప్పకుండా ఆలోచిస్తామని ఈ శాసనసభలో ఆనాడు మంత్రిగారు సమాధానము చెప్పారు. ఈ 1960-61 బడ్జెటులో ఈ స్కీమును గురించి ఉన్నదేమో అని వెదికితే, ఇందులో రాలేదు ఇది ఎప్పటినుంచో పరిశీలనలో ఉన్నదని చెబుతూ వస్తున్నారు. ఇది చాలా ముఖ్యమైన స్కీము. ఇది గోదావరి నదికి సమీపములో ఉన్నది. గోదావరి నదిలోనుంచి నీరు రిజర్వాయరు మూలముగా నిలువచేసి అక్కడ నుంచి pipes ద్వారా ఆ గ్రామాలకు సప్లయి చేయాల్సిన స్కీము ఇది ఇది ప్రజలకు మంచినీరు సప్లయిచేసే స్కీముగనుక ఈ సంవత్సరమే దీనిని take-up చేస్తారని ఆశిస్తున్నాను. అదేవిధముగ బురదకాలవ రిజర్వాయర్ స్కీము అని మరొక స్కీము ఉన్నది ఇటు రాజమండ్రికి, అటు గోపవరం, బూరుగపూడి ఫిర్కాలకు షుమారు యాభై గ్రామాలకు చాలా అవసరమైన స్కీము అది ఇదివరకు శ్రీ జె వి నరసింగరావుగారు P.W.D. మంత్రిగా ఉన్నప్పుడు దానిని వచ్చి చూచారు. వారు అక్కడికి వచ్చినప్పుడు ఆ రెండు ఫిర్కాల గ్రామాలవారు వచ్చి వారితో ఆ కాలవ అవసరమును గురించి చెప్పుకున్నారు తప్పకుండా ఆలోచిస్తానని చెప్పి వచ్చారు దీనికి సంబంధించిన ఉద్యోగులుకూడ పరిశీలించారు అది చాలా తక్కువ డబ్బుతో పూర్తిఅయ్యే స్కీము. ఆ రెండు ఫిర్కాల గ్రామాలకు రెండుపంటలకు నీరు అందించగలదు. ఆ భూములకు వర్షాధారము తప్ప వేరే నీటివసరు లేదు. వర్షాలు కురిస్తేనే పంటలు పండుతాయి. ఆ స్కీమును అమలుపరిస్తే సుమారు 50 గ్రామాలకు నీరు అంది, ఆ గ్రామాలు బాగుపడుతాయి గనుక ఆ స్కీమును త్వరలో అమలు జరుపుతారని ఆశిస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ పి రాజగోపాలనాయుడు (తవనంపల్లి) : అధ్యక్షా, శ్రీ పి. రంగారెడ్డిగారు కొత్తమంత్రివర్గము క్రింద ప్లానింగుశాఖను నిర్వహిస్తున్నారు. వారు మంత్రి కాకముందు కూడ ఈ జాతీయ విస్తరణ కేంద్రాలనుగురించి ఎక్కువగ

శ్రద్ధతీసుకుంటూఉండేవారు ఈ విషయములో ప్రతిపక్షమునుంచి వచ్చేవిమర్శలు సూచనలు కాకుండా ప్రజలు యీ కేంద్రాలలో ఏలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నారో అవి అన్నీ విని ఎక్కువశ్రద్ధ తీసుకుంటారని ఆశతో ఉన్నారు. అదే ఆశతో నేను నా ఉపన్యాసమును ప్రారంభిస్తున్నాను. ఇంతకుముందు జిల్లా బోర్డులు ఉండేవి. మనకు దేశములో ప్లానింగు ప్రారంభము అయిన తరువాత, జాతీయ విస్తరణ కేంద్రాలను ఏర్పాటుచేసిన తరువాత ఈ జిల్లా బోర్డులను రద్దుచేయాలని ఆందోళన తీసుకుని వచ్చాను. ఆనాడు A. I. C C సెక్రటరీగా ఉన్న అల్లూరి సత్యనారాయణరాజుగారు అందుకు ఒప్పుకోలేదు. కాని బల్వంతరాయి మెహతాగారు కమిటీ రిపోర్టును సవరించిన తరువాత జిల్లాబోర్డులు మార్పుచెందాలనే ఆలోచనకు వారు వచ్చారు. అది చాలా సంతోషకరమైన విషయము. అదేవిధముగ జిల్లాపరిషత్తులు, పంచాయతీ సమితులు ఏనాడు అయితే ప్రారంభము అయినవో ఆనాడే ప్లానింగు కార్యక్రమము అంతా జిల్లాపరిషత్తులకు, పంచాయతీ సమితులకు అప్పగించారు. అది జరిగిన తరువాత కూడ ఈ ప్లానింగు డిపార్టుమెంటు, Local Administration Department వేరువేరుగా ఎందుకు ఉండాలో ఆలోచించాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఎందుకంటే, ప్లానింగు అంతయు Local Administiation Departmental Agencies కు అప్పగించినప్పుడు ఈరెండు డిపార్టుమెంట్లు కూడ ఒకటిగా సమన్వయపరచటానికి వీలున్నది. తరువాత Community Development programme కూడ విస్తరింపు చేయాలని ఆలోచన ప్రభుత్వానికి ఉన్నది గనుక, ఇవి అన్నీ ఒకే డిపార్టుమెంటుక్రింద ఉండేటట్లుగా చేస్తే చాలా బాగా ఉంటుంది. తరువాత Local Development works అనేవి ఉన్నవి వీటిద్వారా ఎక్కెడెక్కడ రోడ్లు వేయాలో అవి అన్నికూడ వేయటానికి వీలుంటుంది. అయితే జాతీయ విస్తరణ ప్రణాళికను మనము ఎక్కడైతే ప్రవేశ పెట్టియున్నామో, ఎక్కడైతే Community Development projects ప్రవేశ పెట్టియున్నామో, ఇంతవరకు అక్కడ జరుగుతున్నటువంటి అదనపు అభివృద్ధి ఏమిటి ? ఈనాడు Non - Block area లో ఒక కార్యక్రమమును తీసుకున్నప్పటికినీ, లేదా బ్లాకు ఏరియాలో ఒక కార్యక్రమమును తీసుకున్నప్పటికినీ, అక్కడ ఒక స్కూలు కట్టించడమో, లేదా ఒక బావి త్రవ్వించడమో, ఇలాంటి పనులే కనబడుతున్నవి. అంతకంటే అభివృద్ధి కనబడదు. ఏ ఉద్దేశ్యముతో అయితే యీ జాతీయ విస్తరణ ప్రణాళికలను అమలు జరపాలని అనుకున్నామో, ఆ ఉద్దేశ్యము పూర్తిగా నెరవేరిందా అని అడుగుతున్నాను. అక్కడఉన్న గ్రామము యొక్క స్వరూపము మారిందా ? అక్కడ ఉంటున్న ప్రజల దృక్పథము మారినదా ? వారందరు గ్రామాలను పరిశుభ్రముగ ఉంచగలుగుతున్నారా ? అది అంతా లేకపోతే, ఈ development

యొక్క ఉద్దేశ్యమేమిటి? ఆ పనులన్నీ చేయటానికి మనము ప్రయత్నించాలి. అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా జరగటానికి, వాటియొక్క ఫలితములు ప్రజలు పొందటానికి ప్రభుత్వము తీసుకునేచర్యలు ఏమిటి అని అడుగుతున్నాను. ఇవి జరగకపోతే, వాటివల్ల ప్రయోజనము ఏమిటి? దీనిక్రిందఅయ్యే ఖర్చు అంతా వృధాఅనే నేను అభిప్రాయ పడుతున్నాను.

. తరువాత గవర్నమెంటు డిపార్టుమెంట్లలో duplication of posts ఎన్నో ఉన్నవి ఒక్క ఉదాహరణ చెబుతాను ఈనాడు S. E. O.s అని ప్రభుత్వము నియమించింది. ఇందులో మగవారు ఆడవారుకూడ ఉన్నారు. వీరితోబాటు Deputy Inspectors of Schools కూడ పనిచేస్తున్నారు. ఒక్కొక్కచోట ఇద్దరు S E. O s ఒక Deputy Inspector of Schools పని చేస్తున్నారు. ఈముగ్గురు అక్కడచేసే పని ఏమి ఉన్నది? ఇద్దరు S E. O. లే అంత పని చేయగలుగుతారు ఒక్కొక్క బ్లాకులో ఉన్న పంచాయితీ సమితుల jurisdictionలో ఉన్న Schools ను అన్నీ ఈ ఇద్దరు S E O.s కు అప్పజెప్పితే చాలు, Deputy Inspector of Schools అనవసరమనే నా అభిప్రాయము. ఈ విధముగ Department లో Duplication of posts, excess staff ఎంతో కనబడుతున్నది ఈలాంటి duplication తగ్గించవచ్చు. ప్రభుత్వము ఈ విషయాన్ని గురించి ఆలోచించవలసిందిగా కోరుతున్నారు.

ఈనాడు establishment charges చూస్తే, సుమారు నూటికి 50 వంతులు establishment క్రిందనే ఖర్చు అయిపోతున్నది. దీనిని తగ్గించాలి లేక, దీనికి మనము ఎంతఅయితే ఖర్చు పెడుతున్నామో అంత ఎక్కువగా పన్నులు ఇచ్చుకోవాలి అందువల్లనే ఎక్కువగా పన్నులు వేసేదానికి ప్రయత్నం చేస్తున్నాము. ఈనాడు మన taxation principle ఏమిటి? Decentralisation అన్నారు ఈ విషయం ముఖ్యంగా మంత్రిగారు గమనించవలసిన అవసరమున్నది. Decentralisation అంటె ఏమిటి అనేదాన్ని మనం ఈనాడు చర్చలలోకి తీసుకొని రావలసిన అవసరమున్నది. Decentralisation అంటె, ప్రభుత్వానికి వస్తున్నటువంటి ఆదాయాన్ని కూడా decentralise చేయడమా, మానడమా? అధికారాన్ని ఇతరులకు ఇస్తామని అన్నారు. ఈ నాడు అదనంగా పన్నులు పంచాయితీ సమితిద్వారా వసూలు చేయాలని అన్నారు. ఈ నాడు అయిదణాలు సెస్సు వసూలుచేస్తు ఉంటె, అది ఎనిమిది అణాలకు పెంచుకొనే దానికి పంచాయితీ సమితులకు, జిల్లా పరిషత్తులకు శాసనంద్వారా అధికారం ఇచ్చారు. అలాగె land transfers మీద ఎక్కువగా అదనపు పన్నులు వసూలు చేసేదానికి, labour-tax అని చెప్పి రైతాంగంచేత బలవంతముతో పనులు చేయించడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ నాడు ఉన్నటువంటి

ఆదాయంలో కొంత పంచాయితీలకు ఇవ్వడానికి గాను, అదనంగా రైతుల మీద 5, 6 కోట్లు వరకు, మరల పన్నులు వేసేదానికొరకు ప్రయత్నించడం మంచిదేనా అని మంత్రిగారిని అడుగుతున్నాను. ఈ taxation policy లో మార్పు లేనంతవరకు రైతాంగానికి ఇది చాలా భారంగా ఉంటుందని నేను మంత్రిగారికి విన్నవించుకొంటున్నాను. అందువల్ల ఈ block areas లో ఉండే ఉద్యోగస్తులను తగ్గించాలి, వారిని తగ్గించినట్లైతే, మనము ఎక్కువగా పన్నులు వేయవలసిన అవసరం ఉండదు.

రెండవది, ఈ three tier system అనేది ఒకటి పెట్టాము. ఇది జనాలలో ఏలాంటి ఫలితము కలిగిస్తుంది అనేది మనం ఆలోచించుకోవాలి ఏనాడైతే జిల్లాబోర్డు ఎన్నికలు ప్రత్యక్ష ఎన్నికలు ద్వారా జరుగుచుండెనో అప్పుడు ఏ గ్రామంలో కూడా జరగడం అనేది లేకుండా ఉండేది పంచాయితీల ఎన్నికల విషయంలో కూడా ఏ పంచాయితీకి ఆ పంచాయితీ ప్రత్యేకంగా ఉండేది గనుక, ఎటువంటి influence లేకుండా, ఎటువంటి pressure లేకుండా, politics లేకుండా పంచాయితీ ఎన్నికలు జరిగేదానికి వీలుండేది కాని ఈనాడు ఎప్పుడైతే, స్థానికసంస్థలలో కూడా మనము పార్టీలు తెచ్చేదానికి ప్రయత్నము చేశామో, ఎప్పుడైతే, ఒక పంచాయితీ ప్రశిడెంటు జిల్లా పరిషత్తు ప్రశిడెంటుగా ఉండాలనుకొంటాడో, ఎప్పుడైతే ఆ విధంగా అవడానికి అవకాశమున్నదో, అప్పుడు ఆయన జిల్లా మొత్తం పంచాయితీలలో కలుగజేసుకొనే దానికి వీలు ఉన్నది ఆలాగే పంచాయితీసమితి ప్రసిడెంటు కావాలని అనుకొనే ఆయన తనకు నిమిత్తములేని మరొక పంచాయితీలో కలుగజేసుకొనేదానికి వీలున్నది. ప్రతి ward కు communist party అని, congress party అని స్థానిక సంస్థలలో రాజకీయపార్టీలు పెట్టేటట్లయితే, మనము ఏ ఉద్దేశంతో అయితే పంచాయితీ సమితులను జిల్లా పరిషత్తులను పెట్టినామో, ఆ ఉద్దేశము నెరవేరుతుందేమో చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఎందువల్లనంటె, గ్రామాలలో ఉన్నటువంటివారు ఏకంగా ఉండి, ఉద్యోగస్తులకైతేనేమి, ప్రసిడెంట్లకైతే నేమి మొత్తంగా సహాయము చేస్తేనే అక్కడ ఉన్నటువంటి పనులు జరగడం కష్టంగా ఉంటుంది. అటువంటప్పుడు, ఈ విధముగా జనాన్ని పార్టీలవారీగా బద్దలు చేసినట్లయితే, గ్రామాలలో ఉన్నటువంటి ఆ జనాన్నంతా mobilise చేయాలన్నట్లయితే ఆ పంచాయతీ ప్రసిడెంట్లకు వీలుంటుందా లేక అక్కడ ఉన్నటువంటి Village Level Workers కు వీలుంటుందా అని అడుగుతున్నాను. పంచాయితి సమితి ప్రెసిడెంటు ఒక పార్టీకి చెందినవాడుగా ఉన్నప్పుడు మిగతా పార్టీలవా రందరిని mobilise చేసేదానికి వీలుంటుందా అని అడుగుతున్నాను. కనుక కనీసం ఈ స్థానికసంస్థలలోనైనా సరే ఈ రాజకీయాలు దింపించకుండా ఉండేటట్లు చూడాలని మంత్రిగారిని కోరుతున్నాను.

తరువాత పంచాయితీ ఎన్నికలలో secret ఎన్నికలు లేకుండా బహిరంగ ఎన్నికలు కావడంవల్ల, minorities గా ఉన్నటువంటి వారికి చాలా చిక్కులు కలుగుతున్నాయి అంతే కాకుండా చాలామంది భయపడి వోటుచేసే దానికి చాలా ఇబ్బంది పడుతున్నారు. వాంమీద వొత్తిడి ఎక్కువ అవుతున్నది. పంచాయితీల శాసనంమీద జరిగినటువంటి చర్చలలోకూడా అన్ని పార్టీలవారు ఈ బహిరంగ వోటింగు పద్ధతిని వ్యతిరేకించారు. కాంగ్రెసు సభ్యులుకూడా దీనిని గట్టిగా వ్యతిరేకించారు. కనుక రహస్యపు వోటింగు పద్ధతినే పెట్టాలని కోరుతున్నాను Select Committee stage లో నైనా సరే దీనిని తప్పని సరిగా పరిశీలిస్తారని నేను అభిప్రాయపడుతున్నాను

ఇక పంచాయితీ సమితులలో adopt చేసేటటువంటి procedure తో ఒక చిక్కు ఉన్నది ఈనాడు ఎవరైతే majority గా ఉన్నారో వారు minorities ను ఖాతరు చేయడం లేదు. ఈనాడు శాసనసభలో, అసెంబ్లీలో గాని, కౌన్సిలులోగాని, ఒకవైపు కాంగ్రెసుపార్టీ మరొకవైపు ప్రతిపక్షము ఉండినా, ఆ procedure ను implement చేయడానికి అసెంబ్లీలో స్పీకరుగారు కౌన్సిలులో చైర్మన్‌గారు ఉన్నారు కనుక ఈ విధముగా శాసనసభలో ఆ procedure ను implement చేయడానికి వీలుకలుగుతున్నది. కాని పంచాయితీ సమితులలో ఆ procedureను implement చేసేవారు లేక minority గా ఉన్నటువంటి group కు ఏమాత్రం protection లేకుండా ఉన్నది వారు ఏదైనా ఒక తీర్మానం ప్రవేశపెట్టాలన్నాకూడా, ఆ తీర్మానాన్ని కనీసం minutes book లో వ్రాసేదానికి కూడా వీలులేకుండా, వారు ఏమి ప్రయత్నము చేసేదానికికూడా వీలులేకుండా పోతున్నది. అలాంటి చిక్కు చాలా చోట్ల ఉన్నది. minority గా ఉన్నటువంటివారు తమ దృక్పథాన్ని వెలిబుచ్చేదానికి గాని, తీర్మానం రూపంలో పెట్టేదానికి గాని వీలులేకుండా పోతున్నది.

తరువాత Standing Committees కు elections జరిపేటప్పుడుగాని లేదా ఏ ఎన్నికకైనా జరిపేటప్పుడు గాని, దానిని special meeting గా convene చేస్తే మంచిది. ఎందువల్లనంటే, ఎన్నికల సందర్భంలో ప్రత్యేక సమావేశము కాకుంటే ordinary meeting గా దానిని treat చేసినట్లయితే ఆ మీటింగులో మిగతా subjects కూడా చర్చ చేయవలసి యుంటుంది. ఎన్నిక లన్నప్పుడు, పార్టీల రభస ఎక్కువ ఉద్రేకం ఉంటుంది. అలాంటప్పుడు ఆ మీటింగులోనే ఇతర subjects కూడా ఏ విధముగా చర్చ చేయగలుగుతారో, ఆ చర్చల ధోరణి ఏ విధంగా ఉంటుందో ఆలోచించవలసిందని కోరుతున్నాను. కాబట్టి ఆ ఎన్నికల సందర్భములో special meeting ఉండాలి గాని ordinary meeting ఉండకూడదని నేను అభిప్రాయపడుతున్నాను.

తరువాత mode of service of notices కూడా సరియైనపద్ధతిలో ఉండేటట్లు చూడాలి. నోటీసులన్నీ పంచాయతీ సమితి సభ్యులకు post లో వేస్తున్నారు. 25 వ తేదీ కొన్ని, 22 వ తేదీకొన్ని 20 వ తేదీ కొన్ని వేస్తున్నారు. ఈ విధంగా clear notice లేకుండానే ఎన్నికలు జరపడం, దానివలన ఘర్షణలు పడడం, మరల ప్రభుత్వందగ్గరకు stay orders కొరకు పరుగెత్తుకొనిరావడం జరుగుతున్నది. కనుక ఈ mode of service ను గురించి ప్రత్యేకంగా ఆలోచించవలసిన అవసరం ఉన్నదని మనవిచేస్తున్నాను. జిల్లాపరిషత్తులు వస్తే వచ్చినాయి, పంచాయతీ సమితులు వస్తే వచ్చినాయి. కాని అక్కడ ఉన్నటువంటి సిబ్బందికి మాత్రము జీతాలు రాకుండా చాలా ఇబ్బంది పడుతున్నారు అని చాలా మంది చెప్పినారు Accounts విషయములో departments లో చిక్కులు వుండవచ్చు కాని వాటితో వారికి నిమిత్తంలేదు. 2,3 నెలలు వారికి జీతాలు రాకుండాపోతే, వారికి చాలా కష్టంగా ఉంటుంది. అంతేగాక, ఈ మధ్యన చిత్తూరు జిల్లాలో famine area లో జిల్లా బోర్డువారు Highways వారు famine relief work చేయించారు. ఆ relief work కొరకు ఎవరో డబ్బు పెట్టి ఆ రోడ్లన్నీ వేశారు. సుమారు 40, 50 వేల రూపాయలవరకు ఖర్చుపెట్టారు కాని ఇప్పటికి 4, 5 నెలలు అయినప్పటికినీ, వారికి ఆడబ్బు చెందలేదు అంటే వారు ఏలాగు పనిచేస్తారో అర్థంకావడంలేదు. ఆ గ్రామాలలో ఉన్నటువంటి రైతులు వాటిని సక్రమంగా వేసుకొన్నారుగాని వాళ్ళకు ఇంతవరకు ఆ డబ్బు అందలేదు ఈరోజున ఆ గ్యాంగు కూలీలకు teachers కు కూడా డబ్బు అందలేదు. వారికి ఇచ్చే జీతాలు ఇంతవరకు ఇవ్వకపోతే వారు ఎలాగు పనిచేస్తారు? ఉగాది త్వరలో వస్తున్నది గనుక, కనీసం ఉగాది ముందు నాటికైనా వాళ్ళకు జీతాలు సక్రమంగా ఇప్పించేటట్లు చూడాలని మనవి చేస్తున్నాను.

తరువాత Local Development Works గురించి ఒక మాట చెప్ప దలచుకొన్నాను. ఈ L. D Works అనేవి చాలా ముఖ్యమైనవి, అభినందించ దగినవి. ఎందువల్లనంటే ఏ గ్రామంలోనైనా సరే, ఎవరితో నిమిత్తంలేకుండా, ఆ రైతులే అంతా కూడా చేసుకోగలిగిన పనులు అవి. వీటికొరకు ఇంకొక సంవత్సరములోనో, రెండు సంవత్సరములలోనో మేము అన్ని blocks ఏర్పాటుచేస్తాము, పంచాయితీ సమితులు ఏర్పాటుచేస్తాము అని అంటున్నారు గాని, ఇప్పుడు జరుగుతున్న పద్ధతిప్రకారం, ఆ లెక్కలుబట్టి చూస్తే, ఆ blocks అన్నీ ఏర్పాటుచేసేదానికి సుమారు నాలుగేండ్లయినా పట్టుతుందేమో అనిపిస్తుంది. అందువల్ల non-block areas లో ఈ సంవత్సరం L. D. Works ఇస్తామని అన్నారు. అందులోను బావులకే ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. ఈ

బావులకు కూడా 50% మాత్రమే ఇవ్వడం జరుగుతున్నది. రాయలసీమలో, వెనుకబడిన ప్రాంతాలలో, తెలంగాణా ప్రాంతాలలో ఈ 50% కూడా యిచ్చినది ఉపయోగించుకోలేకపోతున్నారు. ఈనాడు చిత్తూరు జిల్లాలో నూటికి 90 వంతులు వెనుకకు ఇచ్చేస్తున్నారు

దానిని ఏదైనా స్కూలు బిల్డింగ్‌కు గాని, ఇతరత్రా ప్రయోజనకరమైన వాటికి గాని utilize చేస్తామంటే రూల్సు లేకపోవడంవల్ల ఉద్యోగస్థులు ఏమీ చేయలేక డబ్బు ఇవ్వలేకుండ ఉన్నారు. ఒకటి రెండు సంవత్సరములు L. D. Works గడువు పొడిగిస్తూ స్కూలు బిల్డింగ్స్‌కు గాని, రోడ్సు వేసుకొనుటకు గాని వీలు కలుగజేసేట్లు కేంద్ర ప్రభుత్వముమీద వత్తిడితీసుకురావాలి పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తులు వచ్చిన తరువాత, స్కూల్సుకోసము, ఇండ్ల కోసము ఇక్కడ మంత్రిగార్ని అడుగుటకు అవసరంలేదని అనుకొన్నాము. V. R. D. Schemes శాంక్షన్‌కొరకు కలెక్టర్లనుంచి గవర్నమెంటుకు రావాలి, గవర్నమెంటువారు సెంట్రల్ గవర్నమెంటుకు పంపితే వారు శాంక్షన్ చేస్తున్నారు. కాని సెంట్రల్ గవర్నమెంటు allotments స్టేటు గవర్నమెంటుకు పంపి, వారు కలెక్టర్సుకు పంపితే వెనువెంటనే వారు శాంక్షన్ చేసే అవకాశం ఉంటుంది. కాని sanctioning authority పైన పెట్టుకొన్నారు అలాగే Social Welfare Department లో యానాదులకొరకు బావులు త్రవ్వాలన్నా, ఇండ్లు కట్టించాలన్నా, వీటన్నిటికి సెంట్రల్ గవర్నమెంట్ శాంక్షన్ చేస్తేనే తప్ప వీలులేకుండ ఉన్నది. ఈనాడు Social Welfare Work అంతా జిల్లా పరిషత్తులకు, పంచాయితీ సమితులకు యిస్తున్నాము. వారికొరకు చేయవలసిన పనులకు ముందు పంచాయతీ సమితులవారు లెక్క కట్టాలి దానిని జిల్లా పరిషత్తు ఆమోదించాలి. మరల రాష్ట్ర ప్రభుత్వము, కేంద్ర ప్రభుత్వము ఆమోదించాలి, ఇంతకు ముందు మూడు మెట్లు ఉంటే ఇప్పుడు నాలుగు మెట్లు వచ్చి ఇంకా ఆలస్యం జరగడానికి తోడ్పడుతోందిగాని, దానివల్ల ఏమి లాభము ఉన్నదో ఆలోచించవలెనని కోరుతున్నాను. రైతులకు ఎరువులు కావాలంటే మొట్టమొదట కర్ణం సర్టిఫికేట్ కావాలి, పంచాయతీ బోర్డు ప్రెసిడెంటు సర్టిఫికెట్ కావాలి, పంచాయతీసమితి ఆమోదం కావాలి. తరువాత జిల్లా అగ్రికల్చరల్ ఆఫీసరువద్ద శాంక్షన్ కావాలి. ఈవిధంగా నాలుగుచోట్ల రైతులు తిరిగి, తరువాత ఎరువుల డిపోవద్దకు పోవాలి అక్కడ ఎరువులు లేకపోతే రైతులుపడే బాధ, వీరందరివద్దకు తిరగడానికి అయ్యే ఖర్చు, ఇదంతా రైతులు ఏవిధంగా భరిస్తారో మంత్రిగారు గ్రహించాలని కోరుతున్నాను

*శ్రీ టి. లక్ష్మీనారాయణరెడ్డి (ఆనపర్తి) : అధ్యక్షా, ఈరోజు మనముందు ఉంచిన డిమాండ్సును బలపరుస్తూ ఒకటి రెండు విషయాలు చెప్పదలచుకొన్నాను.

ఈ డిమాండుకు సంబంధించి రెండు ప్రధాన సిద్ధాంతాలను దృష్టిలో పెట్టుకొని మనము నడుస్తున్నాము. (1) అధికార వికేంద్రీకరణం జరగాలి. అధికారం ప్రజాదత్తం చేయాలని, (2) చిరకాలంనుంచి నిద్రాణమైయున్న పల్లెప్రజలలో చైతన్యం కలిగించి వారిని భౌతికంగా, మానవులుగా అభివృద్ధి చేయాలని— ఈ రెండు సిద్ధాంతాలు దృష్టిలో పెట్టుకొని పథకములు వేసుకొంటున్నాము. వీటి అమలుకు సాధనములుగా పంచాయితీ సమితులు, పరిషత్తులు ఏర్పాటు చేసుకొన్నాము. ఎంతవరకు ఈ ఆశయములు కమ్యూనిటీ డెవలప్‌మెంటు ప్రోగ్రాముల ద్వారా సాధించుకొన్నాము అనేది ఆలోచిస్తే, మనరాష్ట్రములో చాలఅభివృద్ధి గాంచామని, చాలవరకు మన ఆశయములను నెరవేర్చుకొన్నామని మనము సరైన మార్గములోనే ముందుకు పోతున్నామని తెలుస్తుంది. ముఖ్యముగా మన రాజకీయ పార్టీలుఅన్నీ సిద్ధాంతములో ఈ పదకాల నన్నిటినీ ఒప్పుకొనుటవల్లను, planning యొక్క ఆవశ్యకతను ఎక్కువమంది గుర్తించుటవల్లను ఇన్ని సత్ఫలితాలు ఏర్పడినవని అనుకొంటున్నాను. మన ప్రజలనందరినీ చాలవరకు planning minded గా చేయగలిగాము. అది చాల సత్ఫలితాలు యిచ్చిందని అనుకొంటున్నాను. ఇలాంటి ప్రశాంత వాతావరణములో ఒక తోకచుక్క పుట్టింది అది ఏమంటే-స్వతంత్రపార్టీ వారికి ప్లానింగులో నమ్మకము లేనట్లుగా వారి ఉపన్యాస ధోరణులలో తెలియుచున్నది.

**శ్రీ పి. రాజగోపాలనాయుడు :** ప్లానింగులో మాకు నమ్మకము లేదని కాదు. ప్లానింగువల్ల జనానికి నష్టము కలగకుండ చూడాలి.

***శ్రీ టి లక్ష్మీనారాయణరెడ్డి :** అధ్యక్షా, నేను రాజగోపాల్‌నాయుడు గారి ఉపన్యాసమునుబట్టి చెప్పుట లేదు వారి నాయకులు ప్రతిచోట చేస్తున్న ఉపన్యాసమును పురస్కరించుకొని చెబుతున్నాను Planning Commission ఉండకూడదని వారి ధోరణిగా ఉన్నది ఈ సిద్ధాంతముమీద వారికి ఎక్కువ బలము చేకూరితే ఈ అభివృద్ధికి నిరోధము కలుగుతుందేమోగాని, తతిమ్మా పార్టీలన్నీ ఈ సిద్ధాంతాన్ని గుర్తించినవి కాబట్టి ఈ కార్యక్రమాలద్వారా మన ఆశయాలను తప్పనిసరిగా జయప్రదము చేసుకొంటామని పూర్తిగా నాకు నమ్మకము ఉన్నది.

ఈ డెవలప్‌మెంటు ప్రోగ్రాములకు సంబంధించి నాకు ఒక ప్రధాన లోపము కనపడుతోంది. మన ప్లానింగ్ ప్రోగ్రామ్ చాలా rigid గా flexibility లేకుండ మొనోలిథిక్ వేలో నిర్మాణం చేయబడినదేమో ననుకొంటున్నాను.

ఈ N.E.S. Blocks, నీటి విషయములో సెంట్రల్ గవర్నమెంటు వారు ఆదేశాలు యిస్తారు. B.D.O. ఉండాలని, S.E.O. ఉండాలని, Village

Level Worker ఉండాలని, Extension Officer ఉండాలని ఒక rigid programme యిచ్చి దానిని అమలు జరపాలసి ఆదేశాలు యిస్తారు. వాటిని మన యిష్టను వచ్చినట్లు స్టేటు గవర్నమెంటు మార్చుటకు అధికారము లేదేమోనని అనుకొంటున్నాను అటువంటి rigid policy వలన మనకు జరగ వలసిన అభివృద్ధి జరుగుటలేదని అనుకొంటున్నాను ఈ దేశంలో అటువంటి రిజిడ్ పాలసీకి అవకాశం లేదు. దానికి చారిత్రిక కారణాలు ముఖ్యంగా చెప్పుకోవాలి. ఈ దేశం పలుతావులలో ఒకే విధంగా అభివృద్ధి జరగలేదు. ఆర్థికంగాగాని, రాజకీయంగా గాని, కల్చరల్‌గాగాని, అభివృద్ధి సమత్వముగా లేదు. దానికి కారణం ఈ దేశంలో అనేక విధాల పరిపాలన, స్వతంత్రరాజుల క్రింద, జమీందార్లక్రింద, ఈ విధంగా జరుగుటవల్ల, అన్నిచోట్ల ప్రజలలో చైతన్యం ఒకే విధంగా లేకపోవుటవల్ల, అనేక ఇబ్బందులకు కారణం అవు తోంది. ముఖ్యంగా జమీందారీ పరియాలలో ఫ్యూడల్ వ్యవస్థ సిద్ధాంతాలమీద పరిపాలన సాగింది అటువంటిచోట్ల, developed ప్రాంతాలలో ఉన్నట్లు స్కీమ్సు పెట్టితే అభివృద్ధి చెందవు. కుంటుపడతాయి. ఆయాప్రాంతాల అవస రాలనుబట్టి ఆలోచించి allotments ఇచ్చి, అందుకు అవసరమైన సిబ్బందినే ఉంచుకొని, మిగతాది విడిచిపెట్టుటకు తగిన స్వేచ్ఛ స్టేట్ గవర్నమెంటుకు ఉంటే ఈ కార్యక్రమాలవల్ల ఎక్కువ అభివృద్ధిని సాధించవచ్చునని నమ్ము తున్నాను.

ఈ ప్లానింగ్‌లో ఇంకొక లోపము ఉన్నది. ఆశయం ఎంత మంచిదైనా, ఎన్ని మంచిశాసనాలు చేసినా అమలులో పెట్టే అధికారులు ఆ spirit ను అర్థము చేసుకొనకపోతే పనులు సక్రమంగా జరగవు. అభివృద్ధి కుంటుపడుతుంది. నిస్సందేహంగా ఇప్పుడు మన N. E. S. Blocks లో కొంతమంది round people in squareholes లా ఉన్నారని అనుకొంటున్నాను. ముఖ్యంగా B. D. O. ఉద్యోగాలకు రెవిన్యూ డిపార్ట్‌మెంట్ నుంచి వచ్చినవారు one or two percent తప్ప ఎక్కువమంది ఈ ఉద్యోగానికి తగినవారుకారు అనిపి స్తుంది. వారు ఇతరత్ర efficient అయి ఉండవచ్చు. కాని B. D. O. లుగా ఉండటానికి తగనివారైనప్పటికి ఇందులోనే continue అవుతున్నారు. అటు వంటివారివల్ల అభివృద్ధి కుంటుపడుతుంది. వారిని parent department కు పంపివేయుట మంచిది. ఈ note లో youth clubs, యువతీమండలి లాంటివి చాల ఏర్పాటు చేశామని అంకెలు ఇచ్చారు. కాని అవి చాలవరకు bogus అయి ఉండాలి. లేక నిర్మాణము చేసిన తరువాత పనిచేయకుండ పోయివుండాలి. అవి అన్నీ శక్తివంతంగా పని చేస్తున్నవని గాని, అమలులో ఉన్నవని గాని అనుకొనుటకు వీలులేదు. అవి స్థాపించాలని ఉన్నది కాబట్టిన్నీ, వాటిమీద

ఇంతఖర్చు పెట్టాలని ఉన్నది కాబట్టిన్నీ, fictitious గా నిర్మాణంలో ఉన్న వే గాని పనిచేయుట లేదని అనుకొంటున్నాను

Japan cultivation గురించి మనం చాల ఎక్కువగా ప్రచారం చేసు కుంటూ వచ్చాము. నా అనుభవంలో డెల్టా ప్రాంతాలలో రైతులు దానికి ఎక్కువగా ఆకర్షింపబడడం లేదు. చాలచోట్ల యిదివరకు జపాన్ పద్ధతి cultivation పెట్టిన వాళ్ళంతా అది యిప్పుడు వేయడంలేదు. రోడ్డుకు దగ్గరగా ఎకరం, రెండు ఎకరాలలో officer లను సంతృప్తిపరచడానికి చేస్తున్నారు గాని అది యిప్పుడు సత్ఫలితాలను యివ్వడం లేదని నేను అనుకుంటున్నాను.

Village Panchayats Act అని మనం ఒక క్రొత్త Act ను చేయబో తున్నాము. Village Officers అయిన మునసబు కరణాలను ఏదోవిధంగా పంచాయితీ అడ్మినిస్ట్రేషన్‌లో integrate చేస్తేనే గాని village administration బాగుపడదేమోనని నేను అనుకుంటున్నాను. ఆ విధమైన ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంటుందని నేను అనుకుంటున్నాను. Endowments administration ను సమితులకు, పరిషత్‌లకు యివ్వలేదు అక్కడ ఉన్నటు వంటి దేవాలయాలను, ఆస్థులను ఆ సమితులకే యిచ్చినట్లయితే వారు బాగా administer చేసి వాటి అభివృద్ధికి తోడ్పడుతారని నేను అనుకుంటున్నాను.

జిల్లా పరిషత్‌లలో గాని, సమితులలో గాని స్టాండింగ్ కమిటీలే ముఖ్య మైన వ్యవస్థలు సమితి గాని, పరిషత్‌గాని మూడు, నాలుగునెలల కొకసారి కలుసుకొని పెద్దగా చేసేదేమి ఉండదు. ఇటువంటి committees లో 35 మందికో 36 మందికో మాత్రమే స్థానం ఉన్నది. కొన్ని కొన్ని జిల్లాలలో ఈ సంఖ్య ఎక్కువగా ఉన్నందున వారందరికి స్థానం లభించకపోవడం మూలంగా ఉత్సాహంగా పని చేద్దామనుకున్న వాళ్ళకు అవకాశం లేకుండా పోతోంది. ఈ కమిటీల సంఖ్యను హెచ్చించి అందరికీ అవకాశం కలిగించేటట్లు చేస్తే వచ్చే నష్టం ఏమి ఉండదని అనుకుంటాను. ఇవన్నీ ఆలోచించవలసిందిగా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తూ నేను విరమించుకుంటున్నాను.

*శ్రీ ఎన్. శ్రీనివాసరావు (తాదేపల్లిగూడెం - రిజర్వుడ్) : అధ్యక్షా, Planning demand ప్రవేశపెట్టిన రంగారెడ్డిగారికి చాలకాలంనుంచి planning మీద విశ్వాసం ఉన్నట్లుగా వారి area లో చేసిన కార్యక్రమాలనుబట్టి స్పష్టం అవుతోంది. నూతనంగా మంత్రివర్గంలో ప్రవేశించి ప్లానింగు శాఖనే వారు తీసుకోవడం జరిగింది. అందువల్ల యిచ్చినవారికి పుచ్చుకున్నవారికి ధన్యవా దాలు తెలియజేస్తున్నాను. Planning లో ఒక్కొక్క స్కీమును అమలుజరిపే టప్పుడు వారు ఏ ఏ ఘట్టాలను ఎదుర్కొన్నారో వారికి తెలిసినంతగా నాబోటి వాడికి తెలియడం కష్టం: కోళ్ళ కేంద్రాలు పెట్టారు, fishermen society లు

పెట్టించారు. కోయ, చెంచువాళ్ళకు ఏవో సొసైటీలు పెట్టించారు ఇంకా ఏవో చాలా వ్యవహారాలు చేస్తూ ఉండేవారు. ఎప్పుడు చూసినా సెక్రెటేరియట్‌లో, అక్కడ, యిక్కడ తిరగడమే కనబడుతూ ఉండేది. ఆ బాధను వారు సంపూర్ణంగా గుర్తుపెట్టుకొని మిగతా శాసనసభ్యులకు అలాంటి బాధ లేకుండా చేయడానికి విరుగుడు ఏమిటో, వారు కొంచెం తిరుగుడు తగ్గించి— అంటే opening లు, closingలు చెబితే బాగుంటుంది నేను ఎప్పుడూ చెబుతున్నాను. అధ్యక్షా, opening లకు, closing లకు ఒకమంత్రిని పెడితే శుభ్రంగా ఉంటుంది అని. తిరిగినందువల్ల mass contact ఎక్కువ అని చెబుతూ ఉంటారు. Mass contact ఎప్పుడూ ఉంటుంది ఆయాప్రాంతాలలో ఉండబడే నాయకులు వారి క్రింద ఉప నాయకులు, ఇట్లా ఈశ్రేణి అన్ని పార్టీలకు ఉన్నది. విస్సన్న చెప్పిందే వేదంలాగ యిక్కడనుంచి కేక వేస్తే గ్రామాలలో అన్ని ఏర్పాటులు అయిపోతాయి. కనుక కొత్తగా mass contact చేయాల్సింది ఏమీలేదు. అందుచేత ప్లానింగు మంత్రిగారు తన అనుభవాన్నంతా administrative line లో జొప్పించడానికి ప్రయత్నంచేసి, తమ ఉద్యోగబృందంతో discussions జరిపి, శాసనసభలో కూడ చదువుకొన్న వాళ్ళు, మేధావంతులు ఉన్నారు. అంతా నాబోటి వాళ్ళేకాదు— వారితో కూడ discuss చేసి కార్యక్రమం చేయిస్తే బాగుంటుందని, నేను వారికంటె చిన్నవాడినే అయినప్పటికీ మీ ద్వారా వారికి సలహా చెబుతున్నాను. అసలు ప్లానింగు అంటే పెద్ద బ్రహ్మాండమైన అనుమానం ఉన్నది ఇతర దేశాలలో ప్లానింగు పెట్టారు. వాళ్లు పంచవర్ష ప్రణాళికలు వేసుకున్నప్పటికీ మన పంచవర్ష ప్రణాళిక అమలులో, వారి పంచవర్ష ప్రణాళిక అమలులో రెండు ప్రధానమైన విషయాలు నాకు అర్థం అవుతున్నాయి. సోవియట్ రష్యాలో పంచవర్షప్రణాళిక పెట్టారు అంటే ఆ machinery వేరు. ఆ type of organization వేరు. వారు ఏదో హుకుం యివ్వడం దానిని అమలు జరపడం. మన పంచవర్షప్రణాళిక అట్లాలేదు వారికి మనకు ఈవిధమైన difference ఉన్నదనే విషయం విజ్ఞులందరికీ తెలిసినదే. రెండవది జాతులు. సోవియట్ రష్యాలో జార్జియన్స్ మొదలైన అనేకరకాలైన మనుష్యులు ఉన్నప్పటికీ general గా మతము, సాంస్కృతిక విధానాలు, పద్ధతులు ఒకటే. అస్పృశ్యులు అనేవారులేరు. మనదేశంలో అస్పృశ్యత అనేది ఉండడం వల్ల కొన్నివందల సంవత్సరాలనుంచి ఒక సెక్షన్‌ను complete గా సామాజిక వ్యవస్థలో ఉండే జీవిత విధానాలకు దూరంగా నెట్టేసి ఈవేళ ఈ plan ను వేస్తున్నారు. ఎవరికొరకు ఈ plans వేస్తున్నారు ? Youth clubs పెట్టారు, మహిళా క్లబ్స్ పెట్టారు, reading rooms అన్నారు. రేడియోసెట్స్ అన్నారు ఈమధ్య సినిమాలుకూడ చూపిస్తున్నారు అన్నారు. ఎక్కడ చూపిస్తున్నారు. ఎవరికొరకు యివన్నీ చేస్తున్నారు ? మామీద కతకట్టి హరిజనులకు ఏమి చేయ

కూడదనే దృష్టిలో చేస్తున్నారని నేను allegation చేయడంలేదు. ప్రతి ఊరికి, ఊరికి ఉత్తరాన పురిటికొంప జరీస్థలాన, రెండుమూడు మైళ్ళ దూరములో మాలపల్లె ఉంటుంది. దయదలచి మా మాలపల్లికి electricity ని తీసుకు రావాలంటే mainroad నుంచి తీసుకువచ్చిన దానికి double అయితే గాని మా మాలపల్లికి lights చేరడానికి వీలులేదు, ఒక్క మాలపల్లికి వేస్తే సరిపోదు మాదిగపల్లి ఒకటి ఉన్నది. మాలపల్లి వేరు. మాదిగపల్లి వేరు ఊరికి మాలపల్లికి ఎంత ఎడం ఉన్నదో మాలపల్లికి మాదిగపల్లికి అంత ఎడం ఉన్నది. ఈ విధంగా village structure ఉన్నప్పుడు ఫలితాలు అందరికీ ఎలా అందుతాయి అని నేను ప్రశ్నిస్తున్నాను. ఇప్పుడు అమాంతంగా హరిజన పేటలను తీసుకువచ్చి ఆచార్లగారి యింటిప్రక్కన పెడితే భాషలోను సంస్కృతిలోను, ఆచార వ్యవహారాలలోను అనేక difficulties వస్తాయి సుబ్బారావుగారి family ప్రక్కన మా తాలింపు పెడితే ఆయన ఆరోజునుంచి 15 రోజులు భోజనం చేయని పరిస్థితి కూడ వస్తుంది. వంటలలోను, సంస్కృతిలోను భాషలోను భేదము ఉన్నది. రాబోయే generation లో 50 సంవత్సరాలకు యింత జనాభా అవుతుందని estimation ఉన్నది కనుక ఆ estimation ప్రకారం అన్ని వర్గాలలో యింతమంది జన్మిస్తారు కనుక వారందరికి ఆయా గ్రామాలలో 50 ఎకరాలో, 25 ఎకరాలో land acquire చేసి నూతనంగా వచ్చేవాళ్ళంతా అక్కడే యిండ్లు కట్టుకోవాలని పెట్టినట్లయితే 6 మైళ్ళు 8 మైళ్ళ area లో ఉన్న గ్రామాన్ని 2 మైళ్ళ area లోకి తీసుకురాగలుగుతారు. అప్పుడు water protected scheme పెట్టండి, రేడియో పెట్టండి లేకపోతే ఒక గంట కొట్టండి. అందరికి వినబడుతుంది. ఇన్నిచోట్ల పెట్టి స్కూల్‌లోనో, దేవాలయంలోనో గంట కొడితే అందరికీ వినిపించదు. కనుక అది ప్రధానముగా చేయాలని కోరుతున్నాను.

ఈ ఊరిలో జాల్‌రూమ్‌డాన్సు అని ఏదో చేశారు. నేను వెళ్ళాను. నేను ఎప్పుడూ జన్మలో చూడలేదు. చూడాలని ఖచ్చితంగా వెళ్ళాను. మన జిల్లాలో D S. P లుగా, D. I. G లుగా ఉండి prohibition ను రక్షించాలని కంకణం కట్టుకుని నిన్నటివరకు అక్కడ లొట్లు పగలగొట్టి, శృంగభంగం చేసి వచ్చినవారు స్వేచ్ఛగా యిక్కడ పుచ్చుకుంటున్నారు. తప్పు అని నేను చెప్పడంలేదు. ఇక్కడ prohibition లేదు కాబట్టి పుచ్చుకోవచ్చు. అసలు ఆ సిద్ధాంతంమీద విశ్వాసం లేనటువంటి Police Department వారికి prohibition అప్పజెప్పితే ఎంత మంచి results వచ్చాయో అలాగే planning national character build up కానటువంటి ఆయన వంకరటోపి పెట్టుకొని, మంచి నెక్‌టై కట్టుకొని foreign cloth వేసుకుని వెళ్ళి "సోదరులారా మీరంతా చేనేతవృత్తులు

చేయవలెను. మంచి వ్యాపారము చేయవలెను" అని చెబుతూ ఉంటాడు. ఇటువంటి ఆయనను వెళ్ళి local industries ను develop చేయమంటే ఎట్లా చేస్తాడో నాకు అర్థం కావడంలేదు. వారందరిని ఖద్దరు కట్టుకోమని circular పంపమని చెప్పడంలేదు. దేశీయమైన వస్తువులపై అభిమానం కలిగి, చిన్న పరిశ్రమలపై అభిమానం కలిగినవారిని యిటువంటి వ్యవహారాలలో వేస్తే బాగుంటుందేమోనని నేను వారికి మనవిచేస్తున్నాను. ఇకపోతే S. E. O లు, B D. O లు, ఎన్ని 'O' లో. ఈ 'O' లను మేము అర్థం చేసుకోలేకపోతున్నాం. చాలమంది ఉన్నారు. చాల ధనం ఖర్చు అవుతున్నది ఏ 'O' ఏమి చేస్తాడో తెలియదు. ప్రణాళికాబద్ధంగా మాత్రం కార్యక్రమాలు జరగడంలేదు ఒక కారులో B D. O గారు, S. E. O గారు ఇంకొక 'O' గారు అందరు కలిసి వెడతారు మొత్తం కలిసి ఉమ్మడిగా చేసే కార్యక్రమం ఏమిటో నాకు అర్థం అవడంలేదు ఒకవేళ వారందరికి కలిపి యిచ్చినది జీపు సౌకర్యమేమో. ఆ సౌకర్యంకోసం వారంతా కలసి ప్రయాణం చేస్తున్నారేమో, అదిమాత్రం న్యాయమైన విషయంకాదు Social welfare affairs వేరుగా ఉంటాయి. రైతుల వ్యవహారాలు వేరుగా ఉంటాయి. Industries కు సంబంధించినవి వేరుగా ఉంటాయి. వారు వారి శాఖలకు విడివిడిగా వెళ్ళి సక్రమంగా కార్యక్రమాలను జరపడంలేదు అని వమదృష్టికి తీసుకువస్తున్నాను.

ఇంకొక విషయం కోళ్ళకొరకు కోడిగుడ్లుకొరకు, మేకలకొరకు కొంత grant యిస్తున్నారట. వెళ్ళినప్పుడల్లా రోజూ, మాఆవిడ అడుగుతూవుంటుంది. 'ఏమండీ చాలా grant యిస్తున్నారట; మనంకూడా కోళ్ళను పెంచుదాం' అని మాకు రెండు గజాలలోనే వెటర్నరీ ఆఫీసువుంది. అది హెడ్ క్వార్టర్సు. ఎప్పుడువెళ్ళి కోడిగుడ్లను అడిగినా allotment అయిపోయిందిఅంటారు. మేము డబ్బులుపెట్టి కొనుకున్నా అవి పిల్లలుఅయ్యే విధము లేదు. ఆకిటుకు ఎక్కడ వుందో తెలియదు మామూలుగా తీసుకొచ్చి పొదిగించినా—వేదం శూద్రుడు చదువకూడదు అన్నట్లుగా—యీ కోడిగుడ్లు యింక విస్తరణ చెందడానికి వీలులేదు అనుకున్నారేమో తెలియదు. ఈ అలాట్‌మెంటు విషయము, యీ విషయము గురించి కొంత పరిశోధన చేయవలసిందిగా కోరుతున్నాను.

గ్రామాలలోని హరిజన చేరీల విషయములో ప్రభుత్వం ప్రత్యేకంగా యిళ్ళ స్థలాలకు డబ్బుయివ్వవలయునన్న కొన్నివందల కోట్ల రూపాయలు అవుతవి. అది జరిగేపని కాదు. ప్లానుప్రకారం అయిదు సంవత్సరాలలో హరిజనులందరికీ యిళ్ళు ఏర్పడతాయనే ఆశ నాకులేదు. అందువలన చన్నీళ్ళకు వేడినీళ్ళు తోడుగా ప్లానులో ఏర్పాటుచేసిన మొత్తములో కొంతయిళ్ళు కట్టుకోనడానికి స్థలాలకోసం—acquire చేయడానికి allot చేస్తే బాగుంటుందేమో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

ఇక —S. E. O లు వున్నారు. వీరిలో పురుషులు, స్త్రీలుకూడ గలరు. వీరు స్త్రీలకు కుట్టుపనులు, పాకశాస్త్రం చిన్నచిన్న పరిశ్రమలకు సంబంధించి చిన్నచిన్న మందులు తయారుచేయడం నేర్పవచ్చు కాని ఆచరణలో ఏమి జరుగుతున్నదంటే—గవర్నరుగారు వచ్చేటప్పటికి ఓపందకుట్టిన చేరుషూళ్ళు కనబడుతాయి, మరల ప్రజాళిగా మంత్రిగారు వచ్చినప్పుడుకూడ అవే కనబడతాయి. మరల ముఖ్యమంత్రిగారు వచ్చినపుడు కూడ అవే కనబడతాయి కాకపోతే సెంటర్ కొంచెము change అవుతూవుంటుంది ఇది న్యాయమైన విషయము కాదు వారు మంచివేతనములు పొందుతున్నారు. ఈ తాలూకాలో యీ వందమంది స్త్రీలకు శిక్షణయిచ్చారు— కొంతమంది lady members స్త్రీలకు— మాకు కూడా S. E. Os వేశారని సంతోషిస్తే సంతోషించవచ్చును గాని, ఆచరణలో మాత్రం అభివృద్ధి ఏమీలేదని మనవి జేస్తున్నాను. దానిని సక్రమముగా చేయవలసిందిగా కోరుతున్నాను. ఈ అవకాశం యిచ్చినవారికి ధన్యవాదములు తెలుపుతూ యింతటితో విరమిస్తున్నాను.

*శ్రీ యం. నాగిరెడ్డి (మాచర్ల) : అధ్యక్షా, కమ్యూనిటీ డెవలప్ మెంట్, లోకల్ అడ్మినిస్ట్రేషన్—ఈ రెంటిపై మాట్లాడడానికి నాకు అవకాశ మొసంగబడినది

కమ్యూనిటీ డెవలప్ మెంటుకు సంబంధించిన allotments లో అధిక భాగం దుబారా అవుతున్నట్లుగా విమర్శలు వస్తున్నాయని మంత్రిగారు తమ statement లో చెప్పారు. ఊరికే విమర్శలు వస్తున్నాయని గాక విషయాలన్నీ పరిశీలిస్తే, ఇది నిజమేనని మనకు స్పష్టంగా కనబడుతుంది. బ్లాకు బడ్జెట్లకు సంబంధించి ఇస్తున్న 12 లక్షలలో దాదాపు మూడు వంతులు చిల్లర staff క్రిందను, establishment క్రింద, తదితరముల క్రింద పోతున్నది. కొంత అప్పుల క్రింద పోతుంది. ఆఖరుకు, ప్రజాభ్యుదయ కార్యక్రమాలకు వచ్చేప్పటికి చాల స్వల్పమొత్తం మిగులుతున్నది. ఈ 12 లక్షలలో 3 లక్షలు establishment కొరకు అంటున్నారు. 3 లక్షల 50 వేలు అప్పులకొరకు. ఒక లక్ష రూపాయలు పై చిల్లర staff కు quarters కట్టడానికి అంటున్నారు. మిగతా నాలుగు లక్షలలో కొంత బావులకొరకు, కోళ్ళకొరకు, పందులకొరకు, ఇతర పశువుల పెంపకం కొరకు పోతుంది. ఈ విధంగా ప్రజలకు సంబంధించి కార్యక్రమాలకు మాత్రం చాలా తక్కువమొత్తం మిగులుతోంది. నేను పల్నాడు తాలూకా పిడుగురాళ్ళపల్లి బ్లాకుసమితిలో సభ్యుడను. ఆ సమితికి మొన్న నాలుగు నెలల బడ్జెటు ఇచ్చారు. దాని కాపీని మంత్రిగారికి అందజేస్తాను. మొత్తం 1,14,280 రూపాయలకు బడ్జెటు తయారు చేశారు. దీనిలో management క్రింద, staff వేతనాల క్రింద రు. 22,680 లు అన్నారు కమ్యూనికేషన్ క్రింద 10 వేల రూపాయలు అన్నారు. Social Welfare,

అందుకు సంబంధించిన staff క్రింద 8 వేలు అన్నారు. పబ్లిక్ హెల్త్, ఎల్. ఎఫ్. డిస్పెన్సరీ వాటిక్రింద 7,650 రూపాయలు అన్నారు. Agriculture క్రింద, contingencies క్రింద 13,800 రూపాయలు అన్నారు. Animal-husbandry క్రింద 3 వేలు; రూరల్ క్రాఫ్టు ఎడ్యుకేషన్ క్రింద 42,100 రూపాయలు; మొత్తం రు. 1,14,280 లు నాలుగు నెలలకు బడ్జెటు తయారు చేశారు ఇందులో రోడ్లక్రింద కేటాయించిన 10 వేల రూపాయలు తప్పితే ప్రజలకు వచ్చేది ఇంకేమీలేదు. అదేమిటో తెలియదు Animal-husbandry పద్దులో contingencies క్రింద 27,000 అన్నారు, public health, contingencies క్రింద 2,000 అన్నారు ఇట్లా వేలకువేలు contingency క్రింద ఉంచేమిటంటే "అందులో కూడా చేసేపనులు ఉంటాయి" అంటారు. Contingencies అనేది సాదరు ఖర్చు, ఇతర అనుకోని ఖర్చులు అన్నమాట. ఇందులో అనేక రకాలైనవి కలపడం విచిత్రంగావుంది. అసలు మొత్తం రాష్ట్రపుబడ్జెట్టే ఇక్కడ అర్థం గాకుండావుంటే, బ్లాకులకు వచ్చేసరికి contingencies అంటూ ఈవిధంగా కేటాయిస్తే అభివృద్ధికార్యక్రమాలు ఇంకేవిధంగా జరుగుతవో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. దుబారా అవుతున్నదని విమర్శలు వస్తున్నవని త్రోసివేయడం కాకుండా ఈ విషయాన్ని పరిశీలింప చేయవలసివుంది లేకపోతే plan for the people, plan for the up lift of the people, plan by the people అని చెప్పినదానికి అర్థమేఉండదని మనవిచేస్తున్నాను ప్రణాళికను జయప్రదం చేయవలయునను విషయములో ఏ పార్టీవారికి భేదాభిప్రాయ ముండదు. ఈ అభివృద్ధి కార్యక్రమాలు జయప్రదము కావించుట కృషిచేయుటలో మాకు ఎట్టి సందేహము లేదని కమ్యూనిస్టుపార్టీ తరపున చెబుతున్నాను. పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తుల బిల్లును తీసుకు వచ్చినప్పుడు మేము అనేక విషయాలు చెప్పాము. వాటికి బ్రహ్మానందరెడ్డిగారు ఏవో చెబుతూ వచ్చారు. బ్లాకు కమిటీలుంటాయి ఆ Standing Committeesలో proportional representation పెట్టండి అంటే 'అవసరం లేదు; అందరికీ వస్తుంది' అన్నారు. కాని ఆచరణలో మాత్రం యీ రోజున ఏమి జరుగుతున్నది! ఏ సమితి తీసుకున్నాసరే - సింగిల్ ఓటు మెజారిటీతో ప్రభుత్వ పక్షానికి చెందినవారితో నింపుకోనడం జరుగుతున్నది. పిడుగురాళ్ళపల్లి బ్లాకులో మూడవవంతు మేము వుంటే కనీసం ఒక సభ్యుణ్ణి Standing Committee లో యివ్వమంటే నిరాకరించారు. గుంటూరు జిల్లాపరిషత్తులో మూడవవంతు మేము వుంటే, దాని ప్రకారం Standing Committee లో 3 సీట్లురావాలి. కనీసం రెండు అయినా, స్వతంత్రపార్టీకి మాకు కలిపి యివ్వమంటే 'ససేమిరా యివ్వడానికి వీల్లేదు, యిస్తే ఒకటి యిస్తాము, కావాలంటేతీసుకోండి' అన్నారు. ప్రతిపక్షంయొక్క ఆలోచనను

కూడా తయారు కాకపోతే యిది Plan for the people ఎలా అవుతుందని అడుగుతున్నాను. మంత్రిగారి statement లో యీ విధముగా చెప్పారు.

"On the recommendation of the Ministry of Community Development & Co-operation, progressive farmers numbering 1766 were sent to New Delhi to witness the World Agricultural Fair in February 1960"

ఎవరిని పంపారు ? ఎటువంటివారిని పంపారో నేను ఒక ఉదాహరణ చెబుతాను. మా పిడుగురాళ్ళపల్లి బ్లాకునుండి ఒక టీచరును, వ్యాపారం చేసుకునే ఒక వైశ్యుని యొక్క 18 ఏళ్ళుగల కుమారుని, ఆక్టింగ్ మునసబుగా నున్న ఒక 16 ఏళ్ళ కుర్రవానిని ఒక రైతును పంపారు. వీరేనా progressive farmers ?

తరువాత, వారిచ్చే యీ అంకెలను ఎలా నమ్మాలో తెలియడంలేదు. అవన్నీ మంత్రతంత్రాలతో కూడివున్నట్లు కనబడుతున్నవి. 1999 బావులు త్రవ్వించామన్నారు. నిన్న కె యల్. నరసింహారావుగారు మాట్లాడుతూ అందులో 25% అయినా త్రవ్విన బావులు లేవని ఋజువు చేయడానికి సిద్ధంగా వున్నానని, ఖమ్మం, నల్లగొండ జిల్లాలకు రావలసిందిగా వారు చెప్పారు.

లోన్సు సక్రమంగా ప్రజలకు అందడంలేదు. లోన్సు వచ్చినవంటే చాలు సమితిలోనుండే కాంగ్రెసు సభ్యులు కాజేసే పరిస్థితి ఏర్పడింది. 5, 10 ఎకరాలు గలవాడికి loans అందవు. కాంగ్రెసులోనుంచి పోయినవాళ్ళు మళ్ళీ వస్తుంటే గేట్లు తెరచిపెట్టడం — ఆ వచ్చేవాళ్ళు పరులడబ్బులు, వాళ్ళ డబ్బులు, యితర loans వస్తాయని వస్తున్నారు తప్పితే మరొకటి కాదని కాంగ్రెసు ముసుగుతో ప్రజాధనాన్ని కాజేస్తున్నారని, యీ విధంగా చేస్తున్నంతకాలం యీ ప్రణాళిక జయప్రదం కావని మంత్రివర్గానికి విన్నపం చేస్తున్నాను.

Sixth Development Commissioners Conferenceలో drinking water supply and drainage కి సంబంధించి expenditure లో 25% గ్రామప్రజలు భరించాలని స్పష్టంగా చెప్పడం జరిగింది. Roads కు 75% ప్రభుత్వం ఇవ్వవలసి వుంటుందన్నారు. ఇక education కు సంబంధించి 25% of the cost of additional building should be contributed by the villagers" అన్నారు. Dispensaries విషయంలోకూడ ఇదేవిధంగా ఉన్నది. ఈవిధంగా ఎందువల్ల అన్నారు ? Backward areas భరించలేవనే ఉద్దేశం ఉన్నది. వాటికి ప్రభుత్వమే ఇవ్వడానికి పూనుకొంటున్నదా ? లేకపోవడం మూలంగా backward areas మరీ వెనుకబడి పోతున్నాయి; forward areas లోనివారు భరించి పనులుచేయించుకోగలుగు తున్నారు. బిల్డింగ్సు

విషయం ఇదివరకు కంటె అర్ధాహ్నంగా ఉన్నది. జిల్లాబోర్డు లున్నప్పుడు elementary education కు సంబంధించి building కట్టాలంటే 50% grants ఇస్తే. Community Development Block వారు దాదాపు 75% ఇస్తే పనిజరిగేది. ఈనాడు జిల్లా పరిషత్తులు వచ్చాయి. Elementary education పంచాయతీ సమితులకు ఇచ్చాము కదా, 50% ఇస్తాము, చేస్తారా, లేదా అంటున్నారు. Building construction గురించి శ్రీ రాజేశ్వరరావుగారు ఇందాక చెప్పారు పలనాడు తాలూకాలో నాపరాయి ఎక్కువగా దొరుకుతుంది. నాపరాతితోకట్టి పైన సిమెంటుతో plastering చేస్తే నిర్మాణం బ్రహ్మాండంగా ఉంటుంది. 200 ఏండ్లక్రిందట కట్టినవి కూడా గట్టిగా ఉన్నాయి. ఆప్రకారం కట్టనుంటే వీరు మా plan ప్రకారం, మా రేటుల మెడ్యూలు ప్రకారం సిమెంటులో గచ్చోవేసి కట్టవలసిందే అంటారు. అడుగు 9 రూపాయలలో మద్ది దూలాలు వస్తుంటే అడుగుకు 20 రూపాయలు ఖర్చు పెట్టి టేకు దూలాలతో కట్టాలంటారు. ఎక్కడనుంచి భరించ గలుగుతారో యీ ఖర్చు? Local development లో స్థానిక ప్రజల అవసరాలనుబట్టి పనిచేసే పరిస్థితిలో లేకపోయినట్లయితే అసలుపనులు జరగవని నేను ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. L D. Works క్రింద well works కోసం 75% ఇచ్చామన్నారు. ఆ month ending లోపల పూర్తయితే అయినట్లు, కాకపోతే వచ్చేసంవత్సరం 50% ఉండదు అంటారు నాపరాతితో hard plastering చేయాలంటే ఒక నెలా రెండు నెలలలో ఎట్లా సాధ్యమవుతుంది? ఇటువంటి వాటిని ఏదో ఒక విధంగా చేసేసి బిల్లు తీసుకొంటే ఇందులో wastage ఎక్కువగా ఉంటుంది.

Village Co-operative Road Development Schemes ఉన్నాయి. లవి కేంద్రప్రభుత్వంవారివి. కేంద్రప్రభుత్వం మన రాష్ట్రానికి వచ్చేసొమ్ము ఎన్ని లక్షలయినా ఒకసారి ఇచ్చేటట్లుచేస్తే బాగుంటుంది. అట్లా అయితే, ఆ డబ్బు మనం ఎక్కడ వినియోగించుకోవాలంటే అక్కడ వినియోగించుకోవచ్చు. గ్రామాలనుంచి జిల్లా పరిషత్తుకు, పరిషత్తునుంచి ప్రభుత్వానికి ప్రభుత్వం నుంచి ఢిల్లీకి ఆ స్కీములు వెళ్ళి sanction అవ్వాలంటే ఎంత ఆలస్యం అవుతుందో గమనించాలి. మనకు ఇచ్చే కోటాను అవసరాలను బట్టి మనం వినియోగించుకునే పరిస్థితి లేకపోతే చాల కష్టంగా ఉంటుంది. Local Development Scheme క్రింద లైబ్రరీకి బిల్డింగు కట్టడానికి grants ఇవ్వడానికి వీలులేదంటారు. గ్రంథాలయాల నభివృద్ధి చేయాలంటారు Elementary Schools కు 50% ఇస్తామంటారు. Staff తక్కువగా ఉన్నదంటున్నారు. బ్లాకు సమితులలో, పంచాయితీ సమితులలో గుమాస్తాలు చాలడం లేదంటున్నారు. వాస్తవమే. కాని duplication of work ఎక్కువగా ఉంటుంది.

ఇదివరకు మాచెర్లతాలూకాకు ఒక్క డిప్యూటీ పంచాయతీ ఆఫీసరు వుంటే ఇప్పుడు మాచెర్ల, పిడుగురాళ్ళ రెండు బ్లాకులకు కలిసి ఇద్దరు డిప్యూటీ పంచాయితీ ఆఫీసరులున్నారు. పైగా గురజాలలో ఒక డిప్యూటీపంచాయితీ ఆఫీసరు. ఇదివరకు ఒక్క కో-ఆపరేటివ్ సూపర్‌వైజరులుంటే ఇప్పుడు యీ రెండు బ్లాకులకు ఇద్ద రున్నారు. తాలూకాకు ఒక్క డిప్యూటీ ఇన్‌స్పెక్ట రుండేవారు. ఇప్పుడు రెండు బ్లాకులకు ఇద్దరుంటున్నారు. ఇదంతా duplication of workకు దారితీస్తున్నది. రెండు బ్లాకులుఏర్పడినప్పుడు రెండు ఫిర్కాలు మిగిలిపోతే ఒక ఫిర్కాను ఒక బ్లాకుకు, మరొక ఫిర్కాను ఇంకొక బ్లాకుకు కలిపి ఆ supervisorను ఎందుకు చూడమనకూడదు. బ్లాకులలో పని చేయాలంటే పంచాయతిసూపర్‌వైజర్ estimate వేయాలి. పంచాయితీ డబ్బు ఖర్చుపెట్టి చేయాలంటే overseer దగ్గరకు వెళ్ళాలి ప్రజలకు ఇద్దరి దగ్గరకు వెళ్ళవలసిన అవసరం ఏర్పడుతోంది. ప్రభుత్వానికా డబ్బు అదనంగా ఖర్చవు తోంది. పనులుమాత్రం తొందరగా కావడంలేదు. అందువల్ల ప్రభుత్వం ఆలో చించి ఈ duplication of work ను తగ్గించాలి. పంచాయితి ఇంజనీరింగ్ స్టాఫ్‌ను, ప్లానింగ్ ఇంజనీరింగు స్టాఫ్‌ను కలిపి ఒక్కొక్క supervisor ను, ఒక్కొక్క overseer ను ఎందుకు వేయకూడదు? గుంటూరుజిల్లావంటి పెద్ద జిల్లాలలో ఇద్దరు Assistant Engineers ను వేయాలి. పంచాయితీ తరఫున ఒక డివిజనల్ ఇంజనీరు ఉన్నాడు. ఆయన మొత్తం రాష్ట్రంలోని 20 జిల్లాలు చూడాలంటే కష్టము. 3, 4 డివిజనులుగా ఏర్పాటుచేసి, 3, 4 మంది డివిజనల్ ఇంజనీరులను వేసి మొత్తం ప్లానింగ్ మరియు పంచాయితీ ఇంజనీరింగ్ స్టాఫ్‌ను కలిపితే తప్ప duplication తగ్గదు. అలా చేయకపోతే చాల over burden గా ఉంటుంది. ప్రజలు ప్రతివారిదగ్గరకూ తిరగాలన్నాకూడ కష్టమే Highways కు Chief-Engineer అయిన శ్రీ దురానీగారు "ఈ పనులు మాకు వప్పచెప్పండి; మేము చేస్తాము" అన్నట్లుగా పత్రికలలో వచ్చింది. నిజంగా ఇచ్చినట్లయితే, అంతకంటె ఘోరమైన విషయం మరొక టుండదని నేను చెబుతున్నాను. *3 ఎస్టుమేట్లు తయారుచేయాలని నేను 8 సంవత్సరాల క్రిందట 15 రూపాయలు చలానా కట్టగా; ఇప్పటికి 8 ఏండ్లయినా estimates తయారుచేయరు సరికదా ఆ 15 రూపాయిలు వాపస్ ఇవ్వమంటే ఇవ్వరు శ్రీ దురానిగారు. అందువల్ల దీనిని Highways Department లో ఎప్పటికీకూడ కలపకూడదు Planning Staff ను, Engineering Staff ను కలపాలని మరొకసారి ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను.

పంచాయితీలకు సంబంధించిన డిమాండు ప్రత్యేకంగా తేవాలని పదేపదే చెబుతున్నాము. సరే ప్రత్యేకంగానే తెచ్చామన్నారు. కాని ఇందులో మిసితే

నియన్ అని అనేకం కలిపారు. జమీందారుల కిచ్చే నష్టపరిహారం దగ్గరనుంచి విద్యుచ్ఛక్తిమీద అయ్యే ఖర్చులవరకు అన్నీ దీంట్లో కలిపారు. క్రిందటి సంవత్సరం శ్రీ ఎక్బోటేగారుకూడ యీ విషయం ప్రభుత్వ దృష్టికి తెచ్చినప్పుడు తగ్గించడానికి చూస్తామని శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు తమ ఉపన్యాసంలో చెప్పారు కాని తగ్గించలేదు అన్నిటినీ కూడ ఇందులో కలపడము జరిగింది ఎన్నికల విషయములో "పంచాయతీ ఎన్నికలలో రహస్య ఓటింగువిధానం ఉండాలి" అని కాంగ్రెసుపార్టీ సభ్యులుకూడ అనేకమంది చెప్పారు ఈ సమస్యను ప్రభుత్వము పరిశీలిస్తుందని చెబుతున్నారు. నిన్న ప్రశ్నల సందర్భంలో శ్రీ రంగారెడ్డి గారు అయోమయంగా అటూఇటూ కాకుండ waver అవుతూ సరైన సమాధానం చెప్పలేదు. పంచాయతీ సమితులకు జిల్లా పరిషత్తులకు ఎన్నికలు జరిపే లోగానే తెలంగాణాలోని పాత పంచాయతీలకు ఎన్నికలు జరుపుతామన్నారు. ఇవి నేను మామూలుగా చెప్పే మాటలు కావు. గత సంవత్సరం శ్రీ సంజీవయ్య గారు చెప్పారు. వీరి ఉపన్యాసంలో "3, 4, పంచాయతీలకు ఒక పంచాయతీ ఇన్‌స్పెక్టరు ఉంటున్నాడు, అట్లా కాకుండ క్రమపద్ధతిన ఎన్నికలు జరిపించడానికి ఏర్పాటు చేశాము పాత పంచాయతీలకు కూడ ఎన్నికలు జరిపించాలనే నిర్ణయము జరిగింది. నూతనముగా ఎన్నుకొనబడే పంచాయతీల ప్రెశిడెంట్లు పంచాయతీ సమితులకు వెడతారు, పాత పంచాయతీల ప్రెశిడెంట్లు పోరు అని చెబుతున్నాను అటువంటి సందేహం పెట్టుకోనక్కరలేదని హామీ ఇస్తున్నాను" అని ఉన్నది. శ్రీ సంజీవయ్యగారు స్పష్టంగా అసెంబ్లీలో చెప్పిన విషయం ఇది. కాని దీనికే భిన్నముగా వ్యవహారము జరుగుతోంది. కొన్ని కారణాలవల్ల మంత్రులు మారవచ్చు, యింకోమంత్రి రావచ్చు. లోకల్ అడ్మినిస్ట్రేషన్‌కుండే మంత్రి మారవచ్చు కాని ఒకమంత్రి చేసిన నిర్ణయానికి కట్టుబడి ఉండాలికదా! పోనీ ఇది బైట ఎక్కడనో చెప్పిన విషయంకాదు. అసెంబ్లీ ఫ్లోర్‌లో చెప్పారు. పోనీ ప్రయత్నిస్తాము, చూస్తాను, చేస్తాము అని చెప్పినటువంటిదికాదు. "జరగదు అని నేను హామీ ఇస్తున్నాను" అని స్పష్టముగా చెప్పారు. కాని దానికి నిలబడలేదు. ఈ నాడు ఖమ్మంలో నామినేషన్‌మీద వచ్చిన పాత ప్రెశిడెంటులే సమితి ప్రెశిడెంట్లుగా పనిచేస్తున్నారంటే ఇక మంత్రిగారు ఇచ్చిన హామీకి విలువ ఎక్కడున్నది! మరి వారి హామీని ఎంతవరకు నమ్మాలో వారే పరిశీలించవలసి వుంటుంది.

పంచాయతీల ఆదాయం స్వల్పం. శ్రీ రంగారెడ్డిగారు మనిషికి 25 నయాపైసలు చొప్పున మొత్తం అన్నీ కలిపి 50, 60 నయాపైసలదాకా పంచాయతీలకు ఇవ్వడానికి పూనుకొన్నందుకు తప్పనిసరిగా వారి నభినందించవలసినదే. ఇదివరకు యిస్తామన్న 15% ముట్టుతున్నదా అంటే లేదు.

Sixth Development Commissioners conference లో fishing rights, cattle pounding, పంచాయతి అడవులు, ferries... వీటన్నిటి మీద వచ్చే ఆదాయం మిగతా వాటితోపాటు పంచాయతీలకు ఇవ్వాలని నిర్ణయించారు. మరి అలాంటి అధికారాలివ్వడానికి కొత్త బిల్లులోనైనా అవకాశాలు కల్పిస్తున్నారా ? మేము ప్రతిసారి చెబుతూనే ఉన్నాము. అదనంగా ఆదాయం రావడానికి ప్రయత్నిస్తున్నామంటున్నారు. Village Officers జీతాలు చాలవని సమ్మెలు చేయడం, పన్నులు వసూలుచేయకపోవడం జమాబందీలకు నిరాకరించడం జరుగుతోంది. పంచాయతీలు పన్నులు వసూలుచేసుకోడానికి గుమాస్తాలను వేసుకుందామంటే జీతాలివ్వలేనిస్థితిలో ఉన్నాయి. అందువల్ల విలేజి ఆఫీసరులకిచ్చే దాంట్లో కొంత percent పంచాయతీలకే యిచ్చి ఆపని, యీపనీ కూడ చూడమంటే duplication of work తగ్గుతుందికదా! ప్రభుత్వానికి establishment ఖర్చులు కూడ తగ్గుతాయి ఈ విషయంలో కాంగ్రెసు సభ్యులు శ్రీ కల్లూరు సుబ్బారావుగారు పరీక్షిస్తున్నారు. గ్రామాధికారులు జీతాలు పెంచమని పదే పదే ప్రభుత్వదృష్టికి తెస్తున్నారు క్రిందటి సంవత్సరం శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు ఇచ్చిన ఉపన్యాసం ఇప్పుడు నేను చదవాలంటే ఆలస్యమవుతుంది కాని, ఈ విషయం మూడవ పంచవర్ష ప్రణాళికలో ఆలోచిస్తామన్నారు 3 వ ప్రణాళిక వచ్చేసంవత్సరం రాబోతోంది. పోనీ 3 వ ప్రణాళిక మొదటి సంవత్సరంలో చేస్తామని చెబుతున్నారా అంటే అదికూడ లేదు పంచాయతీలకుండే అధికారాలు చాలా ఘోరంగా ఉన్నాయి. అన్ని అధికారాలు ఉన్నట్లే కనిపిస్తాయికాని ఒక్కటీ ఉండదు. 60 (4) సెక్షను ప్రకారం పోరంబోకుల మీద అధికారం ఉంది అంటారు. కాని, దానికి కలక్టరు పర్మిషను తీసుకోవాలట. వనమహోత్సవం అంటారు. 65 వ సెక్షనులో చెట్లు నాటడానికి అధికారం ఉందంటారు. కాని, చెట్లు నాటడానికికూడ కలెక్టరు పర్మిషను కావాలట. 133 వ సెక్షన్ ప్రకారం చిన్నచిన్న రిజిస్ట్రేషనుల విషయమై స్టాంపు డ్యూటీ లేకుండా హెడ్ క్వార్టర్సుకు పోనక్కరలేకుండా వీలు కలిగించాలని అన్నారు. అది ఏమైనా ఇచ్చారా ? ఇంతవరకు లేదు. డ్రయినేజి కట్టాలంటే బజారులో ఏమైనా అడ్డంకులుంటే వాటిని తొలగించడానికి అధికారం లేదు. రెవెన్యూ డిపార్టుమెంటువారు encroachment eviction కు ఆర్డరు ఇవ్వాలని అంటారు. అంతవరకు వాటిని తీయడానికి వీలులేని పరిస్థితులున్నాయి. మంద బయళ్లు, తోపులు, శ్మశానం, కళ్ళాలు వీటినన్నింటిని స్వాధీనం చేశారు. వాటిపై వచ్చే ఆదాయం పంచాయతీలకు డైరక్టుగా వస్తుందా అంటే రాదు. రివెన్యూ డిపార్టుమెంటుకు పోవాలి ; వారు ఇస్తే వారినుంచి పుచ్చుకోవాలి, రివెన్యూ

డిపార్టుమెంటుతో ప్రతి విషయంలోను పేపీ 24'/22' వుండే లైబ్రరీసైటు కోసం నేను ప్రెశిడెంటు అయిన 1955 నుంచి ప్రయత్నం చేస్తే ఇంతవరకు ఏమీ జరుగలేదు. ఊరిలో ఏమీ objection లేదు, ఇవ్వాలని దరఖాస్తు పెట్టాను ఇంతవరకు 5 సంవత్సరాలైనది. నేను శాసనసభ్యుణ్ణి పంచాయతిబోర్డు ప్రెశిడెంటుని. నేను చేయగలిగిందేమీ లేదు. R. D. O. అంటారు, R. I అంటారు. టాంటాం సర్టిఫికేటు రాలేదు అంటారు ఏమిచేయాలి? స్కూలు బిల్డింగు కట్టాలి, రోడ్డు, వేయాలి—గ్రాంటు వస్తుంది I G. గ్రాంటు ఇస్తారు కాని కట్టాలంటే పర్మిషన్ ఉందా లేదా అంటారు పర్మిషన్ అడిగితే అప్లికేషన్ ఫారంలో లేదంటాడు. పర్మిషన్ వచ్చేవరకు ఉంటే టైము అయిపోయిందని అంటారు అందుచేత గ్రాంటులను తీసుకోలేకుండా ఉన్నాము ప్రాక్టికల్‌గా ఎదుర్కొనే సమస్యలను గురించి ప్రతిసారి చెబుతున్నా ఏమి ప్రయోజనం లేకుండా పోతున్నది బ్రహ్మానందరెడ్డిగారు అనుభవజ్ఞులు: జిల్లాబోర్డు ప్రెశిడెంటుగా పనిచేసారు. పంచాయితీలు; జిల్లాసంఘాలు, తాలూకాసంఘాలు మెమొరాండముల ద్వారా తీర్మానాలద్వారా వాటి ఇబ్బందులను తెలియజేశాయి రివెన్యూ డిపార్టుమెంటునుంచి వస్తున్న ఇబ్బందులను గురించి కూడా తెలియజేశాయి వాటిని గురించి ఆలోచిస్తున్నామని అన్నారు ఏమి ఆలోచించారు? పోరంబోకులు, tanks మొదలైనవాటినుంచి వచ్చే ఆదాయం పంచాయతీలకు ఇవ్వాలనే విషయం మంత్రిగారి దృష్టిలో ఉంది. ఈమధ్య ఒక ప్రశ్నకు జవాబు చెబుతూ పంచాయతీ జర్నలు ఏర్పాటు చేయాలని ఉందని పంచాయితీ అధ్యక్షులకే కాకుండా చిన్నచిన్న అధికారులకు కూడా ఏమి చేయాలో చెబుతామని అన్నారు. ప్రభుత్వం ఇంకా ఒక నిర్ణయానికి రాలేదు. కాని క్రిమినల్, సివిల్ విషయాలలో, కూడా ఇంకా ఎక్కువ అధికారాలు ఇవ్వాలని ఆలోచన ఉంది. ఇవన్నీ మంత్రిగారు చెప్పినవే ఇందులో అర్ధరూపాయివంతైనా అమలులోనికి వచ్చాయా? మొత్తం అమలుకాక పోయినా, ఎందుకు floor మీద ఉపన్యాసాలు, హామీలు, వాగ్దానాలు ఇవ్వడం. మరల క్రొత్తమంత్రి రంగారెడ్డిగారు రావడం, మరొక డిపార్టుమెంటు అవడం, మరల రంగారెడ్డిగారు ఏమి చెబుతారో అనే పరిస్థితిలో హామీలుంటే ఏమి ఉపయోగం అని మంత్రిగారిదృష్టికి తెస్తున్నాను. ఎంత సంకుచితమైనవో అధికారాలు చూడండి! ఆగస్టు 15 చేయడానికి రు 50లు శాంక్షన్ కావాలంటే R. I. నుంచి రాదు. అయినా జరుపుదామా అంటే outside the sanction ఎట్లా జరిపావు అంటాడు. శాన్‌క్షన్ వచ్చేసరికి ఆగస్టువెళ్ళి నవంబరు వస్తుంది. పోనీ రిపబ్లిక్ డే జరుపుదామా అంటే అది independence day కాదు అంటాడు. Health weeks జరపాలన్నా రిపబ్లిక్ డే జరపాలన్నా రు. 10 లు కంటె ఎక్కువ ఖర్చు పెట్టకూడదు; పెడితే outside sanction కావాలి. ఏ

ఒక్కటీరాదు. ఒకవైపు సమాజ అభివృద్ధిక్రింద కమ్యూనిటీ రేడియోలను ఎక్కువగా పెట్టాలని ప్రభుత్వం చెబుతోంది. గవర్నమెంటు సగం గ్రాంటు ఇస్తుంది మా పంచాయితీక్రింద నాలుగు శివారు గ్రామాలుంటే ఒక ఊరి రేడియోకి పర్మిషన్ అక్కరలేదు. మిగతావాటికి పర్మిషన్ కావాలని అన్నారు. మాకు రీజనల్ ఇనస్పెక్టరు కృష్ణయ్యచెట్టిగారున్నారు ఆయన అసలు చెట్టిగారే, దమ్మిడీకూడా రాదు. రేడియో సెట్ కావాలని పర్మిషన్‌కు పెడితే రెండు మూడు రేడియో సెట్లు పెట్టడానికి వీలులేదు అంటారు. ఇటువంటి పరిస్థితిలో పంచాయితీలకున్న అధికారాలేమిటో ప్రభుత్వం గమనించాలి. Executive Officers మానెత్తిన కూర్చుంటున్నారనిఅనేకసార్లువచ్చింది. వారినిమార్చారా? రెవిన్యూ డిపార్టుమెంటు వచ్చే సర్‌చార్జీలను సెస్సులను తెచ్చుకోవాలంటే తహాశీల్దారు దగ్గరకు వెళ్ళి, తాలూకా ఆఫీసుచుట్టూ తిరిగి, అక్కడవారికి నాలుగో మూడో ముడుపు చెల్లించుకుంటే తప్ప పంచాయితీకి రావలసిన డబ్బు పంచాయితీ account కు క్రెడిట్ కాదు దీనికంతకు ఎంత ఖర్చు అవుతుందో ఆలోచించవలసి ఉంది. నడికుడికి సంబంధించినంతవరకు lime stones సప్లయి మీద సేల్ మీద సెస్సులు వస్తున్నాయి. కట్టవలసిన డబ్బు కంపెనీవాళ్ళు మాకే కట్టాలని చెప్పకూడదా ? వారు తహసీల్దారుకు కట్టడం, తహసీల్దారు కలెక్టరుకు రికమెండు చేయడం, కలెక్టరు గవర్నమెంటుకు వ్రాయడం, వారు జి వో. ఇవ్వడం-ప్రతి ఆరు నెలలకు జి వో. వస్తే తప్ప డబ్బు మాకు adjust కాదు. పంచాయతీకి వచ్చే డబ్బును పంచాయతీకే కట్టవలసిందని ప్రభుత్వానికి కట్టనవసరం లేదని చెప్పవచ్చును. ప్రతిసారి గవర్నమెంటు జీ. వో. ను సృష్టించాలంటే రెండు సంవత్సరాలనుంచి సెస్సులే రావడం లేదు. ప్రతి దానికి సెక్రటేరియట్ చుట్టూ కలెక్టరు చుట్టూ తిరుగవలసిన పరిస్థితిలో డబ్బు అంతా ఎక్కడనుంచి తెచ్చి పెట్టాలి. ప్రభుత్వం ఏమి జోక్యం పెట్టుకున్నా, పంచాయితీ ఎన్నికలు అయిపోయాయి. మరొక అయిదు సంవత్సరాలకు వస్తాయి. రామాపురంలో వీరమళ్ళ రామకోటయ్య అని మాజీ పంచాయతీ ప్రశిడెంటు ఉన్నాడు. ఆయన నాలుగువేలరూపాయిలు తిన్నాడని శాసనసభలో ప్రశ్నవేస్తే బెజవాడగోపాలరెడ్డిగారి హాయాంలో చెప్పారు. ఆ డబ్బును వసూలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. గోపాలరెడ్డిగారుపోయి సంజీవరెడ్డిగారు వచ్చారు; సంజీవరెడ్డిగారుపోయి సంజీవయ్యగారు వచ్చారు. ఇద్దరు ముఖ్యమంత్రులు మారిపోయారు, కాని ఆ డబ్బు వసూలు కాలేదు. ఊరుకుంటారా అంటే - కాంగ్రెసు నాయకులువారు వీరు చెబితే valuation certificate ఇవ్వాలని క్రిందివారికి వ్రాస్తారు. నర్సారావుపేట తాలూకా తూపాడులోను రామాపురంలోను దాచేపల్లిలోను అనేకచోట్ల జరిగాయి. 8, 10 సంవత్సరాలక్రితం జరిగిన పనులకు ఇపుడు

valuation certificates కావాలంటే ఏ సూపర్ వైజరు ఇస్తాడు? అది bogus కాక మరి ఎట్లా? పనులు చేయకముందు ఎస్టిమేట్లను తయారు చేయడం కాకుండా, ఎస్టిమేట్లు లేకుండ పనులు చేయడం, తరువాత ప్రభుత్వం రద్దు చేసుకునేటట్లు చూసే ఎత్తు తప్ప మరొకటి కాదు. లేబరు కంట్రాక్టు సొసైటీలకు P. W. D. పనులు ఇవ్వాలని అన్నారు. పంచాయితీలకు, పంచాయితి సమితులకు సంబంధించిన పనులను లేబరు కంట్రాక్టు సొసైటీలకు ఇచ్చేటట్లు చూస్తే, లోకల్ గా ఉండే సొసైటీలు అభివృద్ధి చెందుతాయి. ఆ విషయం కూడా గమనించాలని మనవిచేస్తున్నాను. గ్రాంటులక్రింద 65 లక్షలు ఈ సంవత్సరం కేటాయించినట్లు మంత్రిగారు చెప్పారు. ఇదివరకు 12, 13 లక్షలే ఉండేది. 65 లక్షలవరకు ఇవ్వడం సంతోషకరమైన విషయం. ఇందులో 35 లక్షలు water facilities కోసం అంటున్నారు. అది జిల్లాపరిషత్తులకు ఇస్తారని కూడా అంటున్నారు. మిగతా మొత్తానికైనా వెంటనే ఆర్డర్లు ఇస్తే బాగుంటుంది. వర్షాకాలంలో వర్క్స్ శాంక్షన్ చేస్తే మార్చినెల వచ్చేసరికి టైము ఉండదు. ఏప్రెలులోనే వర్క్స్ అన్నీ శాంక్షన్ చేసి, I G. దగ్గర పెట్టినట్లయితే తొందరగా పూర్తి అవుతాయి. మునిసిపాలిటీల విషయంలో ఒక్కమాట చెప్పి విరమిస్తాను. ఈ రోజు పత్రికలలో ఒంగోలు నీటి ఎద్దడి గురించి పడింది హైస్కూళ్ళవాళ్ళు, కాలేజీవాళ్ళు నీళ్లు లేవు మూసివేస్తాము పర్మిషన్ ఇవ్వండి అని అంటున్నారు. వేసవికాలానికి ముందే ఈ విధంగా అంటున్నారు ఒంగోలు నీటి ఎద్దడి సమస్య మనకు ఎన్నాళ్ళనుంచియో వచ్చే సమస్య. సర్వేకు వెళ్ళిన డిపార్టుమెంటువాళ్ళు కూడా "మా డిపార్టుమెంటు హెడ్ క్వార్టర్సు గుంటూరులో పెట్టి, నడుపుకుంటాము" అంటున్నారు. నీటి ఎద్దడి సమస్య అంత ఘోరంగా ఉంది. గుంటూరు, విజయవాడ పట్టణాలలో డ్రయినేజి slum clearance స్కీములకు సంబంధించి లేబరుకు ప్రత్యామ్నాయంగా స్థలాలుచూపి మురికికూపాలను బాగుచేయడానికిగాని నీటిసప్లయి పథకాలను అమలుచేయడానికిగాని డబ్బు పెట్టుబడిగా ఇస్తాము కాని సబ్సిడీగాకాని గ్రాంటుగాగాని ఇవ్వము అని అంటున్నారు. కనిగిరివిషయంలోకూడా ఇదేపరిస్థితి వచ్చింది. ముఖ్యంగా ఒంగోలు నీటికరువు విషయంలో ప్రభుత్వం వెంటనేజోక్యం కలుగజేసుకొని మిలిటరీ వాన్సు తెప్పించి నీటి సప్లయికి ఏర్పాట్లు చేయవలసి ఉంది. లోకల్ గా ప్రభుత్వం కాని మునిసిపాలిటీకాని చేయగలిగే అవకాశం లేదని రిపోర్టులు వస్తున్నాయి. ఎండా కాలం ప్రారంభం కాకముందే నీళ్ళను చెంబులతో తోడుకుంటున్నారంటే పరిస్థితి ఎంత అధ్వాన్నంగా ఉందో అర్థం అవుతుంది. ఈవిషయమై తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నాను. జిల్లా పరిషత్తుల staff కు సంబంధించి ఒకవైపు ఎక్కువ మంది duplicate అయి బ్రతుకుతున్నారు; మరొకవైపు insufficient staff అని చెబుతున్నారు.